'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+20 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 112

శనివారం 13-7-2019

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

LOT

150 STORES ACROSS TS & AP

లాట్ స్మార్ట్

ఆషాఢం సేల్

UPTO **60%** DISCOUNT On Exchange*

FLAT **30%** CASH BACK
Paytm

UPTO

CASH BACK
HDFC BANK We understand your world

ONE TIME SCREEN REPLACEMENT FREE
*On Selected Models

BEST BUY
realme 3Pro

4 | 64 GB	₹14,499/-
6 | 64 GB	₹15,999/-
6 | 128GB	₹16,999/-

ALL MODELS AVAILABLE

NOKIA 3.1 Connecting People 3GB | 32GB

UPTO 60% DISCOUNT On Exchange*

oppo A3s 3GB | 32GB

UPTO 60% DISCOUNT On Exchange*

vivo V15 Pro 32MP POP-UP SELFIE, GO POP

1 MONTH EMI FREE
Also Available on V15 & Y17

oppo F11Pro

0% DOWN PAYMENT

SAMSUNG Galaxy A70

₹2000/- CASH BACK

honor FOR THE BRAVE HOLLY 4+

worth ₹3499/-

Toreto BLOOM SMART WATCH FREE
Only @ ₹8999/-

micromax X751

JODI OFFER
Only @ ₹1599/-

mi

ALL MODELS STOCK AVAILABLE

*Conditions Apply

లాట్‌లో ఖచ్చితమైన బహుమతులు ఎన్నో..మరెన్నో..

BRANDED ACCESSORIES AVAILABLE

0% DOWN PAYMENT
BAJAJ FINSERV EMI | IDFC FIRST Bank | HDB | HDFC BANK | HOME CREDIT | ICICI Consumer Finance

LOT

Helpline: 1800 123 3567 | www.lotmobiles.com

శనివారం 13-7-2019

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+20 వెల: ₹ 5.00 సంపుటి: 12 సంచిక: 112

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

'నేను విన్నాను... నేను ఉన్నాను'...
అంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన భరోసా విలువేమిటో తొలి వార్షిక బడ్జెట్ తెలియజెప్పింది..
కులం లేదు.. మతం లేదు..
ప్రాంతం లేదు.. పార్టీలు అసలే లేవు..
అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం, అందరికీ సంక్షేమం, అందరికీ అభ్యున్నతి.. మాత్రమే సర్కారు లక్ష్యమని బడ్జెట్ ప్రతిపాదనలు రుజువుచేశాయి.
సంక్షేమరథాన్ని ఉరకలెత్తిస్తూ రూ. 2,27,974 కోట్లతో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 2019-20 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నవరత్నాలకు పెద్దపీట వేసి 'నవ' యుగానికి నాంది పలికారు.
తొలిబంతినే సిక్సర్ కొట్టినట్లు తొలి పద్దులోనే ఎన్నికల హామీలలో 80 శాతానికిపైగా నెరవేర్చారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సంక్షేమం వంటి ప్రాధాన్య రంగాలకు భారీగా కేటాయించారు. 'వైఎస్సార్ రైతు భరోసా' అన్నదాతలను అన్నివిధాలుగా ఆదుకునే అపర సంజీవనిగా కితాబులందుకుంటోంది. 'జగనన్న అమ్మ ఒడి' తమ బిడ్డల చదువులకు, భవిష్యత్తుకు ఎనలేని భరోసా అని పేదింటి తల్లులు మురిసిపోతున్నారు... సమాజంలోని ఏ వర్గాన్నీ ఈ బడ్జెట్ విస్మరించలేదు. ఆటోడ్రైవర్లు, నాయీబ్రాహ్మణులు, రజకులు, మత్స్యకారులు, చేనేతలు, బ్రాహ్మణులు, లాయర్లు, మౌజన్‌లు, పాస్టర్లు ఇలా అన్ని వర్గాలకు తీపికబురు అందించింది.
ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తొలి సంతకం, తొలి కేబినెట్ నిర్ణయాలు, తొలి బడ్జెట్ ప్రతిపాదనలు.. ఇలా అన్నీ సంచలనాలే.. అభివృద్ధి పథాన వడివడి అడుగులే..

• తొలి 'పద్దు' వెలుగులు..

నవరత్నాల ధగధగలు.. సంక్షేమరథంలో సకలజనులు

నవయుగం

రూ.2,27,974.99 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి బుగ్గన

వ్యవసాయం, విద్య, వైద్య, సంక్షేమ, మౌలిక రంగాలకు ప్రాధాన్యం

- నవరత్నాలకు పెద్దపీటతో పేదలకు చేరువ
- మేనిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని వర్గాలకు కేటాయింపులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళికలకు భారీ కేటాయింపులు
- ఎన్నికల హామీల్లో 80 శాతం అమలుకు తొలి బడ్జెట్‌లోనే శ్రీకారం
- ప్రభుత్వ స్కూళ్లు, ఆసుపత్రులకు మహర్దశ

2 లో

ముఖ్య కేటాయింపులు ఇలా..

గ్రామ వలంటీర్లు, సచివాలయాలకు రూ.1,420 కోట్లు	వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి రూ.1,740 కోట్లు
సంక్షేమ పింఛన్లకు రూ.15,746.58 కోట్లు	పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,129 కోట్లు
సాగునీటి ప్రాజెక్టులకు రూ.13,139.05 కోట్లు	వైఎస్సార్ రైతు భరోసాకు రూ.8,750 కోట్లు
గృహ నిర్మాణాలకు రూ.9,785.75 కోట్లు	జగనన్న అమ్మ ఒడికి రూ.6,455.80 కోట్లు
ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.4,962.30 కోట్లు	
అమరావతి మౌలిక సదుపాయాలకు రూ.500 కోట్లు	

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజల సంక్షేమానికి, వారి కన్నీరు తుడవడానికి నిబద్ధతతో సురాజ్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమర్థ నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి స్పష్టమైన లక్ష్యాన్ని, కార్యాచరణ ప్రణాళికలను ప్రభుత్వం కలిగి ఉంది.

- అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన

బడ్జెట్ స్వరూపం

(కోట్ల రూపాయల్లో..)

మొత్తం బడ్జెట్	2,27,974.99
రెవెన్యూ వ్యయం	1,80,475.93
మూలధన వ్యయం	32,293.39
రెవెన్యూ ఆదాయం	1,78,697.41
కేంద్ర పన్నుల్లో వాటా	34,833.18
కేంద్ర గ్రాంట్లు	60,071.51
రెవెన్యూ లోటు	1,778.52
ద్రవ్యలోటు	35,260.58

వ్యవసాయ బడ్జెట్

మొత్తం కేటాయింపులు	28,866.23
ధరల స్థిరీకరణ నిధి	3,000
పెట్టుబడి సాయం	8,750

సంక్షేమ సంబరం
ఆలయాలకు మంచి రోజులు
అందరికీ ఆరోగ్య 'సిరి'
ఆర్టీసీని ఆదుకునే దిశగా..

రాష్ట్ర బడ్జెట్ పూర్తి వివరాలు..
2,7,8,9,10,11,12,13 పేజీల్లో

ఫైనల్లో జొకోవిచ్

- వింబుల్డన్ టోర్నీలో ఆరోసారి ఫైనల్ చేరిన సెర్బియా స్టార్.

- స్పోర్ట్స్‌లో

సున్నా వడ్డీకి చంద్రబాబు ఎగనామం

రూపాయి ఇవ్వాల్సి ఉంటే ఐదు పైసలిచ్చి పూర్తిగా చెల్లించేశామంటే సరిపోతుందా?

అసెంబ్లీలో ఆధారాలతో నిలదీసిన సీఎం వైఎస్ జగన్

- రైతుల కోసం రూ.11,595 కోట్లకు గాను ఇచ్చింది కేవలం రూ.630 కోట్లే..
- పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు గత ప్రభుత్వం ఎగ్గొట్టింది రూ.3,036 కోట్లు
- వ్యవసాయ రుణాల మాఫీకి రూ.87,612 కోట్లకుగాను ఇచ్చింది కేవలం రూ.15 వేల కోట్లు
- అయినా ఎంతో చేశామని బాబు ఆర్భాటపు ప్రచారం
- వాస్తవాలు వక్రీకరించి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు
- ఇంత చేసిన మీరు రాజీనామా చేసి పోతారా? ఇక్కడే కూర్చుంటారా?

4 లో

సాగునీటికి కోత

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడేలా బడ్జెట్ లేదు. ఏడాదిలోనే 80 శాతం మేనిఫెస్టో అమలు చేస్తున్నామంటూ, కొన్ని పథకాలు మాత్రం వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామంటున్నారు.

- విపక్షనేత చంద్రబాబు

- వివరాలు 11 లో

రాహుల్‌కు రజతం

కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రజతం నెగ్గిన ఆంధ్రప్రదేశ్ లిఫ్టర్

- స్పోర్ట్స్‌లో

బీసీ బిల్లుకు కేంద్రం బ్రేక్!

- బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందే
- రాజ్యసభలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టిన విజయసాయిరెడ్డి
- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓబీసీల జనాభా సగానికంటే ఎక్కువగా ఉంది
- అలాంటప్పుడు వారికి సముచిత ప్రాధాన్యం ఎందుకు కల్పించరు?
- వైఎస్ జగన్ తన మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 65శాతం పదవులిచ్చారు
- దీన్ని ప్రాతిపదికగా తీసుకుని పార్లమెంట్‌లో చట్టం చేయాలి
- 2026వరకు సీట్లు పెరగవు కాబట్టి రాజ్యాంగ సవరణ కాదన్న మంత్రులు
- ప్రస్తుతం ఉన్న సంఖ్యతోనే వారికి ప్రాధాన్యత ఇవ్వచ్చు.. తిప్పికొట్టిన విజయసాయిరెడ్డి
- అయినా, ససేమిరా అన్న కేంద్రం
- నిరసనగా రాజ్యసభ నుంచి విజయసాయిరెడ్డి వాకౌట్

- 4 లో

విశ్వాసపరీక్షకు సిద్ధం!

- కర్ణాటకలో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం మరో మలుపు తిరిగింది. సంకీర్ణ ప్రభుత్వ మనుగడపై అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో తాను విశ్వాసపరీక్షకు వెళతానని కర్ణాటక సీఎం కుమారస్వామి ప్రకటించారు. శుక్రవారం నుంచి కర్ణాటక అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో విధానసౌధలో సీఎం మాట్లాడారు. విశ్వాసపరీక్ష విషయంలో తాను స్వచ్ఛందంగానే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విశ్వాసపరీక్షకు తేదీని ఖరారు చేయాలని స్పీకర్‌ను కోరారు.

- పుల్‌అవుట్ IV లో

చెన్నై చేరిన నీళ్ల రైలు

వెల్లూరులోని జోలార్‌పేట్ నుంచి 50 వ్యాగన్లలో నీటిని మోసుకుంటూ శుక్రవారం ఓ రైలు చెన్నై దాహార్తిని తీర్చడానికి విల్లివాక్కమ్‌కు చేరుకుంది.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

- బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధే సర్కారు లక్ష్యం
- నవరత్నాల అమలు దిశగా బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించాం..

బడ్జెట్ పత్రాల బ్యాగ్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

> రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలందరికీ మా మేనిఫెస్టోలోని కార్యక్రమాలన్నింటినీ సంపూర్తిగా అందించాలని అధికారులందరినీ ముఖ్యమంత్రి ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, ప్రాంతం, పార్టీల వంటివి చూడొద్దని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి, తద్వారా ప్రజల నిజమైన హక్కులను, సమాన అవకాశాలను అధికారికంగా ఉల్లంఘించింది. గత పాలనా వ్యవస్థకు, ప్రస్తుత ప్రభుత్వానికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా.

> సింగపూర్ అంతర్జాతీయ విమానాలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ సమకూర్చాలా లేక వేలాది మంది తల్లులు, పిల్లలకు మెరుగైన పోషకాహారాన్ని అందించాలా అనే విషయంలో మొదటి దాన్ని వదిలేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది.

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్న సమున్నత లక్ష్యాలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తొలి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టింది. అవినీతి రహిత, పారదర్శక సంక్షేమ పాలనే తమ సర్కారు లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటించారు. గత పాలకులు తమకు అప్పుల ఖజానాను అప్పగించినా, తమ ప్రభుత్వ ప్రాధాన్యాల మేరకు ఉన్నంతలో బడ్జెట్ కేటాయింపులు చేశామని పేర్కొన్నారు. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2,27,974.99 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను బుగ్గన రాజేంద్రనాథ్ శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. విద్యార్థులకు 'జగనన్న అమ్మ ఒడి', 'జగనన్న విద్యా దీవెన', రైతులకు భరోసా, యువతకు చేయూత, వృద్ధులకు పింఛన్లు, అందరికీ ఇళ్లు, దశల వారీగా మద్య నిషేధం తమ సర్కారు ప్రాధాన్యాలని వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన నవరత్నాలు అన్ని వర్గాలకూ భరోసా కల్పిస్తాయని, వీటి అమలు దిశగా బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించామని అన్నారు.

అవినీతికి చెక్ పెట్టాలనే కృతనిశ్చయంతో ఉన్నాం..

''టెండర్లలో అవినీతికి చెక్ పెట్టాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. పోలవరం ప్రాజెక్టుతో సహా సాగునీటి ప్రాజెక్టులు, ఇతర కాంట్రాక్టుల్లో అవినీతిని నిరోధించడానికి జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు. బహుశా దేశ చరిత్రలో ఎప్పుడూ వారసత్వంగా పొందని అత్యంత దయనీయ ఆర్థిక స్థితిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారసత్వంగా పొందింది. విభజన సమయంలో రూ.1,30,654 కోట్లుగా ఉన్న అవశేష రాష్ట్ర రుణం 2018-19 నాటికి రూ.2,58,928 కోట్లకు పెరిగిపోయింది. అంతేకాకుండా వివిధ సంస్థల ద్వారా రూ.10 వేల కోట్ల రుణాలు తీసుకుని గత ప్రభుత్వం ఆయా నిధులను ఇతర అవసరాల కోసం దారి మళ్లించింది. దీనికి అదనంగా మరో రూ.18 వేల కోట్ల విలువైన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటికీ తోడు ఫిబ్రవరిలో సమర్పించిన 2019-20 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కింద ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు దాదాపు రూ.45 వేల కోట్ల వనరుల అంతరం ఉంది. ఇది ఈ ప్రభుత్వానికి సంక్రమించిన భిన్నమైన ఆర్థిక పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని పలు అంశాలతో పాటు పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రధానమంత్రిని కోరుతున్నాం. విభజన చట్టంలో కొంత స్పష్టత లేదనే కారణంతో హామీలు నిష్ప్రయోజనం కాకూడదు.

2022 నాటికి లేమితనం ఉండొద్దు

సింగపూర్ అంతర్జాతీయ విమానాలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ సమకూర్చాలా లేక వేలాది మంది తల్లులు, పిల్లలకు మెరుగైన పోషకాహారాన్ని అందించాలా అనే విషయంలో మొదటి దాన్ని వదిలేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. మా మనస్సాక్షి, ఎంపికలు చాలా స్పష్టంగా ఉన్నాయి. 2022 నాటికి రాష్ట్రంలో లేమితనం లేకుండా చూడాలని భావిస్తున్నా. ఇందులో భాగంగా సంక్షేమం, సంపద కల్పన రెండింటినీ సమతుల్యం చేసేందుకు సర్కారు ప్రయత్నిస్తోంది. మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చేలా మా బడ్జెట్‌ను రూపొందించాం.

రైతుల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం

2022 నాటికి వ్యవసాయ ఆదాయాలను రెండింతలు పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతు అనుకూల పథకాలు ప్రవేశపెట్టింది. రైతుల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యం. ముఖ్యమంత్రి అధ్యక్షతన వ్యవసాయ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతి రైతుకు ప్రతిఏటా మే నెలలోనే రూ.12,500 పెట్టుబడి సాయం అందిస్తాం. 64.06 లక్షల మంది రైతులు, 15,36 లక్షల మంది కౌలు రైతులు పెట్టుబడి సాయానికి అర్హులుగా గుర్తించిన తొలి ప్రభుత్వం మాదే. రైతులకు పరపతి వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కౌలు రైతులకు సైతం 'వైఎస్సార్ వడ్డీలేని రుణాలు' ఇస్తుంది. పంట నష్టపోయిన వారిని ఆదుకోవడానికి 'వైఎస్సార్ పంటల బీమా'ను అమలు చేస్తాం. రైతుల తరపున పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పశువులకు కూడా బీమా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.2,000 కోట్లతో ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధిని బడ్జెట్‌లో ప్రతిపాదించాం. తిత్లీ తుపాను బాధితుల కోసం రూ.150 కోట్లు కేటాయించాం.



ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.7 లక్షలు

రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించేందుకు 'వైఎస్సార్ అగ్రి ల్యాబ్'లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. రైతుల కోసం 13 శీతల గిడ్డంగులు, 24 గోదాములను అభివృద్ధి చేస్తాం. కౌలు రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే రూ.4,000 సాయాన్ని రూ.10,000 పెంచుతాం. గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు కూడా మా ప్రభుత్వం రూ.7 లక్షల చొప్పున సాయం అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చేయాలని నిర్ణయించాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించాం. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండే వారికి(కుక్‌లు) ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.1,000 నుంచి రూ.3,000కు పెంచాం.

మళ్లీ 'కుయ్.. కుయ్'

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన 108, 104, ఆరోగ్యశ్రీ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చడానికి ఆయా కార్యక్రమాలకు తిరిగి ప్రాణం పోయాల్సి ఉంది. వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్న ప్రతి ఒక్కరికీ 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ'ని వర్తింపజేస్తాం. వైద్యం ఖర్చు రూ.1,000 దాటితే ఈ పథకం కింద ప్రభుత్వమే భరిస్తుంది. ఆరోగ్యశ్రీ కింద అన్ని రకాల కేసులకు చికిత్స అందించాలని సర్కారు ప్రతిపాదిస్తోంది. మరో 432 '108' అంబులెన్సులు కొనాలని ప్రతిపాదించాం. '104' సేవల కోసం మరో 676 అంబులెన్సులు కొనాలని నిర్ణయించాం. వచ్చే రెండేళ్లలో ఉత్తమ కార్పొరేట్ ఆస్పత్రులతో సమానంగా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇందుకోసం ప్రణాళిక రూపొందించి ఈ ఏడాది రూ.1,500 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించాం. పాడేరు, అరకులో రూ.66 కోట్ల ప్రాథమిక వ్యయంతో ఈ సంవత్సరం గిరిజన వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పల్నాడు కోసం గురజాలలో, ఉత్తరాంధ్ర కోసం విజయనగరంలో రెండు ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.50 కోట్లతో కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం.

2.81 లక్షల మంది వలంటీర్ల నియామకం

ఇల్లు లేని 25 లక్షల మందికి వచ్చే ఐదేళ్లలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఉగాది సందర్భంగా 25 లక్షల కుటుంబాల మహిళలకు ఇంటి జాగాలు ఇవ్వనున్నాం. మేనిఫెస్టోలో చెప్పిన మేరకు 300 చదరపు అడుగుల వరకూ గల పట్టణ గృహనిర్మాణ లబ్ధిదారులకు రుణ భారాన్ని మాఫీ చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. పట్టణాలు, గ్రామాల్లో 2.81 లక్షల వలంటీర్లను నియమిస్తున్నాం. గ్రామ సచివాలయాల ద్వారా లక్ష కొత్త ఉద్యోగాలు కల్పిస్తున్నాం. తూకాల్లో, నాణ్యతలో ఎక్కడా తేడా లేకుండా ప్యాకెట్లలో నిత్యావసర సరకుల పంపిణీకి శ్రీకారం చుడుతున్నాం.

బీసీల కోసం 130 ప్రత్యేక కార్పొరేషన్లు

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు 'వైఎస్సార్ సున్నావడ్డీ' పథకాన్ని అమలు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ యూనిట్ల పరిధిని 100 నుంచి 200కు పెంచుతున్నాం. నాయీ బ్రాహ్మణులు, రజకుల ఆదాయం పెంపు కోసం ఏటా రూ.10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి చేనేత కార్మికుడికి రూ.24 వేలు సమకూర్చనుంది. బీసీల కోసం 130 ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయనుంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడంతోపాటు చెరువులు, సరస్సుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆశా వర్కర్ల గౌరవ వేతనాన్ని రూ.3 వేల నుంచి రూ.10 వేలకు పెంచాం. గిరిజన సామాజిక ఆరోగ్య కార్యకర్తల గౌరవ వేతనాన్ని రూ.400 నుంచి రూ.4 వేలకు పెంచాం. భూ వివాదాలకు తావులేని విధంగా సర్వే చేసి, టైటిల్ హక్కులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం'' అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఉద్ఘాటించారు.

చతుర్విధ వికాసాలు

> తమ ప్రభుత్వ లక్ష్యం చాణుక్యుని 'చతుర్విధ వికాసాల' మాదిరిగా ఉంటుందని బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పారు. 'అనుకున్న లక్ష్యాన్ని సాధించడం.. సాధించిన దాన్ని సుస్థిర పర్చుకోవడం.. సుస్థిర పరచిన దాన్ని విస్తరించడం.. విస్తరించిన దాన్ని నలుగురికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దడం..' ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికలని పేర్కొన్నారు.

> 'ఈ దేశ నిర్మాణంలో తనకు కూడా ఒక పాత్ర ఉందని ప్రతి పేద వ్యక్తి అర్థం చేసుకోవాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తి నివసించగలిగే పరిస్థితులు ఉండాలి' అన్న మహాత్మాగాంధీ మాటలతో బుగ్గన బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.

ఉన్నత విద్యాభ్యాసానికి 'జగనన్న విద్యా దీవెన'

మెట్రిక్ అనంతర కోర్సులు చదివే విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి 'జగనన్న విద్యా దీవెన' పథకానికి అంకురార్పణ చేశామని బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పారు. ''అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఈ పథకం కింద అందుతుంది. ఆహారం, ప్రయాణం, హాస్టల్, పుస్తకాలు మొదలైన ఇతర ఖర్చుల కోసం ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.20,000 చొప్పున అందిస్తుంది. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.4,962.3 కోట్లు ప్రతిపాదించాం. వివిధ పథకాలకు పేర్లు పెడుతున్న సందర్భంగా మేం వీటికి జగనన్న పేరు పెట్టాలని నిర్ణయించాం. అయితే తన పేరు వద్దే వద్దని ముఖ్యమంత్రి తిరస్కరించారు. ఈ పథకాలు జగన్ రూపొందించినవే కాబట్టి ఆయన పేరు పెట్టేందుకు అంగీకరించాలని ఒత్తిడి తెచ్చి ఒప్పించాం'' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

ఎడిసన్ స్ఫూర్తిగా 'జగనన్న అమ్మఒడి'

ప్రతి ఒక్కరికీ విద్యావంతులయ్యే అవకాశం కల్పించాలన్న ఆశయంతో 'జగనన్న అమ్మఒడి' పథకాన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్లు బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ''ఒకప్పుడు ఒక పిల్లవాడు బడికి వెళితే అతడికి అర్థం చేసుకునే శక్తి లేదని పాఠశాల యాజమాన్యం వెనక్కి పంపింది. నా బిడ్డకు చదువుకునే తెలివి ఎందుకు లేదో చూద్దామనే పట్టుదలతో ఆ తల్లి తన చిన్నారిని సొంతంగా చదివించింది. నాటి ఆ బాలుడే ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించిన శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని 'జగనన్న అమ్మఒడి' పథకాన్ని ప్రకటిస్తున్నాం. పిల్లలను పాఠశాలలకు పంపించే ప్రతి తల్లికి ఏటా రూ.15,000 ఈ పథకం కింద ఇస్తాం. దీన్ని ఇంటర్మీడియట్‌కు కూడా విస్తరించాం. ఈ పథకం కింద 43 లక్షల మంది తల్లులకు ప్రయోజనం చేకూరనుంది. అమ్మఒడి అమలు కోసం బడ్జెట్‌లో రూ.6,455 కోట్లు కేటాయించాం'' అని బుగ్గన వివరించారు.

జనరంజక బడ్జెట్

సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య, మౌలిక రంగాలకు ప్రాధాన్యం

రూ.2,27,974.99 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి బుగ్గన

సాక్షి, అమరావతి

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే లక్ష్యంగా నవరత్నాలతో కూడిన జనరంజక బడ్జెట్‌ను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించింది. సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య, మౌలిక రంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని వర్గాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం అమలుకు తొలి బడ్జెట్‌లోనే శ్రీకారం చుట్టారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధిని సమ్మిళితం చేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజానీకాన్ని సంతృప్తి పరిచే స్థాయిలో బడ్జెట్ ప్రతిపాదించారు. ఎక్కడా దాపరికాలు లేకుండా పూర్తి పారదర్శకతను ప్రదర్శించారు. ఏ ఏ రంగాలకు, ఏ ఏ వర్గాలకు, ఏ ఏ పథకాలకు ఎన్ని నిధులు కేటాయించారో స్పష్టంగా వివరించారు. బడ్జెట్‌లో సంక్షేమంతో పాటు అభివృద్ధి పంట పండించారు. శుక్రవారం మధ్యాహ్నం 12.20 గంటలకు 2019-20 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

అన్ని వర్గాల వారికీ కేటాయింపులు

ఏ వర్గాన్ని విస్మరించకుండా అన్ని వర్గాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ఇచ్చిన మాట మేరకు ఆటో డ్రైవర్లు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, మత్స్యకారులు, దర్జీలు, చేనేత కార్మికులు, బ్రాహ్మణులు, లాయర్లకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. గ్రామ, వార్డు వలంటీర్లు, గ్రామ, పట్టణ సచివాలయాలకు నిధులు కేటాయించారు. ఇందు కోసం రూ.1,880 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉప ప్రణాళికలకు భారీ కేటాయింపులు చేశారు. అన్ని సంక్షేమ పథకాలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు పెట్టగా.. అమ్మ ఒడి, విద్యా దీవెనకు మాత్రం జగనన్న పేరు పెట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు వైఎస్సార్ పెళ్లి కానుక కింద బడ్జెట్‌లో 716.26 కోట్ల రూపాయలు కేటాయించారు.

కాపులకు ఇచ్చిన మాట నిలుపుకున్నారు

కాపుల సంక్షేమానికి ఏడాదికి రెండు కోట్ల రూపాయల చొప్పున బడ్జెట్‌లో కేటాయిస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు జగన్‌మోహన్‌రెడ్డి ఆ మాటను నిలబెట్టుకుంటూ బడ్జెట్‌లో రూ.2,000 కోట్లు కేటాయించారు. ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ.15,000.85 కోట్లు, ఎస్టీ ఉప ప్రణాళికకు రూ.4,988.52 కోట్లు, బీసీ ఉప ప్రణాళిక కింద రూ.15,061.64 కోట్లు కేటాయించారు. అగ్రి గోల్డ్ బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం రూ.1,150 కోట్లు, ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి కింద బడ్జెట్‌లో రూ.500 కోట్లు, కడపలో స్టీల్ ప్లాంటు ఏర్పాటుకు రూ.250 కోట్లు కేటాయించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.1,572 కోట్లు కేటాయించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద సున్నా వడ్డీకి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు కలిపి రూ.1,788 కోట్లు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రూ.29,329.98 కోట్లు కేటాయింపులు చేశారు. మొత్తం రూ.2,27,974.99 కోట్ల వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.1,80,475.94 కోట్లు, మూల ధన వ్యయం రూ.32,293.39 కోట్లు ఉంటుందని అంచనా వేసినట్లు ఆర్థిక మంత్రి బుగ్గన పేర్కొన్నారు. రెవెన్యూ ఆదాయం రూ.1,78,697.41 కోట్లు, కేంద్ర పన్నుల వాటా నుంచి రూ.34,833.18 కోట్లు, కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రూ.60,071.51 కోట్లు వస్తాయని ఆర్థిక మంత్రి అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ.1,778.52 కోట్లు, ద్రవ్య లోటు రూ.35,260.58 కోట్లు ఉంటుందని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు.

విద్యా రంగానికి పెద్దపీట

విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సాధారణ విద్యకు రూ.32,618 కోట్లు కేటాయించారు. జగనన్న అమ్మ ఒడి కింద పిల్లలను స్కూళ్లకు పంపించే తల్లులకు రూ.15,000 చొప్పున సాయం అందించేందుకు రూ.6,455.80 కోట్లు, స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,500 కోట్లు, వైఎస్సార్ స్కూల్స్ నిర్వహణకు రూ.160 కోట్లు కేటాయించారు. వైద్య రంగానికి రూ.11,399.23 కోట్ల కేటాయింపులు చేశారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీకి రూ.1,740 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయల కల్పనకు రూ.1,500 కోట్లు, ఆశా వర్కర్లకు పెంచిన వేతనాలను చెల్లించేందుకు రూ.455.85 కోట్లు కేటాయింపులు చేశారు. గోదావరి జలాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంలో భాగంగా ఆ జలాలను శ్రీశైలానికి మళ్లించడంతో పాటు పోలవరం, హంద్రీ-నీవా తదితర ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా బడ్జెట్‌లో జల వనరుల శాఖకు రూ.13,139 కోట్లు కేటాయించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల గృహాల నిర్మాణాలకు రూ.9,785.75 కోట్లు, వైఎస్సార్ గృహ వసతికి ఏకంగా రూ.5,000 కోట్లు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, ఈబీసీ, వికలాంగ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.4,962.30 కోట్లు కేటాయించారు.

రైతుల సంక్షేమానికి రూ.28,866.23 కోట్లు

బడ్జెట్‌లో ప్రధానంగా వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేటాయింపులు చేశారు. రైతుల సంక్షేమానికి మొత్తం 28,866.23 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించారు. వైఎస్సార్ రైతు భరోసా కింద రైతు కుటుంబాలకు పెట్టుబడి సాయంగా 12,500 రూపాయల చొప్పున ఇచ్చేందుకు వీలుగా బడ్జెట్‌లో రూ.8,750 కోట్లు కేటాయించారు. రైతులకు వడ్డీ లేని రుణాలకు, ఉచితంగా బోర్లు వేయడానికి, ధరల స్థిరీకరణ నిధి, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, గోదాముల నిర్మాణం, సబ్సిడీపై విత్తనాల సరఫరా, పంటల బీమా ప్రీమియంకు బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు చేశారు. అన్ని రకాల సంక్షేమ పెన్షన్లకు సైతం భారీగా నిధులు కేటాయించారు. పెన్షన్లకు వైఎస్సార్ పెన్షన్ కానుకగా నామకరణం చేశారు. అన్ని రకాల పింఛన్లకు రూ.15,746.58 కోట్లు కేటాయించారు. ఇందులో వృద్ధులు, వితంతువులకే రూ.12,801.04 కోట్లు ఉండటం విశేషం.

ముఖ్యమైన పథకాలకు కేటాయింపులు (రూ. కోట్లలో)

వైఎస్సార్ పెన్షన్ కానుక	15,746.58
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	1,740.00
వైఎస్సార్ రైతు భరోసా	8,750.00
వైఎస్సార్ - పీఎం ఫసల్ బీమా యోజన	1,163.00
జగనన్న అమ్మ ఒడి	6,455.80
అగ్రిగోల్డ్ బాధితులకు ఆర్థిక సాయం	1,150.00
వైఎస్సార్ 9 గంటల ఉచిత విద్యుత్	4,525.00
కాపుల సంక్షేమం	2,000.00
ధరల స్థిరీకరణ నిధి	3,000.00
గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు	1,140.00
విపత్తుల నిర్వహణ నిధి	2,002.08
పట్టణ స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ వడ్డీలేని రుణాలు	648.00

తొలి బడ్జెట్‌లోనే

80 % హామీల అమలుకు కేటాయింపులు

- మంత్రివర్గ సమావేశంలో సీఎం వైఎస్ జగన్
- బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం
- మంత్రి బుగ్గనకు అభినందనలు

సాక్షి, అమరావతి : తమ ప్రభుత్వం రూపొందించిన తొలి బడ్జెట్‌లోనే 80 శాతం హామీల అమలుకు కేటాయింపులు చేశామని, నవరత్నాల్లోని మిగతా పథకాలు కూడా వచ్చే బడ్జెట్‌లో సాకారం అవుతాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం 2019-20 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడానికి ఏర్పాటైన మంత్రివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. వచ్చే బడ్జెట్‌లో వంద శాతం హామీల అమలు దిశగా కృషి చేద్దామని ఆయన మంత్రులను కోరారు. తొలి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ను జగన్ అభినందించారు. ఉదయాన్నే 8.15 గంటలకు ప్రారంభమైన మంత్రివర్గ సమావేశంలో తొలుత ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్ బడ్జెట్‌లోని ముఖ్యాంశాలను, ప్రధాన శాఖలకు కేటాయింపులను వివరించారు. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి మధుసూదనరెడ్డి వ్యవసాయ బడ్జెట్‌లోని అంశాలను వెల్లడించారు. ఆ తర్వాత సాధారణ బడ్జెట్‌ను మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. చారిత్రక తొలి బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశ పెట్టబోతున్నందుకు మంత్రులందరూ బుగ్గన రాజేంద్రనాథ్‌ను అభినందించారు. అనంతరం సీఎం తన ఛాంబర్‌లోకి వెళ్లాక బుగ్గన.. రావత్, మధుసూదన్‌రెడ్డితో కలిసి బడ్జెట్ బ్యాగును జగన్‌మోహన్‌రెడ్డికి అందజేశారు.

అద్భుతమైన ఆషాఢం ఆఫర్లు

B NEW
SMART MOBILE STORE

UPTO 55% OFF

దూరాల్ని దగ్గర చేద్దాం మన బి న్యూ మొబైల్స్‌తో.

EXCHANGE OFFER
అదనపు ఖర్చు లేకుండా ఎక్స్ఛేంజ్ లో కొత్త మొబైల్ తీసుకెళ్లండి

ఈ ఆఫర్ కేవలం ఈ ఒక్క రోజు మాత్రమే
T&C Apply
FREE ONE TIME SCREEN REPLACEMENT
*Available for All Models

Paytm
Get 15% cashback

Redmi Note 7 Pro
Redmi 6A
ALL MODELS AVAILABLE

Finance Available On Accessories 0% INTREST DOWN PAYMENT

BAJAJ FINSERV | TVS CREDIT | HDFC BANK | IDFC FIRST Bank | HOME CREDIT

మా వద్ద టెంపర్ గ్లాస్ పై ఇన్సూరెన్స్ సదుపాయం కలదు

vivo
Y17 | V15
V15 Pro
0% DOWN PAYMENT PROCESSING FEE INTEREST

vivo
Y12
New Arrival
All Models Available

realme
ALL MODELS AVAILABLE

oppo
F11 | F11 Pro
0% DOWN PAYMENT OFFER
ALL MODELS AVAILABLE

₹4000 WORTH BLUETOTH HEADSET FREE
Mi A2
BEST PRICE

mobiistar
X1 Notch
POWERBANK FREE
ALL MODELS AVAILABLE

SAMSUNG
Galaxy A70
Galaxy A50
Galaxy A30
0% DOWN PAYMENT PROCESSING FEE INTEREST
ALL MODELS AVAILABLE

LAVA
1000 WORTH
Leather Bag Free
ALL MODELS AVAILABLE

4G SmartPhone 3GB + 32GB
కేవలం ₹5999

4G SmartPhone 2GB + 16GB
కేవలం ₹4799

4G SmartPhone 1GB + 8GB
కేవలం ₹3799

SMART PHONE
POWERBANK FREE
కేవలం ₹2999

3 Dual Sim Mobile
Lunch Box ఉచితం
కేవలం ₹1899

FAN+ PHONE
కేవలం ₹1499

జోడీ ఆఫర్
కేవలం ₹1399

DUAL SIM 1000 mAh BATTERY
21 Indian Language
Power Saving Mode
Auto Call Recording
FM, Radio
కేవలం ₹1199

Iron Box ఉచితం
కేవలం ₹999

Dual Sim + Camera
కేవలం ₹444

32GB MEMORY CARD
కేవలం ₹299

Bluetooth Speaker
కేవలం ₹449

Bluetooth Headset
కేవలం ₹649

FLAT 85% OFF BLUETOOTH EARPHONE
కేవలం ₹699

TRUE WIRELESS WITH CHARGING KIT
కేవలం ₹799

EARPHONE
కేవలం ₹99

16GB MEMORY CARD
కేవలం ₹199

Head Phone
కేవలం ₹399

BLUETOOTH HEADPHONE
కేవలం ₹499

Neck Band
కేవలం ₹599

POWERBANK 10000mAh
కేవలం ₹699

బి న్యూ
SMART MOBILE STORE

రామ మందిరం ఏదురుగా, ఏలూరు రోడ్, విజయవాడ. | విజయ టాకీస్ వద్ద, సూర్యారావుపేట, విజయవాడ,
బెంజ్ సర్కిల్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ, | బోస్ బొమ్మ సెంటర్, మెయిన్ రోడ్, తిరువూరు.
15-30-1 పార్క్ రోడ్డు, మార్కెట్ సెంటర్ దగ్గర, గుడివాడ.

70+ Stores
Helpline
040 - 4849 1111

సున్నా వడ్డీకి చంద్రబాబు ఎగనామం

రైతులు, అక్కచెల్లెమ్మలను నిండా ముంచారు • అసెంబ్లీలో ఆధారాలతో నిలదీసిన సీఎం వైఎస్ జగన్

- రైతుల కోసం రూ.11,595 కోట్లకు గాను ఇచ్చింది కేవలం రూ.630 కోట్లే
- 5 శాతం చెల్లించి పూర్తిగా ఇచ్చేశామంటే సరిపోతుందా?
- పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు గత ప్రభుత్వం ఎగ్గొట్టింది రూ.3,036 కోట్లు
- వ్యవసాయ రుణాల మాఫీకి రూ.87,612 కోట్లకుగాను ఇచ్చింది కేవలం రూ.15 వేల కోట్లు
- అయినా ఎంతో చేశామని బాబు ఆర్భాటపు ప్రచారం
- వాస్తవాలు వక్రీకరించి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు
- ఇంత చేసిన మీరు రాజీనామా చేసి పోతారా? ఇక్కడే కూర్చుంటారా?

సాక్షి, అమరావతి : 'సున్నా వడ్డీ రుణాల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం రైతులు, పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలను పూర్తిగా దగా చేసింది. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు సున్నా వడ్డీ రుణాల కోసం రూ.11,595 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం రూ.630 కోట్లు మాత్రమే ఇచ్చింది. అంటే కేవలం 5 శాతం మాత్రమే ఇచ్చి తామేదో 100 శాతం ఇచ్చామన్నట్లుగా చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు సున్నా వడ్డీ రుణాల కోసం రూ.3,036 కోట్లు చెల్లించాల్సి ఉండగా పూర్తిగా ఎగ్గొట్టింది. వ్యవసాయ రుణాల మాఫీ కోసం రూ.87,612 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకుంది. చంద్రబాబు నిర్వాకంతో రైతులు, అక్క చెల్లెమ్మలు పూర్తిగా నష్టపోయారు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఉదయం టీడీపీ సభ్యులు సున్నా వడ్డీ పథకంపై చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ అంశంపై గురువారమే చర్చ ముగిసినందున దానిపై ఇక చర్చించేది లేదని స్పీకర్ తమ్మినేని సీతారాం తిరస్కరించారు. దీనిపై సీఎం వైఎస్ జగన్ స్పందిస్తూ రైతులకు సంబంధించిన విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సి ఉన్నందున ఈ అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. టీడీపీ సభ్యులు చెప్పాల్సిన విషయాలు చెప్పాక తాము పూర్తి ఆధారాలతో సహా సమాధానం చెప్పి ప్రజలకు వాస్తవాలు వివరిస్తామంటూ చర్చకు అనుమతివ్వాలని కోరారు. ఇందుకు స్పీకర్ అనుమతించగానే ప్రతిపక్ష నేత చంద్రబాబు, టీడీపీ సభ్యులు అచ్చెన్నాయుడు, రామానాయుడు తదితరులు సున్నా వడ్డీ పథకంపై సూటిగా స్పందించకుండా కేవలం ప్రభుత్వంపై విమర్శలకే ప్రాధాన్యమిచ్చారు. సున్నా వడ్డీ పథకాన్ని తాము పూర్తిగా అమలు చేయలేదని చంద్రబాబు చెప్పిన గణాంకాలే వెల్లడించాయి. అనంతరం ఈ అంశంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానమిస్తూ చంద్రబాబు ప్రభుత్వ తీరును ఆధారాలతో సహా ఎండగట్టారు. తన ప్రసంగానికి టీడీపీ సభ్యులు పలుమార్లు అడ్డుపడినప్పటికీ సున్నా వడ్డీ పథకం గత ఐదేళ్లలో అమలైన తీరును గణాంకాలతో సహా వివరించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగం ఇలా సాగింది.

బాబు గొప్పలు చెప్పుకుంటున్నారు

'సున్నా వడ్డీ పథకాన్ని గొప్పగా అమలు చేసినట్లు.. అందుకు జాతీయ స్థాయిలో ప్రశంసలొచ్చినట్లు చంద్రబాబు చెబుతున్నారు. దానికి తోడు ఆయనకు ఎల్లో మీడియాలో ప్రాతినిధ్యం ఉంది. ఆయన ఏం చేసినా, ఏం మాట్లాడినా తానా అంటే వాళ్లు తందానా అంటారు. కానీ వాస్తవాలు ఏమిటో ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయి. ఇవి టీడీపీ ప్రభుత్వ హయాంలో తయారు చేసిన రికార్డులే. (చేతిలో డాక్యుమెంట్ చూపిస్తూ) దీని ప్రకారం 2014-15లో రైతులకు ఇచ్చిన మొత్తం పంట రుణాలు రూ.29,658 కోట్లు. సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేయాలంటే ప్రభుత్వం రూ.1,186 కోట్లు ఇవ్వాలి. ఆ మొత్తాన్ని ఇస్తేనే బ్యాంకులు సున్నావడ్డీ రుణాలను ఇస్తాయి. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.44.31 కోట్లు మాత్రమే. 2015-16కు గాను రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.57,085 కోట్లు. సున్నా వడ్డీ పథకం కోసం ప్రభుత్వం చెల్లించాల్సింది రూ.2,283 కోట్లు. కానీ ఈ పెద్దమనిషి ఇచ్చింది కేవలం రూ.31 కోట్లు మాత్రమే. 2016-17లో రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.58,840 కోట్లు కాగా, సున్నా వడ్డీ పథకం కోసం ప్రభుత్వం చెల్లించాల్సింది రూ.2,354 కోట్లు. కానీ చంద్రబాబు ప్రభుత్వం కేవలం రూ.249 కోట్లు మాత్రమే ఇచ్చింది. 2017-18, 2018-19లో సున్నా వడ్డీ పథకానికి నిధులు ఇవ్వలేదని చంద్రబాబే నిన్న (గురువారం) విలేకరుల సమావేశంలో చెప్పుకొచ్చారు. కానీ నేను రికార్డులు పరిశీలించి చూడగా, ఆయన కేవలం కొంత ఇచ్చినట్లు తెలిసింది. ఆ లెక్కలూ చెబుతాను. 2017-18లో రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.67,568 కోట్లు. సున్నా వడ్డీ పథకం కోసం ప్రభుత్వం చెల్లించాల్సింది రూ.2,703 కోట్లు కాగా, ఇచ్చింది కేవలం రూ.182 కోట్లే. 2018-19లో రైతులకు ఇచ్చిన పంట రుణాలు రూ.76,721 కోట్లు. సున్నా వడ్డీ పథకం కోసం ప్రభుత్వం చెల్లించాల్సింది రూ.3,069 కోట్లు కాగా, ప్రభుత్వం ఇచ్చింది రూ.122 కోట్లు మాత్రమే. అంటే ఐదేళ్లలో సున్నా వడ్డీ పథకం కోసం ప్రభుత్వం చెల్లించాల్సింది రూ.11,595 కోట్లు కాగా, చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.630 కోట్లే. ఆ మాత్రం ఇచ్చి తామేదో సున్నా వడ్డీ పథకాన్ని పూర్తిగా అమలు చేశామని, రైతులు సంతోషంగా కేరింతలు కొడుతున్నారని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు.

రూ.లక్ష అప్పునకు రూ.5 వేలు ఇస్తే సరిపోతుందా?

సున్నా వడ్డీ పథకం కోసం చంద్రబాబు ప్రభుత్వం కేవలం 5 శాతం మాత్రమే చెల్లించింది. కానీ తామేదో సున్నా వడ్డీ పథకాన్ని వంద శాతం కచ్చితంగా అమలు చేశామన్నట్లుగా చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఆయన తీరు ఎలా ఉందంటే.. ఉదాహరణనకు మన నారాయణ స్వామి అన్న రూ.లక్ష అప్పు తీసుకుని.. తర్వాత రూ.5 వేలు చెల్లించేసి.. అప్పు పూర్తిగా తీరిపోయింది.. ఇక నేను బాకీ లేను.. అంటే కుదురుతుందా? కానీ చంద్రబాబు తీరు మాత్రం అలానే ఉంది. పైగా చంద్రబాబు బుకాయిస్తూ సభను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.

దమ్మిడీ ఇవ్వలేదంటే...

మామూలుగా మనం మాట్లాడుకుంటున్నప్పుడు దమ్మిడీ ఇవ్వలేదు అంటాం. రూపాయి ఇవ్వలేదు అంటాం. దమ్మిడీ ఇవ్వలేదంటే దానర్థం దమ్మిడీ అని కాదు. లక్ష రూపాయలు ఇవ్వాల్సిన చోట నేను 2 రూపాయలు ఇచ్చాను.. అది దమ్మిడీ కంటే ఎక్కువే కదా.. కాబట్టి నేను ఇచ్చేశాను అని చెప్పినట్లు ఉంది చంద్రబాబు తీరు. 5 శాతం చెల్లించేసి 95 శాతం ఎగ్గొట్టేస్తే సరిపోతుందా? పైగా దీనికి తామేదో సున్నావడ్డీ పథకాన్ని బ్రహ్మాండంగా అమలు చేశామని చెప్పుకుంటున్న అధ్వాన్నపు పరిస్థితుల్లో చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్నారు. చేసిన పనికి వాళ్లు సిగ్గుతో తలదించుకోవాలి.

రుణమాఫీ విషయంలోనూ అసత్యాలు

వ్యవసాయ రుణాల మాఫీ విషయంలోనూ చంద్రబాబు ప్రభుత్వం నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతోంది. 2014 మార్చి 13న నిర్వహించిన 184వ ఎస్ఎల్‌బీసీ (స్టేట్ లెవల్ బ్యాంకర్ల కమిటీ) సమావేశం ప్రకారం రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు రూ.87,612 కోట్లు. కానీ చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రుణాల మాఫీ కోసం ఇచ్చింది కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమే. అయినా వ్యవసాయ రుణాలు మాఫీ చేయలేదు. రైతులకు సున్నా వడ్డీ రుణాలు రూ.11,595 కోట్లతోపాటు పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు రూ.3,036 కోట్లు పూర్తిగా ఎగ్గొట్టారు. కానీ ఇక్కడకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తూ అసత్యాలు చెబుతున్నారు. ప్రజలు దీన్ని గమనించారు కాబట్టే వారిని అక్కడ కూర్చోబెట్టారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ఉన్న 23 మంది ఎమ్మెల్యేలు కాస్త వచ్చే ఎన్నికలనాటికి 13కు తగ్గిపోతారు. లక్ష రూపాయలు ఇవ్వాల్సిన చోట ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మేము అంటే 2 రూపాయలు ఇచ్చాం కాబట్టి రుణం తీరిపోయిందని చంద్రబాబు మాట్లాడుతున్నారు. ఇన్ని అబద్ధాలు చెబుతూ నిర్మొహమాటంగా, నిస్సిగ్గుగా మాట్లాడుతుంటే మీరు రాజీనామా చేసి పోవాలా? ఇక్కడే కూర్చోవాలా? ఒక్కసారి గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించండి. టీడీపీకి ఎక్కడా చిత్తశుద్ధి లేదు. రైతులు, మహిళలకు మేలు చేయాలన్న ఆరాటం లేదు. ఎంతసేపూ రాజకీయాలు ఎలా చేయాలి? దీన్ని వక్రీకరించాలి? ఎలా ట్విస్టు చేయాలి? అన్నదే తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే లేదు. ఇలాంటి పరిస్థితుల మధ్య సభ జరుగుతోందంటే బాధనిపిస్తోంది.

> అందుకే అక్కడ కూర్చోబెట్టారు

> ఈ పథకం ఉన్నట్టా.. లేనట్టా?

సున్నా వడ్డీ రుణాల విషయంలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలను చంద్రబాబు ప్రభుత్వం మోసగించింది. 2016 నుంచి సున్నా వడ్డీ పథకం అమలు పూర్తిగా సున్నా. ఆగస్టు 2016 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కోసం రూ.2,303 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆగస్టు 2016 నాటికి పట్టణ ప్రాంతాల్లో పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కోసం చెల్లించాల్సిన రూ.733 కోట్లు కూడా ఇవ్వలేదు. అంటే మొత్తంగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ పథకం కోసం రూ.3,036 కోట్లు చెల్లించకుండా మోసం చేశారు. ఇలా రైతులు, అక్కచెల్లెమ్మలకు చెల్లించాల్సిన మొత్తం పూర్తిగా ఎగ్గొట్టేస్తే ఆ పథకం ఉన్నట్టా.. లేనట్టా?

సరే చంద్రబాబు నిస్సిగ్గుగా తన 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చెప్పారంటే (2019 టీడీపీ మేనిఫెస్టోను చదువుతూ) ఎన్నికల హామీలన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేశాం. మేనిఫెస్టోలోని అంశాలన్నీ అమలు చేశాం. చెప్పినవే కాదు చెప్పనివి కూడా చేశాం.. అని రాశారు. ఇంత నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారు.

తప్పు చేసి.. కళ్లెర్రజేస్తే ఎవరూ భయపడిపోం

- చంద్రబాబు ఇంకా సీఎంననే భ్రాంతిలో ఉన్నారు
- అసెంబ్లీలో టీడీపీ గందరగోళంపై సీఎం జగన్ ఆగ్రహం
- తన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి యత్నించడంపై ఫైర్
- గూండాలను తయారు చేసుకుని వచ్చారని ధ్వజం

సాక్షి, అమరావతి: 'రైతుల కోసమని అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇచ్చాం. చంద్రబాబు ప్రసంగాన్ని మేము ఓపిగ్గా విన్నాం. కానీ నేను సీఎంగా సమాధానం ఇస్తుంటే టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టిస్తూ సభా సమయాన్ని వృథా చేశారు. చంద్రబాబు ఇంకా సీఎంననే భ్రాంతిలో ఉన్నారు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సున్నా వడ్డీ రుణాలపై చర్చలో సమాధానం ఇస్తుండగా టీడీపీ సభ్యులు అసెంబ్లీలో పదే పదే గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారు. దీనిపై వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ' రైతులకు సంబంధించిన ముఖ్యమైన విషయం మీద సీఎం సమాధానం చెబుతున్నారు.. విందాం అన్న కనీస ఆలోచన కూడా లేకుండా అడ్డు తగులుతున్నారు. మేము అలా చేస్తే చంద్రబాబు మాట్లాడగలిగేవారా? కానీ ఆయన, టీడీపీ ఎమ్మెల్యేలు మాత్రం నా ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎలాంటి వాళ్లను తయారు చేశావయ్యా.. మొత్తం గూండాలను తయారు చేసుకుని వచ్చారు' అని ధ్వజమెత్తారు.

ఐదేళ్లు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు

'మేము ప్రతిపక్షంలో ఉండగా గత ఐదేళ్లలో ఏనాడూ ఒక్క వాయిదా తీర్మానాన్ని కూడా అనుమతించలేదు. మాకు మాట్లాడేందుకు అవకాశమే ఇవ్వలేదు. కానీ మేము ఇప్పుడు హుందాగా ప్రతిపక్షానికి అవకాశం ఇచ్చాం. కానీ టీడీపీ దాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తోంది. పైగా చంద్రబాబు వెకిలిగా నవ్వుతున్నారు. ఎందుకు అంత వెకిలి నవ్వు వస్తోందో అర్థం కావడం లేదు. రైతులకు సున్నావడ్డీ రుణ పథకం మీద చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ ఎమ్మెల్యేలు రామానాయుడు, అచ్చెన్నాయుడు మరికొందరు మాట్లాడారు. ఆ తర్వాత ప్రభుత్వం తరపున నేను ఒక్కడినే మాట్లాడుతున్నాను. అయినాసరే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. అసలు చంద్రబాబు తన గురించి తాను ఏం అనుకుంటున్నారు? ఆయన ప్రతిపక్ష నేత అనే విషయాన్ని మరచిపోతున్నారు. తాను ఇంకా సీఎం అనే భ్రాంతిలో ఉన్నట్లున్నారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అంటారు. కనీసం బేసిక్ రూల్స్ కూడా తెలీవు. మా తరపున నేను పూర్తి ఆధారాలతో సహా సమాధానం ఇచ్చాను. ఇంత చెప్పిన తర్వాత కూడా ప్రతిపక్షం నుంచి ఇంకా మాట్లాడతామని సిగ్గు లేకుండా కొన్ని చేతులు పైకి లేస్తున్నాయి. ఎంత చెప్పినా సరే ఆ చేతులు అలా లేస్తూనే ఉంటాయి. టీడీపీ పరిస్థితి చూస్తుంటే.. కుక్క తోక ఎప్పుడూ వంకరే అన్న సామెత గుర్తుకు వస్తోంది. చంద్రబాబు, టీడీపీ సభ్యులు మాట్లాడుతుంటే మేము ఓపికగా విన్నాం. కానీ నేను మాట్లాడుతుంటే టీడీపీ గందరగోళం సృష్టిస్తోంది. మేము 150 మందిమి ఉన్నాం. మేము అడ్డుకుంటే వాళ్లు సభలో మాట్లాడగలరా? (టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మళ్లీ సీఎం ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దాంతో సీఎం ఆగ్రహించారు) అచ్చెన్నాయుడూ కూర్చో.. కూర్చో.. మనిషి ఆ సైజులో పెరిగారు. కానీ బుర్ర మాత్రం ఆ సైజులో లేదు. ఏం మాట్లాడతావు.. కూర్చో.. (ఆ సమయంలో చంద్రబాబు ఆగ్రహంగా చూస్తుండటంతో) కళ్లు ఇంతేసి చేసుకుని చూస్తే ఇక్కడ ఎవ్వరూ భయపడిపోరు. తప్పు చేసిన వారి తీరు ఎలా ఉంటుందో టీడీపీ తీరు అలా ఉంది' అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

మూడేళ్ల అనుభవం లేని పిటిషనర్ల దరఖాస్తులనూ స్వీకరించండి

జేసీజే పోస్టుల భర్తీపై రిజిస్ట్రార్‌కు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: జూనియర్ సివిల్ జడ్జి (జేసీజే) పోస్టుల భర్తీకి సంబంధించి న్యాయవాదిగా మూడేళ్ల అనుభవం లేకపోయినప్పటికీ, న్యాయస్థానాన్ని ఆశ్రయించిన పిటిషనర్లు సమర్పించే దరఖాస్తులనూ స్వీకరించాలని హైకోర్టు.. తమ రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్)ను శుక్రవారం ఆదేశించింది. అయితే పిటిషనర్ల ఎంపిక మాత్రం తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణ మూర్తిలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

టీడీపీ నేత భళ్ల ప్రసాద్ ఇంట్లో ఐటీ సోదాలు

పెడన: కృష్ణా జిల్లా పెడనలో ప్రసిద్ధి చెందిన అగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన భళ్ల ప్రసాద్‌కు చెందిన నివాసం, ప్రసాద్ కలంకారి సంస్థల్లో ఆదాయ పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు చేశారు. భళ్ల ప్రసాద్‌కు చెందిన ప్రసాద్ కలంకారి సంస్థలో పలు రికార్డులను పరిశీలించారు. ఆదాయానికి, పన్నుల చెల్లింపుల్లో వ్యత్యాసం ఉన్నాయన్న కారణంగా పలు రికార్డులను సీజ్ చేసి ఐటీ అధికారులు వాటిని తీసుకెళ్లినట్టు తెలిసింది.

మీది కోర్టు ధిక్కారమే..

- జైలు జీవితం ఎలా ఉంటుందో మీకూ అనుభవంలోకి రావాలి
- మా ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో చెప్పండి
- ఏఆర్ అనురాధ, వినయ్‌రంజన్ రే, రవికిరణ్‌లకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: ఓ ఖైదీ విడుదలకు తాము ఆదేశాలిచ్చినా.. సాకులు చెప్పి విడుదల చేయకపోవడం కోర్టు ధిక్కారమే అవుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇందుకుగాను జైలు జీవితం ఎలా ఉంటుందో ఓ సారి మీకూ అనుభవంలోకి రావాలంటూ అప్పటి హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ, నెల్లూరు కేంద్ర కారాగార సూపరింటెండెంట్ రవికిరణ్‌లనుద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానించింది. ఖైదీ విడుదల విషయంలో తమ ఉత్తర్వులను సకాలంలో ఎందుకు అమలు చేయలేకపోయారో వివరించాలని వారిని ఆదేశించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలంది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. గని శ్రీనివాసులును విడుదల చేయాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీచేసినా.. ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపుతూ అధికారులు అతన్ని విడుదల చేయలేదు. దీంతో శ్రీనివాసులు సోదరుడు పవన్‌కుమార్ అధికారులపై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన హైకోర్టు, కోర్టు ఆదేశాలను అమలు చేయనందుకు మీ చర్యలను ఎందుకు కోర్టు ధిక్కారం కింద పరిగణించరాదో స్వయంగా తమ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అప్పటి హోంశాఖ ముఖ్య కార్యదర్శిని, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ వినయ్‌రంజన్ రే, నెల్లూరు కేంద్ర కారాగార సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. తాజాగా శుక్రవారం ఈ కోర్టు ధిక్కార వ్యాజ్యం విచారణకు రాగా.. ఏఆర్ అనురాధ, రవికిరణ్‌లు కోర్టు ఎదుట హాజరయ్యారు. విజయ్ రంజన్‌రే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జూన్ 14న శ్రీనివాసులు విడుదలకు హైకోర్టు ఆదేశాలిస్తే.. జూలై 4న వాటిని అమలు చేశారని.. ఇది ఖచ్చితంగా కోర్టు ధిక్కారమే అవుతుందన్నారు.

సున్నా వడ్డీ పథకం నిరంతర ప్రక్రియ

- పావలా వడ్డీ, సున్నా వడ్డీ పథకాల్ని మేం అమలు చేశాం
- మేం వాస్తవాలు చెబుతుంటే సీఎంకు పౌరుషమెందుకు?
- సున్నావడ్డీ పథకంపై అసెంబ్లీ చర్చలో ప్రతిపక్ష నేత చంద్రబాబు

సాక్షి, అమరావతి: సున్నావడ్డీ పథకంతోసహా ప్రభుత్వ పథకాలన్నీ నిరంతర ప్రక్రియ అని ప్రతిపక్ష నేత చంద్రబాబు అన్నారు. రైతులకు సున్నావడ్డీ పథకం మీద అసెంబ్లీలో శుక్రవారం చర్చలో ఆయన మాట్లాడుతూ.. 2011నాటి జీవో 270, 2013నాటి జీవో 633 ప్రకారం పావలావడ్డీ, సున్నా వడ్డీ రుణాల పథకాలు కొనసాగుతున్నాయన్నారు. సామాజిక ఆర్థిక సర్వేలు ఇదే విషయాన్ని చెబుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం కూడా పావలా వడ్డీ, సున్నా వడ్డీ రుణ పథకాలను అమలు చేసిందని చెప్పారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో బకాయిల్ని కూడా తాము అధికారంలోకి వచ్చాక చెల్లించామని చెప్పారు. అయితే తమ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు సున్నా వడ్డీ పథకానికి పూర్తిగా నిధులు కేటాయించలేదని ఆయన గణాంకాల్లో స్పష్టమవడం గమనార్హం. తమ ప్రభుత్వ హయాంలో రూ.979.45 కోట్లు చెల్లించామన్నారు. ఇంకా 2017-18కు గాను రూ.507 కోట్లు బకాయిలున్నాయని ఆయన చెప్పారు. 2018-19కుగాను సున్నా వడ్డీ రుణాల క్లెయిములు ఇంకా రాలేదన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే సీఎంకు ఎందుకు పౌరుషం తన్నుకొస్తోందని ప్రశ్నించారు. గురువారం చర్చ అనంతరం తాను ఆధారాలు తీసుకుని సభకు వస్తే అర్థాంతరంగా వాయిదా వేశారన్నారు.

సీఎం, ప్రతిపక్షనేత ప్రసంగాలను అడ్డుకోకూడదు: స్పీకర్ తమ్మినేని సీతారాం

అసెంబ్లీలో సీఎం, ప్రతిపక్ష నేత మాట్లాడుతుంటే సభ్యులు అడ్డుకోకూడదని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రసంగానికి టీడీపీ సభ్యులు పదేపదే అడ్డుతగలడంపై ఆయన ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రతిపక్ష నేత ప్రసంగిస్తుండగా అధికారపార్టీ సభ్యులు ప్రశాంతంగా విన్నారని, కానీ సీఎం సమాధానం చెబుతుండగా ప్రతిపక్ష సభ్యులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. అది దుష్ట సంప్రదాయమని వ్యాఖ్యానించారు. ఒకానొక దశలో టీడీపీ సభ్యులు తీవ్ర గందరగోళం సృష్టించడంతో స్పీకర్ ఆగ్రహం వెలిబుచ్చుతూ.. 'ఇది అసెంబ్లీ అనుకున్నారా? చేపల మార్కెట్ అనుకున్నారా?' అని మందలించారు. గురువారం సభను ఎందుకు వాయిదా వేశారో అర్థం కాలేదన్న చంద్రబాబు వ్యాఖ్యలనూ ఆయన తప్పుబట్టారు. సున్నావడ్డీ పథకంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలు పూర్తి కావడంతోనే సభను వాయిదా వేశానని చెప్పారు. అది తనకు తానుగా తీసుకున్న నిర్ణయమన్నారు.

సీఎం ప్రసంగాన్ని వినే ఓపిక ఉండాలి: బుగ్గన

రైతులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యపై సీఎం మాట్లాడుతుంటే వినే ఓపిక ప్రతిపక్షానికి లేకపోవడం దురదృష్టకరమని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. రైతులకు సున్నా వడ్డీ రుణాలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ చంద్రబాబు అవాస్తవాలు చెబుతూ ప్రజల్ని మోసగించేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. రూ.లక్షకు రూ.5 వేలు చెల్లించేసి మొత్తం చెల్లించామంటే సరిపోతుందా అని నిలదీశారు.

రైతులకు గోచీ మిగిల్చిన చంద్రబాబు: అంబటి

'కొత్త బట్టలు కొనిస్తాం అని చెప్పి చంద్రబాబు ప్రభుత్వం రైతులను పిలిచింది. ఉన్న బట్టలు ఊడదీసి గోచీ మిగిల్చి పంపించింది' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు గత టీడీపీ ప్రభుత్వ తీరును ఎద్దేవా చేశారు. సున్నావడ్డీ పథకంపై అసెంబ్లీలో చర్చ జరగకుండా టీడీపీ అడ్డుకోవడంపై ఆయన మండిపడ్డారు. చర్చకోసం తాము పట్టుబడుతున్నామన్న టీడీపీ సభ్యుల తీరును ఎండగడుతూ.. 'రైతుల బట్టలు ఊడదీసి గోచీ మిగిల్చారు... ఇప్పుడు ఆ గోచీపై చర్చిస్తాం ' అంటూ గట్టిగా అరిస్తే సరిపోతుందా అని చురకేశారు. టీడీపీ సభ్యుల నినాదాలకు ప్రతిగా కొందరు వైఎస్సార్‌సీపీ సభ్యులు 'చంద్రబాబు డౌన్ డౌన్' అనడంపై అంబటి స్పందిస్తూ.. 'పాపం ఆయన (ప్రతిపక్ష నేత) ఇప్పటికే చాలా డౌన్ అయిపోయారు. 23 సీట్లకు డౌన్ అయ్యారు. ఇంకా ఎంత డౌన్ కావాలి' అని అనడంతో సభలో నవ్వులు విరిశాయి. రైతుల సమస్య మీద సీఎం మాట్లాడుతుంటే ప్రతిపక్షం అడ్డుకోవడం అవివేకమని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు.

కోడెల కుమార్తెపై ఉన్న కేసుల వివరాలివ్వండి

పోలీసులకు ఏపీ హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: భూ దందాలు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులు, కే ట్యాక్స్ వసూలు వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు కుమార్తె విజయలక్ష్మిపై నమోదైన 15 కేసుల వివరాలను లిఖితపూర్వకంగా తమ ముందుంచాలని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది. విజయలక్ష్మి అరెస్టుపై సోమవారం తగిన నిర్ణయం వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు శుక్రవారం పేర్కొన్నారు. ఓ భూమి కొనుగోలు వివాదంలో గుంటూరు పోలీసులు తనపై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టేయడంతో పాటు తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటూ విజయలక్ష్మి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ సోమయాజులు విచారణ జరిపారు. పిటిషనర్ తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ..ఎప్పుడో 2014లో ఘటన జరిగిందంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారని తెలిపారు. ఎవరి వద్ద నుంచో ఆస్తి కొనుగోలు చేస్తే, ఆ ఆస్తికి ఫిర్యాదుకూ సంబంధం లేకపోయినా పిటిషనర్‌పై ఫిర్యాదు చేశారని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో పిటిషనర్‌ను అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

బీసీ బిల్లుకు కేంద్రం బ్రేక్!

- చట్ట సభల్లో వారికి రిజర్వేషన్లపై ఓటింగ్‌కు మంత్రుల అభ్యంతరం
- 2026 వరకు

నేడు తిరుమలకు రాష్ట్రపతి రాక

- ఘన స్వాగతం పలకనున్న సీఎం జగన్, గవర్నర్
- రేపు తిరుమలేశుని దర్శనం

అత్తివరదర్‌ను దర్శించుకుంటున్న రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

తిరుపతి క్రైం/చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం తిరుమల రానున్నారు. రాష్ట్రపతి హోదాలో రెండోసారి శ్రీవారి దర్శనార్థం వస్తున్నారు. రాత్రికి తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో బస చేస్తారు. ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు. కాగా, తమిళనాడులోని కంచిలో కొలువున్న అత్తివరదర్‌స్వామిని రాష్ట్రపతి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం చెన్నై నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 5.20కు రేణిగుంట చేరుకుంటారు. అక్కడ గవర్నర్ నరసింహన్, ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు ఘనస్వాగతం పలకనున్నారు. పద్మావతి అతిథిగృహం చేరుకోని, రాత్రికి అక్కడే బస చేయనున్నారు. 14వతేదీ ఆదివారం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీహరికోటకు వెళతారు.15వ తేదీ ఉదయం 9.20 గంటలకు శ్రీహరికోట నుంచి బయలుదేరి 10.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి వచ్చి ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం1 రాకెట్‌కు
విజయవంతంగా లాంచ్ రిహార్సల్స్

15వ తేదీ వేకువజామున చంద్రయాన్-2 ప్రయోగం

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా సతీష్ ధవన్‌స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఈనెల 15వ తేదీ వేకువ జామున నిర్వహించనున్న జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం1 ఉపగ్రహ వాహక నౌకకు శుక్రవారం లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం రాకెట్‌లోని ఇంధనం నింపే ట్యాంకులకు ప్రీ ఫిల్ ప్రెజరైజేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ నెల 7వ తేదీన రాకెట్ ప్రయోగవేదిక మీదకు వచ్చిన తరువాత దశల వారీగా తనిఖీలు చేస్తూ ఉన్నారు. శనివారం ఉదయాన్నే షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో ఎంఆర్ఆర్ కమిటీ చైర్మన్ బీఎన్ సురేష్ ఆధ్వర్యంలో జరుగనున్న ఎంఆర్ఆర్ సమావేశంలో ప్రయోగ సమయాన్ని, కౌంట్‌డౌన్ సమయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. సమావేశం అనంతరం ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డుకు అప్పగించాక లాంచ్ ఆథరైజేషన్ బోర్డు చైర్మన్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో మరో మారు లాంచ్ రిహార్సల్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రయోగానికి సుమారుగా 20 గంటల ముందు అంటే 14వ తేదీ ఉదయం 6.51 గంటలకు కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 15వ తేదీ వేకువజామున 2.51 గంటలకు 3,800 కిలోలు బరువు కలిగిన చంద్రయాన్-2 మిషన్‌ను మోసుకుని నింగికి దూసుకెళ్లేందుకు జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం1 రాకెట్ సిద్ధంగా ఉంది.

చంద్రయాన్-2 మిషన్‌ను నింగికి మోసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం1 ఉపగ్రహ వాహక నౌక

తిరుమల ప్రత్యేకాధికారిగా ధర్మారెడ్డి బాధ్యతల స్వీకరణ

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రత్యేకాధికారిగా ఏవీ ధర్మారెడ్డి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. తిరుమల ఇన్‌చార్జి జేఈవో పి.బసంత్‌కుమార్ రంగనాయకుల మండపంలో ధర్మారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అనంతరం ధర్మారెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించి సంతృప్తి కరంగా శ్రీవారి దర్శనం, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

జేఈవో బసంత్‌కుమార్ వద్ద నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారి ధర్మారెడ్డి

16, 17 తేదీల్లో ప్రత్యేక దర్శనాలు రద్దు

తిరుమల: చంద్రగ్రహణం కారణంగా 16వ తేదీ రాత్రి 7 నుంచి 17వ తేదీ తెల్లవారుజామున 5 గంటల వరకు తిరుమల వేంకటేశ్వరస్వామివారి ఆలయం తలుపులు మూసివేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి రోజు వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు పిల్లల తల్లిదండ్రులకు, దాతలకు కల్పిస్తున్న ప్రత్యేక దర్శనాలను 16వ తేదీ టీటీడీ రద్దు చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరింది. 16వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ తెలిపింది.

17న శ్రీవారి ఆలయంలో అంగప్రదక్షిణలు రద్దు

తిరుమల శ్రీవారి ఆలయంలో రోజూ తెల్లవారుజామున భక్తులు చేసే అంగప్రదక్షిణలను ఈనెల 17వ తేదీ చంద్రగ్రహణం కారణంగా టీటీడీ రద్దు చేసింది.

సెంట్రల్ యూనివర్సిటీ
చట్ట సవరణకు లోక్‌సభ ఆమోదం

- ఏపీలో సెంట్రల్ వర్సిటీ, ట్రైబల్ వర్సిటీల ఏర్పాటుకు వీలు
- బిల్లు రావడానికే ఇన్నేళ్లు వేచి చూడాల్సి వచ్చిందన్న వైఎస్సార్‌సీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు
- వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, విజయనగరం జిల్లాలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం స్థాపనకు వీలు కల్పిస్తూ కేంద్రం తెచ్చిన సెంట్రల్ యూనివర్సిటీల (సవరణ) బిల్లు-2019ని లోక్‌సభ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014లో పొందుపరిచిన నిబంధనల మేరకు ఈ రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈమేరకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి రమేష్ పోఖ్రియాల్ ఇటీవల లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. శుక్రవారం దీనిపై చర్చ జరిగిన అనంతరం లోక్‌సభ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో వైఎస్సార్‌సీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. 'ఈ వర్సిటీలు గత ఏడాదే తాత్కాలికంగా ప్రారంభమైనా చట్టబద్ధత రాలేదు. ఎంహెచ్ఆర్‌డీ గిరిజన విశ్వవిద్యాలయానికి రూ. 420 కోట్లు మంజూరు చేసింది. గత ఏడాది వీసీ రూ. 950 కోట్ల మేర అంచనా వ్యయంతో డీపీఆర్ పంపారు. దానికి ఆమోదం తెలిపి నిధులు వెంటనే మంజూరు చేయాలి. 2018లో రూ. 10 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది రూ. 8 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో వర్సిటీలు ఏర్పాటు చేయగలమా? అనే విషయం ఆలోచించాలి. ఇక అనంతపురంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కేవలం ఒకే కోర్సు అందుబాటులో ఉంది. మరిన్ని కోర్సులు అందుబాటులోకి తేవాలి' అని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని జాతీయస్థాయి విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని చెప్పారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాల నిర్మాణంలో తొలి విడత పనులను రూ. 420 కోట్లు, రూ. 450 కోట్లు అంచనా వ్యయంతో ఆమోదించామని, నాలుగేళ్లలో తొలివిడత పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

సీట్లు పొందిన వారు 15లోగా చేరాలి

లేదంటే ఆ సీటు మరొకరికి కేటాయింపు: ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సీట్లకు, కన్వీనర్ కోటా సీట్లకు జరిగిన ఓపెన్ కేటగిరీ మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 15వ తేదీ సాయంత్రం 4.00 గంటల్లోగా కళాశాలల్లో చేరాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆదేశించింది. ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటకు వెబ్ ఆప్షన్ల గడువు ముగిసింది. ఈ గడువు ముగిసిన 24 గంటల్లోనే అభ్యర్థుల మెరిట్ ర్యాంకుల ఆధారంగా కళాశాలలు కేటాయించారు. ఏ కళాశాలలో అభ్యర్థులు సీటు పొందారో వారి మొబైల్ ఫోన్‌లకు మెసేజ్‌లు పంపించారు. ఈ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన వారంతా ఈనెల 15వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఆయా వైద్య కళాశాలల్లో విధిగా చేరాలి. లేదంటే ఆ సీటును ఖాళీ సీటుగా చూపించి తర్వాత కౌన్సెలింగ్‌లో ఇతరులకు కేటాయించే అవకాశం ఉంది. అయితే ఈనెల 13, 14వ తేదీల్లో శని, ఆదివారాలు కూడా వైద్య కళాశాలలకు సెలవులు రద్దు చేశారు. ఈ రెండు రోజులు కూడా పని చేయాలని, వైద్య విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని ఇప్పటికే ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ ఆయా కళాశాలలకు ఆదేశాలు జారీ చేశారు. తొలి కౌన్సెలింగ్‌లో సుమారు 2700 ఎంబీబీఎస్ సీట్లు భర్తీ అయ్యే అవకాశముందని వర్సిటీ అధికారులు తెలిపారు.

YVRAO-HYD
NEET
Long Term Batch Started
20 Students Batch - Ac
Super tips in PHY & CHEM
9100060601, 602

మంత్రి కన్నబాబుకు చిరంజీవి పరామర్శ

కాకినాడ రూరల్: సోదర వియోగంతో బాధ పడుతున్న రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబును మాజీ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి పరామర్శించారు. తూర్పుగోదావరి జిల్లా వైద్యనగర్‌లోని కన్నబాబు నివాసానికి ఆయన శుక్రవారం వచ్చారు. కన్నబాబు, ఆయన తండ్రి సత్యనారాయణ, సోదరుడు కళ్యాణ్‌కృష్ణలను చిరంజీవి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కురసాల కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. సురేష్‌బాబు ఆకస్మిక మరణ వార్త తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానన్నారు.

ఆర్టీసీ బోర్డులో నాన్ అఫీషియల్ డైరెక్టర్ల రాజీనామా ఆమోదం

సాక్షి, అమరావతి: ఏపీఎస్ఆర్టీసీ బోర్డులో నాన్ అఫీషియల్ డైరెక్టర్లుగా ఉన్న సుభాష్ చంద్రబోస్, తెంటు లక్ష్మి నాయుడుల రాజీనామాలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు జీఓ జారీ చేశారు.

SATYA ONLINE IAS ACADEMY
APPSC - Gr-I, II & P.S.
9505753375, 9985459450
9533646703, 8096411709
Follow us: youtube/SatyaonlineIAS Academy
www.satyaiasacademy.com

Sarat Chandra IAS ACADEMY
PRELIMS + MAINS + INTERVIEW
UPSC Civil Services Coaching
Public Administration Optional by SAVEESH VARMA IPS
MAINS TEST SERIES - GROUP - 1 and UPSC
Inter + Degree + IAS
Opp. BSNL, M.G. Road Vijayawada 9494688188

త్వరలోనే ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు

- విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్
- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తాం
- ఒకే ఫీజు విధానం అమలు
- 100 శాతం రీయింబర్స్‌మెంటే ప్రభుత్వ లక్ష్యం

సాక్షి, అమరావతి: విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీట వేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. విద్యార్థులకు ఫీజు ఇబ్బంది లేకుండా 100శాతం రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల ఖరారుపై కళాశాల ప్రతినిధులతో రెండో రోజు శుక్రవారం సచివాలయంలో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలల యాజమాన్యాలకు ముఖ్యమంత్రిపై నమ్మకం ఉందని, ప్రభుత్వ నిర్ణయంపై సానుకూలంగా స్పందించారని చెప్పారు. విద్యార్థులకు అసౌకర్యం లేకుండా వీలైనంత త్వరగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటు ద్వారా అంతటా ఒకే ఫీజు విధానం అమలు కాబోతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించబోయే ఫీజు విధానం ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తుందన్నారు. విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జేఎస్వీ ప్రసాద్, సాంకేతిక విద్య కమిషనర్ సుజాతశర్మ, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు జాతీయ నూతన విద్యావిధానం ముసాయిదాపై సంప్రదింపుల కమిటీ భేటీ

జాతీయ నూతన విద్యావిధానం ముసాయిదాపై శనివారం ఉదయం 9.30 నుంచి విజయవాడ గేట్‌వే హోటల్‌లో సంప్రదింపుల కమిటీ సమావేశం జరుగనుంది. విద్యాశాఖమంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు.

ఫిరాయింపులపై చర్యలు తీసుకోండి

- 10వ షెడ్యూల్ అమలుకు ఆదేశాలివ్వండి
- రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవిందుకు ఏబీకే ప్రసాద్ విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ: రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న వారిపై, ప్రలోభాలకు గురిచేసి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందుకు కోరుతూ సీనియర్ పాత్రికేయుడు ఏబీకే ప్రసాద్ శుక్రవారం లేఖ రాశారు. అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభాలకు గురిచేసి వారికి పదవులు ఆశచూపి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని, ఏపీ, తెలంగాణలో జూన్ 2014 నుంచి ఇప్పటివరకు 60 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించారని వివరించారు. ఏపీలో పార్టీ ఫిరాయించిన వారిలో గత ప్రభుత్వం నలుగురికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టిందని తెలిపారు. అందులో ఇద్దరు తాము అవినీతికి పాల్పడినట్లు బహిరంగంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోవడం లేదని, ప్రిసైడింగ్ ఆఫీసర్లు 10వ షెడ్యూల్‌ను విస్మరిస్తూ ఫిర్యాదులపై నిర్ణయాలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులపై ఆరు నెలల్లో నిర్ణయం తీసుకొనేలా 10వ షెడ్యూల్‌ను పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా ప్రిసైడింగ్ అధికారులకు ఆదేశాలివ్వాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

కిడారి హత్యకేసులో ఎన్ఐఏ అదనపు చార్జిషీట్

మహారాణిపేట (విశాఖదక్షిణం): కిడారి సర్వేశ్వరరావు హత్య కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదనపు చార్జిషీట్‌ను విజయవాడ ఎన్ఐఏ కోర్టులో శుక్రవారం దాఖలు చేసింది. అప్పటి అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్యలపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తున్న సంగతి విధితమే. వీరు గత ఏడాది సెప్టెంబర్ 23న కొత్తంగి పంచాయితీ లివిటి పుట్టు గ్రామంలో హత్యకు గురయ్యారు. ఈ హత్యలో మవోయిస్టుల ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. తొలుత మావోయిస్టు సానుభూతి పరుడు వంతల ధర్మయ్యను ఈ ఏడాది జనవరి 16న అరెస్టు చేశారు. తాజాగా అదనపు చార్జిషీటులో యదల సుబ్బారావు, గిమ్మిల శోభన్, కొర్ర కమల, వెంకట రవి చైతన్య అలియాస్ అరుణ, జలమూరి శ్రీనుబాబు అలియాస్ రేనో అలియాస్ సునీల్, కామేశ్వరి అలియాస్ చంద్రిక అలియాస్ స్వరూప, జెప్పరాయింగి సత్తిబాబు అలియాస్ దాసు అలియాస్ బాబు అలియాస్ సుదర్శన్‌పై కేసు నమోదు చేశారు.

మదరసాలో కీచకపర్వం

- లైంగికంగా వేధించి.. పెళ్లి చేసుకున్న పర్యవేక్షకుడు
- ముస్లిం మత పెద్దలు, నాయకుల ఆందోళన
- గుంటూరు జిల్లా చాపలగడ్డలో ఘటన
- నిందితుడిపై కేసు నమోదు

మదరసా వద్దకు వచ్చిన ముస్లిం నేతలకు సర్ది చెబుతున్న పోలీసులు

దాచేపల్లి (గురజాల): మదరసాలో చదువుకునేందుకు వచ్చిన బాలికపై మదరసా నిర్వాహకుడు కన్నేశాడు. బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆపై బలవంతంగా పెళ్లి చేసుకున్నాడు. గుంటూరు జిల్లా దాచేపల్లిలోని చాపలగడ్డ మదరసాలో జరిగిన ఈ ఘటన శుక్రవారం వెలుగులోకొచ్చింది. విషయం తెలుసుకున్న ముస్లిం మతపెద్దలు, నాయకులు మదరసా వద్ద ఆందోళనకు దిగారు. స్థానికులు, ముస్లిం నేతల కథనం ప్రకారం.. ఆలిం కోర్సు చదివేందుకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 60 మంది బాలికలు మదరసాలో చేరారు. షేక్ ముఫ్తీ అబ్దుల్ సత్తార్ దీనిని పర్యవేక్షిస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు. మదరసాలోని 17 ఏళ్ల బాలికపై ఆయన కన్నేసి.. కొన్ని రోజులుగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి బాలిక, సత్తార్ కలిసి ఉండటాన్ని మిగతా విద్యార్థినులు గమనించి నిలదీశారు. ఈ విషయం ముస్లిం మతపెద్దలు, నాయకుల దృష్టికెళ్లడంతో వారంతా శుక్రవారం మదరసా వద్దకు వచ్చి అబ్దుల్ సత్తార్, అతని కుటుంబ సభ్యులను నిలదీశారు. వారం కిందటే తాను బాలికను వివాహం చేసుకున్నట్లు అబ్దుల్ సత్తార్ చెప్పాడు. మత సంప్రదాయాలకు విరుద్ధంగా, మైనార్టీ కూడా తీరని బాలికను ఎలా వివాహం చేసుకున్నావంటూ వారు నిలదీయటంతో అక్కడ నుంచి ఉడాయించాడు.

పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లిన తల్లిదండ్రులు

ఈ విషయంపై ముస్లిం మతపెద్దలు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి.. మదరసా ఖాళీ చేయాలని డిమాండ్ చేయడంతో అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగారు. పరిస్థితులు చేయి దాటిపోయే అవకాశం ఉండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. తల్లిదండ్రులను పిలిపించి మదరసా నుంచి పిల్లలను పంపించారు. అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులను బయటకు పంపేలా.. మదరసా నిర్వహణకు సహకారం అందించే ముస్లింలతో పాటు మతపెద్దలు తీర్మానం చేశారు. గురజాల డీఎస్పీ శ్రీహరి, సీఐ కోటేశ్వరరావు కూడా మదరసాను సందర్శించి జరిగిన వ్యవహారం గురించి ఆరా తీశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమక్షంలో బాధిత బాలిక వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. అబ్దుల్ సత్తార్ తనను బెదిరించి లైంగిక దాడి చేసి.. బలవంతంగా వివాహం చేసుకున్నాడని బాధిత బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రవిప్రకాశ్‌కు షరతులతో ముందస్తు బెయిల్

సాక్షి, హైదరాబాద్: టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్‌కు హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ లభించింది. టీవీ9 కొత్త యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుల మేరకు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్, సైబర్ క్రైం పోలీసులు నమోదు చేసిన 3 వేర్వేరు కేసుల్లో శుక్రవారం రవిప్రకాశ్‌కు ముందస్తు బెయిల్ లభించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గండికోట శ్రీదేవి తీర్పునిచ్చారు. 'సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో రవిప్రకాశ్ లొంగిపోయి ముందస్తు బెయిల్ పొందాలి. 5 లక్షల విలువైన రెండు వేర్వేరు పూచీకత్తులను రవిప్రకాశ్ స్వయంగా సమర్పించాలి. పాస్‌పోర్టును పోలీసులకు అప్పగించాలి. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదు. సాక్షులను ప్రలోభపెట్టడం గానీ భయపెట్టడం గానీ చేయరాదు. సాక్ష్యాల్ని కాలరాయడం, తారుమారు చేయొద్దు. పోలీసుల దర్యాప్తునకు సహకరించాలి. రోజు విడిచి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల మధ్యలో దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలి'తదితర షరతులు విధిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది.

పొగాకు బోర్డు చైర్మన్‌గా రఘునాథ్ బాబు

సాక్షి, న్యూఢిల్లీ: గుంటూరులోని పొగాకు బోర్డు చైర్మన్‌గా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యడ్లపాటి రఘునాథ్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని తెలిపింది.

మోజో టీవీ మాజీ సీఈవో రేవతి అరెస్ట్

హైదరాబాద్: మోజో టీవీ మాజీ సీఈవో రేవతిని బంజారాహిల్స్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గత జనవరి 24న బంజారాహిల్స్ రోడ్ నెం.5లోని మోజో చానెల్‌లో చర్చా వేదికలో రేవతి తనను అవమానించి గెట్ అవుట్ అంటూ బయటకు పంపించారని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు నాగులారపు వరప్రసాద్ ఆరోపించారు. తమ మనోభావాలు దెబ్బతీసిన రేవతి.. యాంకర్ రఘుతో పాటు రేఖ, కృష్ణకుమారిలపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నలుగురిపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 504, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ మేరకు రేవతికి నోటీసు జారీ చేశారు.

GOVERNMENT OF TELANGANA
DEPARTMENT OF TECHNICAL EDUCATION
TS D PHARMACY- 2019
CONVENOR/ SPOT ADMISSION NOTIFICATION
PAYMENT OF PROCESSING FEE, SLOT BOOKING, CERTIFICATE VERIFICATION AND OPTION EXERCISE FOR WEB BASED COUNSELLING.
The eligible candidates who applied to Secretary, SBTET, Telangana for admission into Diploma in Pharmacy Course (M.P.C & Bi.P.C Stream) are informed that the web counselling will commence on 19-07-2019. Further details and spot admission guidelines can be seen in the websites: https://tsdpharm.nic.in
Date : 12-07-2019 Sd/- Navin Mittal, IAS
Place: Hyderabad Convenor, TSDPHARMACY -2019 & CTE
DIPR RO.No.610-DP/CL/Advt/1/2019-20, Dt.12.7.2019

GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF TECHNICAL EDUCATION
A.P - POLYCET-2019 ADMISSIONS
FINAL PHASE & SPOT ADMISSION NOTIFICATION
FOR WEB BASED COUNSELLING
The Qualified candidates of A.P-POLYCET-2019 who are desirous of seeking admission into Diploma Courses are informed that Certificate Verification & exercising options will be from 16-07-2019 to 18-07-2019.Spot admissions for the leftover vacancies will be conducted on 29-07-2019 at respective institutions. For complete information refer the website: https://appolycet.nic.in
Dated: 12-07-2019 Sd/- CONVENER, APPOLYCET

INDIAN INSTITUTE OF SCIENCE EDUCATION AND RESEARCH TIRUPATI
(An Autonomous Institution under Ministry of HRD., Govt. of India)
RECRUITMENT FOR THE POST OF DEPUTY REGISTRAR (FINANCE & ACCOUNTS) ON REGULAR BASIS
IISER Tirupati invites online applications from Indian nationals having excellent academic record and relevant work experience for the post of Deputy Registrar (Finance & Accounts).
For detailed advertisement, please visit www.iisertirupati.ac.in and click on the link "Opportunities-Technical/ Administration".
The last date for submission of online applications is August 03, 2019.
Advt.No.20/2019/IISER-T/Rect./12.07.2019 Sd/- Registrar

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head office : 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada – 520 007
Lr.No.PDS.3/ Packing/ 2019 DATED:12.07.2019.
SHORT TERM TENDER NOTICE FOR PURCHASE OF POLY PROPYLENE WOVEN FABRIC WITH BOPP LAMINATION BLOCK BOTTOM PACKING BAGS
Appointment of Suppliers for supply of PP (Poly Propylene) woven fabric with BOPP laminated block bottom bags for packing of 5kg, 10kg and 20kg rice and Poly Propylene bags for secondary packing to be distributed under PDS for one month requirement as proof of concept at designated locations of APSCSCL through NCDEX E Markets Limited e-reverse auction platform.
Applications are invited from interested Manufacturers of Poly Propylene woven fabric with BOPP laminated block bottom bags (for primary packing) and Poly Propylene bags (for secondary packing) from all over India for registration as suppliers for supply of PP woven fabric with BOPP laminated block bottom bags and Poly propylene bags (for secondary packing) to participate in the e-reverse auction to be conducted by NCDEX E Markets Limited on behalf of APSCSC Ltd.
For registration, interested suppliers may visit www.neml.in or www.apscsc.gov.in for Tender Quantity, application forms and detailed terms & conditions. For registration, contact at 9642332994/ 9962059599.
Last date for online registration and completion of formalities for e-reverse auction shall be up to 18.07.2019, 5.00pm. Auction processing fee & EMD through e payment mode only using Net Banking, Debit Card, Credit Card and NEFT/ RTGS.
The date of online reverse e-auction through www.neml.in platform will be on 19.07.2019, 11.00am onwards.
Sd/- VC & Managing Director

Bhavani Island Tourism Corporation
Vijayawada
Request for Proposal (RFP)
The BITC inviting Request for Proposal (RFP) for Rent/lease for three shops at Bhavani Island, Vijayawada, Krishna District.Interested Agencies can apply one shop per Agency on or before 19/07/2019 by 5.00PM in the office of the Executive Director (Projects &Engg), Bhavani Island Tourism Corporation, 5th floor, Stalin Corporate, Autonagar, Vijayawada-7. Tender Fee Rs. 2000/- DD payble to CEO, BITC, also you can access our website https://aptourism.gov.in/more/tenders for more details.
Executive Director (Projects&Engg) BITC, Vijayawada.

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ
అమరావతి రాజధాని నగరంలో నిర్మించనున్న అమరావతి హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతిపై పబ్లిక్ నోటీసు
File no: CRDA-14023(38)/6/2018-AEO-LSE-APCRDA. Dated: 12-07-2019
సంతకం/- కమిషనర్, సి.ఆర్.డి.ఎ

నారియల్ వికాస్ బోర్డ్
COCONUT DEVELOPMENT BOARD
(Ministry of Agriculture and Farmers Welfare, Govt. of India)
State Centre-Andhra Pradesh
D.No.4-123, Rajula Bazar, Ramavarappadu PO, Near Zilla parishad HS, Vijayawada - 521108

సాక్షి
శనివారం, జూలై, 13

రాష్ట్రానికి 'నవరత్నాల' హారం

అయిదుకోట్లమంది తనపై పెట్టుకున్న ఆశలనూ... తన మాటపైనా, వైఎస్సార్ కాంగ్రెస్ వెలువరించిన మేనిఫెస్టోపైనా సంపూర్ణ విశ్వాసం ఉంచి అఖండ మెజారిటీ అందించిన ప్రజానీకం నమ్మకాన్ని వమ్ము చేయలేదు. సుదీర్ఘ 'ప్రజా సంకల్ప యాత్ర' పొడవునా భిన్న వర్గాల ప్రజల కష్టాలనూ, కన్నీళ్లనూ స్వయంగా చూసి... వారి ఆవేదనలను ఆకళింపు చేసుకుని, వారికిచ్చిన భరోసాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విస్మరించలేదు. సంక్షేమానికి అగ్రప్రాధాన్యమిస్తూ, రైతు సంక్షేమానికి కట్టుబడుతూ, సకల వర్గాల అవసరాలనూ స్పృశిస్తూ రూ. 2,27,975 కోట్ల వ్యయంతో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తంగా రెవెన్యూ ఆదాయం రూ. 1,78,697 కోట్లు వస్తుందని, రెవెన్యూ వ్యయం రూ. 1,80,475.93 కోట్లు ఉండగలదని ఆయన అంచనా వేశారు. మే 30న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన విధంగానే మేనిఫెస్టోలో పొందుపరిచిన నవరత్నాల్లోని ప్రతి అంశానికీ ఈ వార్షికబడ్జెట్ ప్రాధాన్యమిచ్చింది. రూ. 28,866 కోట్లతో రూపొందించిన వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్‌ను రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రి బొత్స సత్యనారాయణ అసెంబ్లీ ముందు ఉంచారు. పదాడంబరం వెనకా, సాంకేతిక పదాల మాటునా దాక్కోవాలన్న ప్రయత్నం ఈ రెండు బడ్జెట్లలోనూ లేదు. ఏ ఏ అంశానికి ఎంతెంత మొత్తం కేటాయిస్తున్నారో స్పష్టంగా చెప్పారు. గోప్యతకు ఎక్కడా తావీయలేదు.

ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగం ప్రారంభంలో జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన విలువైన మాటను ఉటంకించారు.''ఈ దేశ నిర్మాణంలో తనకు కూడా ఒక పాత్ర ఉన్నదని ఈ దేశంలోని ప్రతి పేద వ్యక్తి అర్థం చేసుకోవాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తి నివసించగలిగేలా ఉండాలి'' అని ఆయన చేసిన ఉద్బోధను గుర్తుచేశారు. ఈ వార్షిక బడ్జెట్ ఆ ఉద్బోధను మార్గదర్శకంగా తీసుకున్నదని ఇందులోని ప్రతి పుటా చాటిచెబుతుంది. ఒకపక్క రైతాంగ సంక్షేమాన్ని, మరోపక్క సామాజిక సంక్షేమాన్ని కొనసాగిస్తూనే రాష్ట్రాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. విద్య, వైద్యం, మౌలిక రంగాలకు ఇతోధిక కేటాయింపులు చేశారు. రైతుల సంక్షేమానికి రూ. 21,161. 54కోట్లు కేటాయించడంతోపాటు వైఎస్సార్ రైతు భరోసా కింద రూ. 12,500 చొప్పున ఇచ్చే పెట్టుబడి సాయం కోసం రూ. 8,750 కోట్లు వెచ్చించదల్చుకున్నట్టు ప్రకటించారు. వైఎస్ఆర్ పంటల బీమా-వైఎస్ఆర్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు రూ. 1,163 కోట్లు కేటాయించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో అత్యవసరం. ఎందుకంటే అయిదేళ్ల చంద్రబాబు పాలన పర్యవసానంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. తీవ్రమైన కరువు ఒకవైపు, వరస తుఫాన్లు మరోవైపు రాష్ట్రాన్ని చిగురుటాకులా వణికిస్తే గత ప్రభుత్వం ఏ మాత్రం ఆదుకోలేదు. సరిగదా వారికి అందాల్సిన పెట్టుబడి రాయితీ, వడ్డీ మాఫీలకు కూడా ఎగనామం పెట్టింది. ఇన్నిటి పర్యవసానంగా అష్టకష్టాలూ పడుతున్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం నడుంకట్టింది. కనుకనే ఈ బడ్జెట్‌లో రూ. 3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ. 2,000 కోట్లతో ప్రకృతి వైపరీత్యాల నిధి ప్రతిపాదించారు. కౌలు రైతుల సంక్షేమానికి అవసరమైన చట్టబద్ధ చర్యలు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇంకా రైతులకు వడ్డీలేని రుణాలు, ఉచితంగా బోర్లు, ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ వగైరాలకు ప్రత్యేక కేటాయింపులు చేశారు. గోదాములు నిర్మించడానికి, రైతులు విషాదకర పరిస్థితుల్లో మరణించిన సందర్భాల్లో తగిన పరిహారం చెల్లించి ఆదుకోవడానికి నిధులు కేటాయించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూ. 13,139 కోట్లు కేటాయించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య లేమిటో, వాటిని నివారించేందుకు అనుసరించాల్సిన వ్యూహమేమిటో ఖరారు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన 'జగనన్న అమ్మ ఒడి' పథకం అత్యంత కీలకమైనది. రూ. 6,455 కోట్ల కేటాయింపుతో చేసిన ఈ ప్రతిపాదన వల్ల పిల్లలను పాఠశాలలకు పంపే 43లక్షలమంది తల్లులకు రూ. 15,000 చొప్పున అందుతుంది. నవరత్నాల్లో 'అమ్మ ఒడి'ని 1 నుంచి పదో తరగతి వరకూ చదివే పిల్లలకు వర్తింపజేస్తామని చెప్పగా, దాన్ని ఇంటర్మీడియెట్‌కు కూడా విస్తరించి చెప్పినవి మాత్రమే కాదు...చెప్పనివి కూడా చేస్తానని జగన్ చాటారు. అలాగే ఉన్నత చదువులు చదువుకునేవారి కోసం 'జగనన్న విద్యా దీవెన పథకం' ఏర్పాటుచేసి ఇందుకోసం రూ. 4,962.30 కోట్లు కేటాయించారు. మొత్తంగా విద్యారంగానికి 11,399.23 కోట్లు కేటాయించడం ఈ ప్రభుత్వం విద్యకిచ్చే ప్రాధాన్యతను తెలుపుతుంది. విద్యారంగానికి వెచ్చించే డబ్బు వృధాగా పోదు. అట్టడుగు వర్గాలవారు బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా ఎదిగితే వారి కుటుంబాలు మాత్రమేకాదు... మొత్తం సమాజమే ఉన్నత స్థితికి చేరుతుంది. కనుకనే ఈ కేటాయింపులు ఎంతో ముందుచూపుతో రూపొందించినవి. ఆరోగ్యానికి కూడా ఈ బడ్జెట్ ప్రాముఖ్యతనిచ్చింది. అందు కోసం రూ. 11,399 కోట్లు కేటాయించింది. అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రతిపాదనలు రూపొందించింది. 'మీరు చూచిన నిరుపేద, అత్యంత బలహీన వ్యక్తి ముఖాన్ని జ్ఞాపకం చేసుకుని మీరు చేపట్టబోయే చర్య అతనికి ఏ విధంగానైనా ఉపయోగపడుతుందా అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి...' అని మహాత్మా గాంధీ చెప్పిన మాటను బుగ్గన తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ బడ్జెట్ ఆద్యంతమూ ఆ మాటనే ప్రతిఫలించింది. పాలకులు మెదడుతో కాదు... హృదయంతో సమస్యను ఆకళింపు చేసుకుంటే ఎంతటి మెరుగైన ప్రతిపాదనలు ముందుకొస్తాయో చెప్పడానికి ఈ బడ్జెట్ ఉదాహరణ.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢమాసం, తిథి శు.ద్వాదశి రా.1.33 వరకు తదుపరి త్రయోదశి, నక్షత్రం అనూరాధ సా.6.30 వరకు తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం రా.12.07 నుంచి 1.44 వరకు దుర్ముహూర్తం ఉ.5.35 నుంచి 7.20 వరకు అమృతఘడియలు... ఉ.8.10 నుంచి 9.44 వరకు.

సూర్యోదయం : 5.36
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ఉ. 9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

ఆధునికీకరణే అసలైన రక్షణ

శేఖర్ గుప్తా

అతిశక్తిమంతుడైన ప్రధాని నరేంద్రమోదీ ఈ సారి రక్షణ రంగ కేటాయింపుల్లో నాటకీయ చర్యకు పూనుకుంటారని మన వ్యూహాత్మక నిపుణులు పెట్టుకున్న అంచనాలు ఘోరంగా తప్పాయి. మోదీ మిలటరీ దుస్తుల్లో ఫోజు ఇచ్చినంత మాత్రాన దేశాన్ని పాకిస్తాన్ లాగా దివాలా తీయించి ఐఎమ్ఎఫ్ వద్దకు పరుగుతీసేలా భారత్‌ను మార్చే తరహా యుద్ధవాది కాలేరు. జీడీపీ వృద్ధికి అనుగుణంగానే రక్షణ రంగానికి బడ్జెట్ కేటాయింపులు ఉంటాయన్నది విస్మరించకూడదు. గత యుద్ధాల్లో మాదిరిగా పాక్‌ని కఠినంగా శిక్షిద్దాం అనే తరహా దూకుడు ఆలోచనలు కట్టిపెట్టి రక్షణ రంగానికి కేటాయించిన తక్కువ మొత్తాన్ని మెరుగ్గా, ఉత్తమంగా ఎలా ఖర్చుపెట్టాలన్న అంశంపై ఆలోచించాలి. ఆధునికీకరణ, సంఖ్యాత్మకంగా కాకుండా గుణాత్మకంగా సైనికబలగాలను మెరుగైన శక్తిగా మలచడం ఇప్పటి అవసరం.

ఈ వారం ప్రధానంగా మూడు విషయాలు మనలో ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి. ఈ సారి కూడా రక్షణరంగానికి బడ్జెట్‌లో పెద్దగా అదనపు కేటాయింపులు లేకపోవడం పట్ల మన వ్యూహాత్మక నిపుణుల బృందం పెదవి విరుస్తోంది. రెండు. ప్రముఖ అమెరికన్ వ్యూహాత్మక అంశాల నిపుణుడు క్రిస్టీన్ ఫెయిర్ ది ప్రింట్ మేగజైన్‌కు చెందిన సృజన్ శుక్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన ప్రకటన. దాని ప్రకారం లష్కరే తోయిబా భారత్ వ్యతిరేక ఉగ్రవాద సంస్థలలో ఒకటిగా మాత్రమే ఉండటం లేదు. అది పాకిస్తాన్ సైన్యానికి చెందిన తక్కువ వ్యయంతో ప్రత్యేక సైనిక చర్యలు కొనసాగించే యూనిట్. ఇది భారత్ ఏమాత్రం తూగలేని అత్యంత అసమాన యుద్ధతంత్రాన్ని నడుపుతోంది. ఇలాంటి స్వల్ప స్థాయి యుద్ధతంత్రంలో పాకిస్తాన్‌ని భారత్ అసలు ఓడించలేదు.

మూడో అంశం. దివంగత ఎయిర్ కమోడోర్ జస్జిత్ సింగ్ రచించిన ఒక పుస్తకం కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. దీని ప్రకారం భారతీయ వాయుసేన తన వద్ద ఉన్న పాత ఫ్రెంచ్ మిరేజ్ విమానాలను పరీక్షించడానికి ఇజ్రాయిల్ ఇంజనీర్లకు అనుమతించింది. వీరు అధునాతన రష్యన్ ఆర్-73 ఎయిర్ టు ఎయిర్ క్షిపణులను మోసుకెళ్లేలా మన పాత మిరేజ్ యుద్ధవిమానాలను ఆధునికీకరిస్తారు. అయితే వారి ఒరిజనల్ క్షిపణి, మాత్రా-530డి ఉపయోగానికి పనికిరాకుండాపోయిన తరుణంలో ఈ ఒప్పందం కుదుర్చుకోవడం గమనార్హం. భారతీయ వాయుసేనకు సొంతమైన ఫ్రెంచ్ మిరేజ్‌లకు రష్యన్ క్షిపణులను ఇజ్రాయెల్ నిపుణులు అమర్చడం అనే అంశం రాజ్‌కపూర్ కళాఖండం శ్రీ 420 సినిమాలో పాటల రచయిత శైలేంద్ర రాసిన అద్భుతమైన పంక్తులను మరోసారి గుర్తుకు తెస్తోంది. మేరా జూతా హై జపానీ అనే ఆ పాట పల్లవికి అర్థం ఏమిటంటే.. ''నా చెప్పులు జపాన్‌వి, ట్రౌజర్లు బ్రిటిష్ తయారీ, నా టోపీ రష్యాది కావచ్చు, కానీ నా హృదయం మాత్రం ఇప్పటికీ భారతీయతతో కూడినది''. ఈ పంక్తులు 1955లో ఒక కొత్త రిపబ్లిక్‌కు ఉత్తేజం కలిగించేవే మరి. అయితే 65 సంవత్సరాల తర్వాత కూడా మన సాయుధ బలగాల పరిస్థితిని వర్ణించడానికి ఇప్పటికీ ఈ పాటే పాడుకోవలసిందేనా?

మొదటగా బడ్జెట్ వర్సెస్ జీడీపీ సమస్యను పరిశీలిద్దాం. ఈ సంవత్సరం రక్షణ రంగ బడ్జెట్‌ని పెన్షన్లతో కలిపి రూ. 4.31 లక్షల కోట్లుగా అంచనా వేశారు. అంటే ఇది స్థూల దేశీయోత్పత్తిలో సరిగ్గా 2 శాతానికి సమానం. దీంట్లో సైనికుల పెన్షన్లను మినహాయిస్తే, రక్షణ బడ్జెట్ రూ. 3.18లక్షల కోట్లు లేదా మన జీడీపీలో 1.5 శాతం మాత్రమే. ఇప్పుడు రెండు ముఖ్య ప్రశ్నలు తలెత్తుతాయి. రక్షణకు ఇంత తక్కువ మొత్తం కేటాయింపుతో భారత్ తన్ను తాను కాపాడుకోగలదా? ఇంతకు మించి అధికంగా రక్షణ రంగానికి కేటాయించడానికి భారత్‌కు శక్తిలేదా? తక్షణ స్పందన ఏమిటంటే ఒకటో ప్రశ్నకు లేదు అనీ, రెండో ప్రశ్నకు అవును అనే సమాధానం వస్తుంది. కొద్ది కాలం క్రితం వరకు నేను కూడా ఇలాగే భావించేవాడిని. కాని నా అభిప్రాయం తప్పు అనిపిస్తోంది.

వ్యూహాత్మక అంశాలపై చర్చలో, జీడీపీకి, జాతీయ బడ్జెట్‌కు మధ్య వ్యత్యాసాన్ని ఎన్నడూ చర్చించరు. బడ్జెట్ మాత్రమే ప్రభుత్వానికి చెందినదని, జీడీపీ ప్రభుత్వానిది కాదనిపించేలా చర్చలు సాగేవి. అందుకే జాతీయ బడ్జెట్‌లో కేటాయించే శాతానికి అనుగుణంగానే రక్షణ వ్యయాన్ని పరిశీలించేవారు. ఈరోజు రుణ చెల్లింపులకు కేటాయించే 23 శాతం తర్వాత, బడ్జెట్‌లో అతిపెద్ద భాగానికి 15.5 శాతం వెచ్చిస్తున్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాలు మొత్తంపై పెట్టే వ్యయం (15.1శాతం) కంటే ఇది ఎక్కువ. జీడీపీలో మరొక అర్ధ శాతం మొత్తాన్ని లేక మొత్తం బడ్జెట్‌లో 3.5 శాతం మొత్తాన్ని పారామిలిటరీ బలగాలపై వెచ్చిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఆర్థిక మంత్రి అయినా ఇంతకు మించి రక్షణ రంగానికి నిధులను మళ్లించగలరా? మా డేటా జర్నలిస్టు అభిషేక్ మిశ్రా 1986 నుంచి రక్షణ రంగ బడ్జెట్ ధోరణులను నాకు తెలియపర్చారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ భారీగా సైనిక విస్తరణ చేపట్టిన సంవత్సరాల్లో మాత్రమే మన రక్షణ బడ్జెట్ జీడీపీలో అత్యధికంగా 4 శాతానికి పెరిగింది. కాకతాళీయంగా ఫ్రెంచ్ మిరేజ్ యుద్ధవిమానాలు మనకు అందడం అప్పుడే మొదలయ్యాయి. అప్పటినుంచి బడ్జెట్లు జీడీపీలో సగటున 2.82 శాతం మేరకు నిలకడగా, స్థిరంగా పెరుగుతూ వచ్చాయి. 1991 ఆర్థిక సంస్కరణలతో జీడీపీ వృద్ధి కూడా ముందంజ వేసింది.

గత 20 ఏళ్లలో అంటే కార్గిల్ యుద్ధం నాటి నుంచి, బడ్జెట్ పెంపు సంవత్సరానికి సగటున 8.91శాతంగా నమోదవుతోంది. ఇప్పుడు మీరు గావుకేకలు వేయవచ్చు, నిందించవచ్చు కానీ నాటి నుంచి ఏ ప్రభుత్వం కూడా డబ్బును మరింతగా ముద్రించడం ద్వారా లేక పేదలకు అందిస్తున్న సబ్సిడీలలో (ఇవి బడ్జెట్‌లో 6.6 శాతం) లేక వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి రంగాలపై పెడుతున్న వ్యయంపై కోత విధించడం ద్వారా రక్షణరంగానికి చేస్తున్న వ్యయాన్ని బాధ్యతారహితంగా లేక రాజకీయ మూర్ఖత్వంతో పెంచిన పాపాన పోలేదు. కానీ అత్యంత శక్తిమంతుడైన ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ దఫా ఏదైనా నాటకీయ చర్యకు నడుం కడుతారని పెట్టుకున్న అంచనాలు తప్పాయి. మోదీ ఎవరి తరపునో మూర్ఖుడిగా తన్ను తాను ముద్రించుకునే తరహా వ్యక్తి కాదు. అలాగని ఎవరినీ లెక్కచేయని యుద్ధవాది అసలే కాదు. మిలటరీ దుస్తుల్లో వ్యూహాత్మక భంగిమ పెట్టినంతమాత్రాన మోదీ పాకిస్తాన్ లాగా దివాలా తీసి, అడుక్కోవడానికి ఐఎమ్ఎఫ్ వద్దకు పరుగుతీసేటటువంటి, జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిచ్చే దేశంగా మాత్రం భారత్‌ను మార్చలేరు.

అందుచేత భారతీయ వ్యూహాత్మక చర్చాక్రమం నేటి నూతన వాస్తవికతా స్థాయికి తగినట్లుగా తన వైఖరిని మార్చుకోవలసి ఉంది. ఏది మనకు తగినది అనే దానిగురించే ఆలోచించాలి. వృద్ధి అనేది జీడీపీకి అనుగుణంగానే పెరుగుతుంది. కాబట్టి 2024లో మన జీడీపీ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నట్లయితే, మన రక్షణ రంగ వ్యయం కూడా 2 శాతంకి మాత్రమే పెరుగుతుంది. కాబట్టి ఈ 2 శాతం మొత్తంతో ఎలాంటి రక్షణను, ఏ రకమైన రక్షణను కొనుగోలు చేయగలం అనే అంశం గురించే ఇప్పుడు మనం చర్చించాల్సి ఉంది. ప్రస్తుత సైనికబలగాల స్థాయిని చూస్తే భారతదేశం దీర్ఘకాలిక యుద్ధంలో (అంటే రెండు వారాలకు మించి సాగే యుద్ధం) పాకిస్తాన్‌తో పోలిస్తే చాలా బలంగా ఉంటున్నట్లు కనిపించవచ్చు. కానీ ఈరోజు ఇది సరిపోదు. పాక్‌తో గతంలో మనం చేసిన రెండు యుద్ధాలు కేవలం 22 రోజులు (1965లో), 13 రోజుల (1971) లోపే ముగిసిపోయాయి. కానీ ఇంత స్వల్పకాలిక యుద్ధతంత్రంలో నేడు పాకిస్తాన్‌ను భారత్ ఓడించలేదని క్రిస్టీన్ ఫెయిర్ సరిగ్గానే చెప్పారు. కాబట్టి మనం వేయాల్సిన ప్రశ్న మరింత సంక్లిష్టమైనది. పుల్వామా వంటి ఘటనల ద్వారా నయవంచనకు దిగుతున్న పాకిస్తాన్‌ను కఠినంగా శిక్షించడానికి భారత్ కీలక ప్రాంతాల్లో ఆధిక్యతను ఇప్పుడు చలాయించగలదా? అందులోనూ భారతీయ సైనికుల ప్రాణాలకు తక్కువ నష్టం వాటిల్లేలా (బాలాకోట్‌లోలాగా కాకుండా) సమర్థ యుద్ధతంత్రాన్ని భారత్ సాగించగలదా?

ఈ దశలో, మన సైనిక బలగాలు కానీ, వైమానిక బలగాలు కానీ, పాకిస్తాన్‌ని కఠినంగా శిక్షించేటంతటి శక్తిని కలిగిలేవు. మూడువారాల యుద్ధాన్ని మర్చిపోండి, కానీ సరిహద్దుల్లో ఆఫీసరేఖ వద్ద సైతం పాకిస్తాన్ మనకంటే మెరుగైన ఆయుధాలను, సుశిక్షుతులైన సైనికులను, స్నైపర్ రైఫిల్స్‌ని, దానికి తగిన మందుగుండు సామగ్రిని మోహరించి ఉంచింది. ప్రత్యేకించి యూపీఏ పదేళ్ల పాలనలో గుణాత్మకంగా పెరిగిన మన వైమానికి శక్తి స్థాయి ఏమిటో ఫిబ్రవరి 26-27 తేదీల్లో జరిగిన పరిణామాలు తేటతెల్లం చేసి మనకు ఆనందం కలిగించాయి. అయితే పాకిస్తాన్‌పై సంపూర్ణ ఆధిక్యత మన నావికా బలగానికే ఉంది. కానీ పాక్‌ని శిక్షించడానికి నావికా బలగాన్ని ఉపయోగించడం అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. పైగా మనం సాగించే జలయుద్ధం వల్ల తక్కిన ప్రపంచానికి రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులు కలగవచ్చు.

పైగా రూ. 4.31 లక్షల కోట్ల రక్షణ రంగ బడ్జెట్‌లో అధికభాగం పెన్షన్లకు (రూ. 1.12 లక్షల కోట్లు) పోగా త్రివిధ దళాల వేతనాలకు రూ. 1.08,468 లక్షల కోట్లు ఖర్చవుతోంది. ఇక ఫిక్స్‌డ్ ఖర్చులు, నిర్వహణ, వినియోగ వ్యయాలకు మరొక లక్ష కోట్లు ఖర్చవుతోంది. ఇక మిగిలిన కొన్ని వందల కోట్ల డబ్బుతో రక్షణ రంగంలో కొనుగోళ్లకు ఎంత ఖర్చు పెట్టగలరు? అందుకే మన సాయుధ బలగాలు ఆధునీకరణ మంత్రం జపిస్తూ ప్రాధేయపడుతున్నాయి. ఇక్కడ సైనిక స్థావరం కావాలి, ఇక్కడ క్షిపణి కేంద్రం ఏర్పర్చాలి. ఇక్కడ రాడార్ నెలకొల్పాలి. ఇవన్నీ అత్యవసరాలే. అయితే ఈ అన్ని యంత్రాల కంటే మనిషి అంటే సైనికులు చాలా ముఖ్యమైనవారు. అగ్రరాజ్యంగా ఎదగాలనుకుంటున్న దేశం మరింత సమర్థవంతంగా ఉండాలి. ఎక్కువ డబ్బును అది వెచ్చించలేకపోతే, కనీసం ఉత్తమంగా అయినా ఖర్చుపెట్టాలి. మీ ఖర్చు మొత్తం వేతనాలు, పెన్షన్లకే ముగిసిపోరాదు. మీ సైనికులకు మరిన్ని ఆయుధాలు కావాలి. కానీ ప్రస్తుత తరుణంలో ఇన్ని లక్షల మంది సైనికులను మనం భరించగలమా? మన బలగాలను సంఖ్యాత్మకంగా కాకుండా గుణాత్మకంగా మెరుగైన శక్తిగా మలచాల్సిన అవసరం ఉంది. భారత్‌కి ఇప్పుడు సూత్రబద్ధమైన మార్పు కావాలి. అంతేతప్ప మన వ్యూహాత్మక బృందాలు గత యుద్ధాలను మళ్లీ చేయాలనే తత్వానికి వెంటనే అడ్డుకట్టలేయాలి.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్-ఇన్-చీఫ్
Twitter@ShekarGupta

జాతిహితం

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

సక్సెస్

"ఐఐటీ విద్యార్థులకు కోచింగ్ ఇచ్చే ఆనంద్ కుమార్‌లాంటి విజయం సాధించిన ప్రతి వ్యక్తి వెనుకా ఎంతో బాధతో కూడిన స్ఫూర్తిదాయకమైన కథ ఉంటుంది. త్యాగంతో కూడిన ప్రతి కథా చివరికి విజయం సాధిస్తుంది. బాధను ఓర్చుకుని ముందుకు సాగితే కచ్చితంగా విజయం వరిస్తుంది. సూపర్-30 గొప్ప సినిమా. ఆనంద్ కుమార్‌కు వందనాలు. హృతిక్ రోషన్ అద్భుతంగా నటించాడు"

– నగ్మా, హీరోయిన్

అంచనా

"గోవాలోని బీజేపీకి చెందిన 27మంది ఎమ్మెల్యేల్లో 15మంది క్రైస్తవులు. నా అంచనా ప్రకారం మరో 6 నెలల్లో అంతర్గత కుమ్ములాటల్లో భాగంగా ప్రస్తుత సీఎం ప్రమోద్ సావంత్‌ను దించేస్తారు. కేంద్ర నాయకత్వం ఆశీస్సులతో గోవాకు తొలి క్రైస్తవ సీఎంని బీజేపీ ఎమ్మెల్యేలే ఎన్నుకుంటారు"

– షేఫాలి వైద్య, రచయిత్రి

ఫన్నీ

"అసెంబ్లీలో మాట్లాడని ఒకేఒక్క వ్యక్తి స్పీకరు మాత్రమే ననే ఫన్నీ విషయం ఇప్పుడే అర్థమైంది. మహా అయితే ఆయన మాట్లాడేవి రెండే మాటలు. 'కూర్చోండి', 'నిశ్శబ్దం' అంతే. అయితే, ఆయన చెయ్యి మాత్రం నిరంతరాయంగా గంట మోగిస్తూ మాట్లాడుతూనే ఉంటుంది"

– రామ్‌గోపాల్ వర్మ, దర్శకుడు

రక్షణ

"కర్ణాటక సంక్షోభానికి సంబంధించి మంత్రులు, ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించడం, లేదంటే వారిని అనర్హులుగా ప్రకటించడం మధ్య ఉన్న తేడాను ఒక్కరు కూడా స్పష్టంగా విశ్లేషించలేదు. ఒకవేళ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తే, వారు మళ్లీ ఎన్నికల్లో గెలిచేవరకు మంత్రులు కాలేరు. అలా కాకుండా వారి రాజీనామాలను ఆమోదిస్తే వాళ్లకు మళ్లీ మంత్రులయ్యే అవకాశం ఉంటుంది. నీతి ఏమిటంటే, ఫిరాయింపులను ప్రోత్సహించడానికి, మంత్రులను రక్షించడానికే ఈ యత్నాలన్నీ"

– కె.సి.సింగ్, మాజీ దౌత్యవేత్త

బీఫ్

"ఆవును చాలామంది పవిత్రంగా భావిస్తారు. చాలామంది హిందువులు బీఫ్ తినరు. కొంతమంది తింటారు. ఎవరైతే తినరో, వాళ్లు తినే వాళ్లని తినకూడదని శాసించకూడదు. తినేవాళ్లు అదేదో ఘనకార్యంలా ట్యాగ్‌లతో ప్రచారం చేయక్కర్లేదు" – రోహిణీ సింగ్, జర్నలిస్ట్

అనుసరించారా? వెంబడించారా?

శ్రీరమణ

పచ్చ తమ్ముళ్లకి అంతా కొత్తకొత్తగా ఉంది. తూర్పేదో, పడమరేదో ఒక సారి చూసి మరీ ఖరారు చేసుకోవలసి ఉంది. చంద్రబాబు గతంలో కూడా గడ్డుకాలం చూశారు. పదేళ్ల పాటు పార్టీని బతికించారు. కానీ ఇప్పుడు మళ్లీ ఇట్లాంటి దీనావస్థ టీడీపీకి వస్తుందని ఆయన ఊహించలేదు. ఆయన సహచరులైతే అస్సలు శంకించలేదు.

జనమంతా మన వెనకాలే ఉన్నారనుకున్నారు. కానీ జనం అనుసరిస్తున్నారా, వెంబడిస్తున్నారా తెలుసుకోలేక పోయారు. ప్రజలు చంద్రబాబు ఓటమి కోసం చాలా చిత్తశుద్ధితో కృషి చేశారు. ఒక గ్రామీణుడు, 'ఇన్ని సీట్లు కూడా రావల్సిన మాట కాదండీ. చంద్రబాబు ఎందుకు గెలిచాడో, ఎట్లా గెలిచాడో మాకు బొత్తిగా అర్థంకాని విషయం' అంటూ అసహనం వ్యక్తం చేశాడు. జనం కొన్నిసార్లు ఉత్తినే తీర్పు ఇచ్చి ఊరుకోరు. గుణపాఠం చెప్పి నిశ్శబ్దం వహిస్తారు. ఇప్పుడదే జరిగింది.

పాత అలవాటుగా ప్రతిపక్ష బెంచీల్లో కూచున్నా అధికార బెంచీలనుకుని టీడీపీలు సొంతడబ్బా కొట్టుకుంటున్నారు. ఇంకా గట్టిగా ఆరువారాలు కూడా కాలేదు కొత్త ప్రభుత్వం వచ్చి. అప్పుడే తెలుగుదేశీయులు అయిదేళ్లు ఎప్పుడైపోతాయని వేళ్లు మడిచి లెక్కలేసుకుంటున్నారు. ఓటర్లు విసిగి వేసారిపోయారని మాజీ ముఖ్యమంత్రి బాబు గ్రహించాలి. అసెంబ్లీని చూస్తుంటే టీడీపీ అసహనం ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. నెలరోజులు తిరక్కుండానే రైతులకు విత్తనాలేవి? పరిపాలనా దక్షత లేదంటూ కంఠశోష పడుతున్నారు. నాటిన విత్తుల్లో మొలకలేవి? వచ్చిన మొలకలు దుబ్బు కట్టలేదు. కట్టినా పూత రాలేదు. వచ్చినా పిందె దిగలేదు. ఇదే మా ప్రభుత్వంలో అయితే ఆదివారంనాడు అరటి మొలిచింది చందంగా ఏడో రోజుకి గెలలుకొట్టి పందారాలు చేసే వాళ్లమంటూ జబ్బలు చరుస్తున్న చిన్న ప్రత్యర్థి వర్గాన్ని చూస్తుంటే జాలేస్తోంది.

'శ్వేతపత్రం' నిబద్ధతకి దేశం హయాంలో నమ్మకం కోల్పోయింది. ఎన్నికల ముందు అస్త్రాలను సంధించినట్టు గుట్టలు గుట్టలుగా శ్వేతపత్రాస్త్రాలను తెలుగుదేశం జనంమీద కురిపించింది. అవన్నీ ఎండుటాకుల్లా నేలకి రాలాయ్ ఏ మాత్రం బరువు లేకుండా. చివర చివర్లో చంద్రబాబుకి వయసుమీద పడటంతోబాటు జగన్ అనుకూల పవనాలు ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు అదనంగా బిడ్డ బరువొకటి! వృద్ధ కంగారూలా లోకేశ్ బాబుని, ఆయన వదిలే అజ్ఞానపు బెలూన్లని మోయడం చంద్రబాబుకి తప్పనిసరి అయింది. దాంతో ఆయన ధోరణిలో మార్పు వచ్చింది. ఇందిరాగాంధీని కీర్తించడం, రాహుల్ గాంధీని, సోనియమ్మని నెత్తిన పెట్టుకోవడం లాంటి విపరీతాలు చుట్టుకున్నాయ్. మోదీ కుటుంబ విషయాల్లో తలపెట్టి, అసలే దెబ్బతిన్న బుర్రని మరింత చెడగొట్టుకున్నారు.

ఆ తరుణంలో జగన్‌మోహన్‌రెడ్డిని దూషించడానికి చంద్రబాబుకి తిట్లు కూడా కరువయ్యాయి. దాంతో పూర్తిగా దెబ్బతిన్నారు. ఇంకా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అపోజిషన్‌లో చేరిన చంద్రబాబు ముందు ప్రజల మనసుని అర్థం చేసుకోవాలి. సంయమనం పాటించాలి. వారి అనుచరులను కూడా క్రమమార్గంలో నడిపించాలి. ప్రభుత్వంలోకి వచ్చినవారు కూడా వారి శక్తి సామర్థ్యాల మేరకు ప్రజాహితం కోరి పనిచేస్తారు. అవినీత

రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నాయి. తర్వాత దాన్ని మరిచిపోతున్నాయి. ఇది అనైతికం. మన గౌరవ ముఖ్యమంత్రి తన ప్రారంభోత్సవ ప్రసంగంలోనే పార్టీ మేనిఫెస్టో అత్యంత పవిత్రమైన గ్రంథానికి సమానమని ప్రకటించి ఒక కొత్త ఒరవడికి నాంది పలికారు. మా మేనిఫెస్టో కేవలం ఒక ప్రకటన పత్రంగా ఉపయోగించడానికి ఉద్దేశించినది మాత్రమే కాదు.. ఇది ఈ ప్రభుత్వానికి నిర్వహణా నియమ సంపుటిగా ఉండటమే కాకుండా ఒక ప్రధాన నియమావళిగా ఉంటుంది.

-ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

రైతుకు పంట ప్రాణం.
పంటకు వాతావరణం ప్రాణం.
ఆ పంట రాకపోతే రైతు తట్టుకోలేడు.
వాతావరణం సరిగా లేకపోతే
పంట తట్టుకోలేదు.
అంటే పంటకు బీమా కావాలి.
బీమాతోనే రైతుకు ధీమా వస్తుంది.

రైతన్నకు నిండు భరోసా

అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి బొత్స సత్యనారాయణ

సాక్షి, అమరావతి: వ్యవసాయం, రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం తన తొలి వ్యవసాయ బడ్జెట్‌లో– నవ రత్నాలలో భాగంగా ప్రకటించిన 'వైఎస్సార్ రైతు భరోసా'కు పెద్దపీట వేసింది. శుక్రవారం శాసనసభలో వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టారు. 2019-20 సంవత్సరానికి వ్యవసాయం, అనుబంధ రంగాలకు మొత్తం రూ.28,866.23 కోట్లు ప్రతిపాదించగా, అందులో దాదాపు మూడో వంతు రూ.8,750 కోట్లను రైతుకు పెట్టుబడి సాయం కోసం కేటాయించారు. ఈ పథకంతో 15.37 లక్షల మంది కౌలు రైతులు సహా మొత్తం 70 లక్షల మంది అన్నదాతలు లబ్ధి పొందనున్నారు. రైతు బాంధవుడిగా ఖ్యాతిగాంచిన వైఎస్సార్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అంకితమవుతున్నట్టు బొత్స ప్రకటించారు.

జాతీయ ఆహార భద్రతా మిషన్‌కు రూ.141.26 కోట్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి ఏపీలోనే రూ.2,000 కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి, రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేలా జాతీయ ఆహార భద్రతా మిషన్‌కు బడ్జెట్‌లో రూ.141.26 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయం, మౌలిక వసతుల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.341 కోట్లు కేటాయించారు. రైతులకు రాయితీ విత్తనాల సరఫరాకు రూ.200 కోటు, భూసార, భూ విశ్లేషణ పరీక్షల కోసం రూ.30.43 కోట్లు, సూక్ష్మ ధాతు లోపమున్న పొలాలకు జింకు, జిప్సం, బోరాన్ వంటి పోషకాలను 100% రాయితీపై పంపిణీ చేసేందుకు మరో రూ.30.05 కోట్లు, యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి రూ.460.05 కోట్లు ప్రతిపాదించారు. వర్షాధారిత ప్రాంతాల్లో జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్‌ను అమలు చేస్తామని మంత్రి అన్నారు. ప్రకృతి సాగుకు 'పరంపరాగత కృషి వికాస్ యోజన' కింద రూ.91.31 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2019-20లో రైతుల సంక్షేమం, వ్యవసాయ విభాగం అభివృద్ధికి రెవెన్యూ పద్దు కింద రూ.12,280.14 కోట్లు, క్యాపిటల్ వ్యయ పద్దు కింద రూ.230.28 కోట్లు కేటాయించారు.

మూడు విశ్వవిద్యాలయాలకు...

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ఉన్న 3 విశ్వవిద్యాలయాలకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.630.60 కోట్లను ప్రతిపాదించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి నాబార్డ్-ఆర్ఐడీఎఫ్ నిధులు రూ.60 కోట్లతో కలిపి మొత్తం రూ.415 కోట్లు, ఉద్యాన వర్సిటీకి రూ.98.60 కోట్లు, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి రూ.117 కోట్లు ప్రతిపాదించారు.

వివిధ శాఖలకు కేటాయింపులు

వ్యవసాయంతో పాటు ఉద్యాన రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అధిక ఉత్పాదకత కలిగిన పసుపు వంగడాలను రైతులకు 50 శాతం రాయితీపై అందజేయనుంది. ఉద్యాన శాఖకు 2019-20లో రెవెన్యూ పద్దు కింద మొత్తం రూ.1,532 కోట్లను ప్రతిపాదించగా, అందులో బిందు, తుంపర సేద్య పరికరాల సరఫరాకు రూ.1,105.66 కోట్లు, పామాయిల్ రైతులకు ధరలో వ్యత్యాసం నివారించేందుకు అదనంగా రూ.80 కోట్లు ఉన్నాయి. పులివెందులలో అరటి పరిశోధనా కేంద్రం, అరటి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టు పరిశ్రమ పథకాల్లో ఎస్సీ, ఎస్టీలకు 90% రాయితీని ప్రకటించింది. బైవోల్టిన్ పట్టు ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు రైతులకు కేజీ పట్టుగూళ్లకు రూ.50, డీలర్లకు బైవోల్టిన్ పట్టుదారం ఉత్పత్తిపై కేజీకి రూ.130 ప్రోత్సాహకం ఇవ్వనుంది. పట్టు పరిశ్రమ శాఖకు రెవెన్యూ పద్దు కింద రూ.158.46 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.1,240.93 కోట్లు, మత్స్యశాఖకు రూ.550.86 కోట్లు, మార్కెటింగ్ శాఖకు రూ.3,214.34 కోట్లు, సహకార రంగానికి రూ.234.64 కోట్లు, ఉచిత విద్యుత్ సరఫరాకు రూ.4,525 కోట్లు, ఆక్వా రంగంలో విద్యుత్ చార్జీల రాయితీకి రూ.475 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగాలు ఉపాధి హామీ పథకంతో అనుసంధానానికి రూ.3,626 కోట్లు ప్రతిపాదించారు. 2019-20లో సుమారు 50,000 సోలార్ పంపు సెట్ల ఏర్పాటుకు ప్రణాళిక ఖరారు చేసినట్టు బొత్స తెలిపారు.

వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్ (రూ. కోట్లలో)
28,866.23

పెట్టుబడి సాయం
8,750 కోట్లు

వ్యవసాయం
12,510.42 కోట్లు

ఉద్యాన శాఖ
1,532 కోట్లు

ఉచిత విద్యుత్
4,525 కోట్లు

మార్కెటింగ్
3214.34 కోట్లు

వ్యవసాయ బడ్జెట్‌లో కీలకాంశాలు..

- రైతులందరికీ వడ్డీ లేని రుణాలు
- ధరల స్థిరీకరణ నిధి రూ. 3,000 కోట్లు
- ప్రకృతి విపత్తుల నిధి రూ. 2,000 కోట్లు
- రైతులు మరణిస్తే రూ. 7 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- రైతు సమస్యల పరిష్కార వేదికగా అగ్రీ మిషన్
- పట్టు పరిశ్రమ శాఖ రూ.158.46 కోట్లు
- పశు సంవర్ధక శాఖ 1240.93 కోట్లు
- పౌల్ట్రీ రైతుల రుణాలపై వడ్డీ రాయితీ
- మత్స్య శాఖ రూ.550.86 కోట్లు
- సహకార రంగం రూ.234.64 కోట్లు
- ఆక్వా రంగంలో విద్యుత్ చార్జీల రాయితీ రూ.475 కోట్లు
- ఉపాధి హామీతో వ్యవసాయ, అనుబంధ రంగాలు అనుసంధానానికి రూ.3626 కోట్లు
- వైఎస్సార్ - పీఎం ఫసల్ బీమా యోజన రూ.1,163 కోట్లు
- వ్యవసాయ యాంత్రీకరణ రూ.460.05 కోట్లు
- వడ్డీ లేని రుణాలు రూ.100 కోట్లు
- వైఎస్సార్ రైతు బీమా రూ.100 కోట్లు
- రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.341 కోట్లు
- రాయితీ విత్తనాల సరఫరాకు రూ.200 కోట్లు
- రాష్ట్రంలో ఏర్పాటయ్యే కేంద్ర పరిశోధనా సంస్థలకు చేయూత
- పులివెందులలో అరటి పరిశోధన, ప్రాసెసింగ్ యూనిట్
- సహకార డెయిరీకి పాలు పోస్తే లీటర్‌కు రూ.4 బోనస్
- పశువులు చనిపోతే పరిహారం
- పశువుల మందుల సరఫరాకు రూ.75.35 కోట్లు
- వైఎస్సార్ రైతు భరోసా కింద ఉచిత బోర్లు రూ. 200 కోట్లు
- వేర్‌హౌసింగ్ మౌలిక వసతుల నిధి రూ. 200 కోట్లు
- వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ రూ. 109 కోట్లు
- రైతులకు ఎక్స్‌గ్రేషియో రూ. 100 కోట్లు
- సహకార రంగంలో డెయిరీ పటిష్టత రూ. 100 కోట్లు
- పశుగ్రాసం, దాణా రూ. 100 కోట్లు
- గోదాముల నిర్మాణం రూ. 37.54 కోట్లు
- చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు సాయం రూ. 100 కోట్లు
- చేపల వేట విరామ సమయంలో ఇచ్చే సాయం రూ.10 వేలు
- జాలర్లకు ఇచ్చే ఆయిల్ సబ్సిడీ లీటర్‌కు రూ.12.96కు పెంపు
- ప్రమాదవశాత్తూ మత్స్యకారులు మరణిస్తే ఇచ్చే పరిహారం రూ.10 లక్షలకు పెంపు
- మత్స్యకారుల బోట్లకు డీజిల్ సబ్సిడీ రూ.100 కోట్లు
- మత్స్య సంపద అభివృద్ధికి రూ.60 కోట్లు
- ఎస్సీ మత్స్యకారుల సంక్షేమం, సహాయం రూ.50 కోట్లు
- ఫిషింగ్ హార్బర్లు, ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి రూ.100 కోట్లు

అన్నదాతలకు ధీమా

చేతల ప్రభుత్వమని నిరూపించిన సీఎం వైఎస్ జగన్

వ్యవసాయ బడ్జెట్‌లో పెట్టుబడి సాయానికి కేటాయింపులే ఇందుకు సాక్ష్యం

గత ఏడాది బడ్జెట్ కన్నా రూ.9,796 కోట్లు అధికం

సాక్షి, అమరావతి: రుణమాఫీ మాదిరి మోసం లేదు.. 'అన్నదాతా సుఖీభవ' పథకంలా ఓట్ల కనికట్టు లేదు. లెక్కకు మిక్కిలి హామీలిచ్చి అమలు చేయలేక చతికిలబడిన దుస్థితి లేదు. ఉన్నది ఉన్నట్టు.. ఉండదు కనికట్టు అన్నట్టుగా సాగింది 2019-20 రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్. 'నేను విన్నాను. నేను ఉన్నాను' అని సీఎం వైఎస్ జగన్ పలికిన మాటలు వ్యవసాయ బడ్జెట్‌లో ప్రతిబింబించాయి. నిజానికి మొదట్లో ప్రకటించిన విధంగా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద ఏటా రూ.12,500 చొప్పున నాలుగేళ్ల పాటు రూ.50 వేల పెట్టుబడి సాయం అందించే కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి ప్రారంభించాల్సి ఉంది. కానీ.. రైతుల కష్టాలను స్వయంగా చూసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వచ్చే అక్టోబర్‌లో ప్రారంభమయ్యే రబీ నుంచే ఇస్తానని ప్రకటించారు. దానికి అనుగుణంగా ఈ బడ్జెట్‌లోనే రూ.8,750 కోట్లను కేటాయించారు. దీనివల్ల సుమారు 64.07 లక్షల మంది రైతులకు మేలు కలుగుతుంది.

గత ఏడాది కన్నా రూ.9,796 కోట్లు ఎక్కువ

'వ్యవసాయం దండగ.. టూరిజమే పండగ' అని చెప్పే చంద్రబాబు గత ఏడాది (2018-19) బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులు 19,070 కోట్లు. ఈ మొత్తంలో నాలుగైదు విడతల రుణమాఫీకి నయాపైసా కేటాయించకపోవడం రైతులపై గత ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధకు నిదర్శనం. దీనికి భిన్నంగా 2019-20 వ్యవసాయ బడ్జెట్‌లో వైఎస్సార్ రైతు భరోసా కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏకంగా రూ.8,750 కోట్లు ప్రతిపాదించారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన రైతు రథం పథకం (ట్రాక్టర్ల కొనుగోలు పథకం) ఎంతగా దుర్వినియోగమైందో అందరికీ తెలిసిందే. అందుకే ప్రస్తుత ప్రభుత్వం యాంత్రీకరణకు పెద్ద పీట వేస్తూనే కస్టమ్ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు గ్రూపులకు పరికరాలను అందజేయాలని నిర్ణయించింది.

పైసా ఖర్చు లేకుండా రైతులకు బీమా పరిహారం

పంటల బీమాలో ప్రధానమంత్రి పంటల బీమా పథకం ఓ మైలురాయి కాగా.. ఈ పథకం కింద రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని వైఎస్ జగన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేయడం బహుశా దేశంలోనే మొదటిసారి. 'మా మాని ఫెస్టోనే ఒక భగవద్గీత.. ఒక బైబిల్.. ఒక ఖురాన్'గా భావించామనే దానికి వాస్తవ రూపమే ఈ పథకానికి రూ.1,163 కోట్ల కేటాయింపు. మరోపక్క, రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలన్నీ రాష్ట్రంలోని 15.37 లక్షల మంది కౌలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడం గమనార్హం. రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని గత ముఖ్యమంత్రి మాట తప్పగా.. ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ రూ.3 వేల కోట్లతో నిధిని ఏర్పాటు చేశారు. దేశంలోనే మొదటిసారిగా రూ.2 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధిని ఏర్పాటు చేశారు.

కల్తీ విత్తనాల కట్టడికి చర్యలు

గత ప్రభుత్వ హయాంలో కల్తీ విత్తనాలతో అనేక మంది మిర్చి రైతులు రూ.లక్షల్లో నష్టపోయారు. తన ప్రభుత్వంలో ఆ మాటే వినబడకూడదన్న వైఎస్ జగన్ సంకల్పాన్ని సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో సమగ్ర పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనపై రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న ఐదేళ్ల కాలంలో వ్యవసాయంపై రూ.81,554 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఈ ఒక్క ఏడాదిలోనే రూ.28,866.23 కోట్లు ప్రతిపాదించారు. 2014-15లో రూ.13,110.39 కోట్లుగా వ్యవసాయ బడ్జెట్‌ను ప్రకటిస్తే అందులో అచ్చంగా వ్యవసాయానికి మిగిలింది రూ.4 వేల కోట్లకు మించకపోవడం గమనార్హం. ఇక, 2015-16లో రూ.14,184 కోట్లను ప్రకటించినా అందులో రూ.5 వేల కోట్లు రుణమాఫీకి సర్దుబాటు చేసి సాగుకు నామమాత్రపు నిధులే మిగిల్చారు. 2016-17లో రూ.16,251 కోట్లు, 2017-18లో రూ.18,214 కోట్లు, 2018-19లో రూ.19,070.36 కోట్లను చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించినా ఇవేవీ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి దిశగా నడపలేకపోయాయి. చివరకు దురదృష్టవశాత్తు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ప్రకటించిన రూ.5 లక్షల సాయాన్ని కూడా ఇవ్వలేదు. ఇటువంటి దుర్భర పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొని ఉంటే వ్యవసాయ రంగం రాష్ట్రంలో 11 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకోవడం చంద్రబాబు ప్రభుత్వానికే చెల్లింది.

పన్ను, పన్నేతర ఆదాయం

రంగాల వారీగా రెవెన్యూ ఆదాయాలు (రూ.కోట్లలో)

కేంద్ర పన్నుల్లో వాటా 34,833.18	ఆదాయం, ఖర్చులపై వచ్చే పన్నులు 495	భూమి శిస్తు 300
స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఫీజులు 6,600	స్థిరాస్తులపై వచ్చే పన్నులు (భూమి మినహా) 320	రాష్ట్ర ఎక్సైజ్ పన్నులు 8,518

అమ్మకాలు, వాణిజ్యంపై	55,000
వాహనాలపై వచ్చే పన్నులు	4,000
సరకు, ప్రయాణికుల రవాణా	5
విద్యుత్ సుంకాలపై పన్నులు	100
ఇతర పన్నులు, సుంకాలు	100

పన్నేతర ఆదాయాలు

వడ్డీలు, డివిడెండ్లు	155
సాధారణ సేవల ఆదాయం	940.35
సామాజిక సేవల ఆదాయం	626.85
ఆర్థిక సేవల ఆదాయం	5,632.90
గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌లు, వాటాలు	61,071.13

మొత్తం ఆదాయం 1,78,697.41



వడ్డీ లేని రుణాలపై బుగ్గన వివరణ

సాక్షి, అమరావతి: రైతులకు తమ ప్రభుత్వం వైఎస్సార్ వడ్డీ లేని రుణాలు పథకాన్ని ప్రకటించిందని ఆర్థిక మంత్రి బుగ్గన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 100 కోట్లు కేటాయించగా.. ప్రతిపక్ష పార్టీ లేవనెత్తిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 2019-20లో మనం ప్రస్తుతం జూలై రెండో వారంలో ఉన్నామని, ఇటీవలే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ భేటీలో రూ. 87 వేల కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు వచ్చే ఏడాది నుంచి అంటే ఏప్రిల్ 1, 2020తో ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి సున్నా వడ్డీ రుణాలకు కేటాయింపులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అందుకే ఈ బడ్జెట్‌లో రూ. 100 కోట్లే ఇచ్చినట్లు వివరించారు. వచ్చే ఏడాది నాటికి వడ్డీలేని రుణాలకు భారీగా కేటాయింపులు పెరగబోతున్న విషయాన్ని మీడియా మిత్రులు ప్రజలకు తెలియజేయాల్సిందిగా బుగ్గన కోరారు.

సామాజిక ఆర్థిక సర్వే 2018 2019

రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గడంతోపాటు పంటల దిగుబడి తగ్గిపోతోంది. 2017-18లో 42.06 లక్షల హెక్టార్లలో ఆహార ధాన్యాలను సాగు చేయగా 2018-19లో సాగు విస్తీర్ణం 4.27 శాతం తగ్గి 40.26 లక్షల హెక్టార్లకు పడిపోయింది. 2017-18లో 167.22 లక్షల టన్నులుగా ఉన్న దిగుబడి ఏకంగా 9.63 శాతం తగ్గి 2018-19లో 151.12 లక్షల టన్నులకు తగ్గిపోయింది. ధాన్యం దిగుబడి 126.91 లక్షల టన్నుల నుంచి 123.70 లక్షల టన్నులకు, మొక్కజొన్న 23.26 లక్షల టన్నుల నుంచి 15.65 లక్షల టన్నులకు, పప్పు ధాన్యాల దిగుబడి 12.19 లక్షల టన్నుల నుంచి 7.52 లక్షలకు టన్నులకు పడిపోయింది.

తగ్గుతున్న సాగు

పెరుగుతున్న చిన్న కమతాలు

రాష్ట్రంలో పెద్ద కమతాల సంఖ్య తగ్గిపోయి చిన్న కమతాల సంఖ్య పెరుగుతోంది. 2010-11లో 76.21 లక్షలుగా ఉన్న రైతు కుటుంబాలు 2015-16 నాటికి 85.24 లక్షలకు పెరిగాయి. అయితే రైతుల సగటు భూమి విస్తీర్ణం 1.06 హెక్టార్ల నుంచి 0.94 హెక్టార్లకు పడిపోయింది. 2010-11లో 49.84 లక్షలుగా ఉన్న సన్నకారు రైతుల సంఖ్య 2015-16లో 59.04 లక్షలకు, చిన్నకారు రైతుల సంఖ్య 15.91 లక్షల నుంచి 16.46 లక్షలకు చేరింది. ఎగువ మధ్య తరగతి, మధ్య తరగతి, పెద్ద రైతుల సంఖ్య తగ్గుతూ ఉంది. రాష్ట్రంలో అత్యధికంగా అనంతపురం, కర్నూలు, వైఎస్సార్, ప్రకాశం జిల్లాల్లో వరుసగా సగటున ఒక్కో రైతు 1.63, 1.42, 1.15, 1.16 హెక్టార్ల భూమిని కలిగి ఉన్నారు. అత్యల్పంగా శ్రీకాకుళంలో 0.51, తూర్పు గోదావరిలో 0.62, విజయనగరంలో 0.67 హెక్టార్లను కలిగి ఉన్నారు.

గ్రామ సచివాలయాలు, వలంటీర్ల కోసం రూ.1,420 కోట్లు

గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. ప్రస్తుతం వీరి నియామకానికి అన్ని మండల కేంద్రాల్లో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. వచ్చే 8 నెలల కాలానికి వీరి జీతభత్యాల కోసం ప్రభుత్వం రూ.720 కోట్లు కేటాయించింది. అక్టోబరు 2వ తేదీ నుంచి అమలు చేయబోయే గ్రామ సచివాలయాల వ్యవస్థలో కొత్తగా నియమించే ఉద్యోగుల కోసం రూ.600 కోట్లు, గ్రామ సచివాలయాలకు మౌలిక వసతుల కల్పనకు మరో రూ.100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

సంక్షేమ సంబరం

- ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు
- బీసీ సంక్షేమానికి గతేడాది కంటే రూ.17.03 శాతం అధికం
- మైనార్టీల సంక్షేమానికి గతేడాది కంటే రెట్టింపు
- ఫీజురీయింబర్స్‌మెంట్‌కూ భారీగా నిధులు

సాక్షి, అమరావతి

సంక్షేమ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి 2019-20 సంవత్సరానికి బడ్జెట్‌లో ఏకంగా రూ.7,268.83 కోట్లు కేటాయించింది. 2018-19లో ఈ మొత్తం రూ.6,210.63 కోట్లు మాత్రమే. గతేడాదితో పోలిస్తే 17.03 శాతం ఎక్కువగా పెరుగుదల ఉండటం గమనార్హం. నాయీబ్రాహ్మణులు, రజకులకు ఏటా రూ.10 వేల ఆదాయ మద్దతు అందించనున్నారు. దీనికి రూ.200 కోట్ల వరకు వ్యయమవుతుంది. 23 వేల మంది నాయీబ్రాహ్మణులు, 1.92 లక్షల మంది రజకులు దీనివల్ల ప్రయోజనం పొందుతారు. అదేవిధంగా ఏటా రూ.100 కోట్ల కేటాయింపుతో దర్జీలకు రూ.10 వేల ఆదాయ మద్దతును అందించాలని ప్రతిపాదించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 139 ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయనుంది. వీటి ద్వారా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి సహాయం చేస్తారు. అదేవిధంగా వైఎస్సార్ చేయూత పథకాన్ని కార్పొరేషన్‌ల ద్వారా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కార్మిక సంక్షేమ శాఖకు గతేడాదితో పోలిస్తే 20.10 శాతం అధికంగా బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు కేటాయించింది. మైనార్టీల సంక్షేమానికి సంబంధించి అన్ని పథకాలకు 2018-19లో రూ.1,101.90 కోట్లు కేటాయించగా దాదాపు రెట్టింపు మొత్తంతో ఈ ఏడాది రూ.2,106 కోట్లు కేటాయించారు. వైఎస్సార్ పెళ్లి కానుక కింద బీసీ వధువులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం కింద 2019-20లో 75 వేల మందికి ప్రయోజనం కలుగుతుంది. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికల ద్వారా దళితుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. మాల, మాదిగ, రెల్లి, ఇతర కమ్యూనిటీల కోసం కొత్తగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కింద వారి సంక్షేమం, అభివృద్ధికి రూ.15,000.85 కోట్లు, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక కింద గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి 4,988.52 కోట్లు కేటాయించారు. ప్రజాసంకల్ప యాత్రలో అందిన వినతుల మేరకు 15.62 లక్షల ఎస్సీ కుటుంబాలకు రూ.348.65 కోట్లు, 4.78 లక్షల ఎస్టీ కుటుంబాలకు రూ.81.70 కోట్లు ప్రత్యేకంగా కేటాయించింది. ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత్ విద్యుత్‌ను అందిస్తారు. ఎస్టీల ఉన్నత విద్య కోసం డాక్టర్ వైఎస్సార్ గిరిజన విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ.50 కోట్లు ప్రతిపాదించారు. 2019-20లో 28,568 మంది ఎస్సీ వధువులు, 4,290 మంది ఎస్టీ వధువులు, 20 వేల మంది మైనార్టీ వధువులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున వైఎస్సార్ కల్యాణ కానుకను అందిస్తారు. మైనార్టీల సంక్షేమానికి రూ.2,106 కోట్లు కేటాయించారు. ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాన్ని వరుసగా నెలకు రూ.10 వేలు, రూ.5,000, పాస్టర్లకు నెలకు రూ.5 వేల వేతనం ఇవ్వాలని ప్రతిపాదించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాల అభ్యున్నతి కోసం దేవాలయ ట్రస్ట్ బోర్డులు, మార్కెట్ యార్డు కమిటీలు, కార్పొరేషన్‌లు మొదలగు నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేందుకు బిల్లు తీసుకురానున్నారు. కాపుల సంక్షేమానికి రూ.2,000 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, ఈబీసీ, దివ్యాంగుల ఫీజురీయింబర్స్‌మెంట్, మెయింటెనెన్స్ చార్జీలకు ప్రభుత్వం రూ.4,962.30 కోట్లు కేటాయించింది.

విభాగాలవారీగా బడ్జెట్ కేటాయింపులు (రూ.కోట్లలో)..

బీసీ సంక్షేమం	7,268.83
సాంఘిక సంక్షేమం	5,919.07
గిరిజన సంక్షేమం	2,153.67
మైనార్టీ సంక్షేమం	2,106
మహిళ, శిశు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం	2,689.36
నైపుణ్య శిక్షణ, అభివృద్ధి కార్పొరేషన్	363.42
కార్మిక సంక్షేమం, ఉపాధి శిక్షణ శాఖ	978.58
వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికకు	15,061.64
అన్ని వర్గాలకు ఫీజురీయింబర్స్‌మెంట్, మెయింటెనెన్స్ చార్జీలకు	4,962.30

ఎస్సీ సబ్ ప్లాన్‌కు రూ.15,000.85 కోట్లు

సాక్షి, అమరావతి: ఎస్సీ సంక్షేమం కోసం ప్రభుత్వం ముందడుగు వేసింది. 2019-20 సంవత్సరానికి ఎస్సీ సబ్ ప్లాన్‌కు బడ్జెట్‌లో రూ.15,000.85 కోట్లు కేటాయించింది. గతేడాది టీడీపీ ప్రభుత్వం కేవలం రూ.8,888.43 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం గమనార్హం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.3,772.75 కోట్లు అదనంగా కేటాయించి ఎస్సీ సంక్షేమం పట్ల ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. ఈ నిధులతో ప్రధానంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తారు. రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. సబ్ ప్లాన్ నిధుల ద్వారా ఎస్సీల జీవనోపాధుల మెరుగుదలకు కృషి చేస్తారు.

సాంఘిక సంక్షేమానికి రూ.5,919.07 కోట్లు

సాక్షి, అమరావతి: గతేడాదితో పోలిస్తే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. 2019-20కి బడ్జెట్‌లో ఏకంగా రూ.5,919.07 కోట్లు కేటాయించింది. రాష్ట్రం లోని 188 గురుకుల విద్యా సంస్థలకు రూ.789.34 కోట్లు కేటాయించారు. షెడ్యూల్డ్ కులాల ఆర్థిక మద్దతు పథకాలకు రూ.901 కోట్లను సబ్సిడీగా కేటాయించారు. వైఎస్సార్ కల్యాణ కానుకకు రూ.200 కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కానుక కింద డప్పు కళాకారులకు రూ.188 కోట్లు, చెప్పులు కుట్టే వృత్తి కళాకారులకు రూ.112 కోట్లు కేటాయించారు. వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి రూ.20 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.350.27 కోట్లు, ప్రభుత్వ హాస్టళ్లకు రూ.475.78 కోట్ల కేటాయింపులు చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు సబ్సిడీ కోసం రూ.50 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ.382.23 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద స్కాలర్‌షిప్‌లకు రూ.416.43 కోట్లు, ఎస్సీ గృహాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ.348.65 కోట్లు వంటి వివిధ పథకాలకు భారీగా నిధులు కేటాయించారు.

మైనార్టీల సంక్షేమానికి భరోసా

సాక్షి, అమరావతి: మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో 2019-20 ఏడాదికి రూ.948.72 కోట్లు కేటాయించారు. ఇమామ్‌లకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం, మౌజన్లకు రూ.5 వేలు, పాస్టర్లకు రూ.5 వేలు గౌరవ వేతనం ఇచ్చేందుకు నిధులు కేటాయించారు. మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో చేర్చిన మొత్తం పథకాలకు గాను రూ.2,106 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్టేట్ క్రిస్టియన్ కార్పొరేషన్‌కు 30 కోట్లు, ఉర్దూఘర్, షాదీఖానాల నిర్మాణాలకు రూ.20 కోట్లు, ఏపీ హజ్ కమిటీకి రూ.14.22 కోట్లు, మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.15 కోట్లు, జగనన్న విద్యా దీవెన (ఎంటీఎఫ్)కు 150 కోట్లు, జగనన్న విద్యా దీవెన (ఆర్టీఎఫ్)కు 220.05 కోట్లు వంటి వివిధ పథకాలకు భారీగా నిధులు కేటాయించారు.

గిరిజన సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

- విద్యాభివృద్ధికి పెద్దపీట
- వైఎస్సార్ గిరిపుత్రిక కల్యాణ పథకానికి రూ.45 కోట్లు
- జగనన్న విద్యాదీవెన పథకానికి రూ.200.25 కోట్లు

సాక్షి, అమరావతి: గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం 2019-20 బడ్జెట్‌లో రూ.2,153.67 కోట్లు కేటాయించింది. గతేడాది టీడీపీ ప్రభుత్వం రూ.1,018.66 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం గమనార్హం. ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.161.77 కోట్లు, విద్యకు రూ.640.62 కోట్లు, జగనన్న విద్యా దీవెన కింద మెయిన్‌టెనెన్స్ ఫీజు (ఎంటీఎఫ్)కు రూ.84.65 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కిం ద రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు (ఆర్టీఎఫ్)కు రూ.115.60 కోట్లు, కులాంతర వివాహాల ప్రోత్సాహక పథకానికి రూ.5 కోట్లు, ఉచిత గృహ విద్యుత్‌కు రూ.81.70 కోట్లు, కాఫీ తోటల అభివృద్ధికి రూ.34.46 కోట్లు, గిరిజన సామాజిక ఆరోగ్య కార్యక్రమానికి రూ.14 కోట్లు, సాంస్కృతిక పరిశోధన సంస్థకు రూ.10 కోట్లు, అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కోసం రూ.22 కోట్లు, భూమి కొనుగోలు పథకానికి రూ.5 కోట్లు, వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి రూ.5 కోట్లు, వైఎస్సార్ గిరిపుత్రిక కల్యాణ పథకానికి రూ.45 కోట్లు, ఫుడ్‌బాస్కెట్ పథకానికి రూ.10 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రచారానికి రూ.5 కోట్లు, గిరిజన విద్యా సంస్థల్లో, హాస్టళ్లలో విద్యుత్ మరమ్మతుల కోసం రూ.20 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు.

ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.4,988.52 కోట్లు

ఈ ఆర్థిక సంవత్సరం ఎస్టీ ఉప ప్రణాళికకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.4,988.52 కోట్లు కేటాయించింది. గతేడాది టీడీపీ ప్రభుత్వం బడ్జెట్‌లో 4,176.60 కోట్లు కేటాయించి రూ.2,877.57 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఎస్టీ ఉప ప్రణాళిక నిధులతో గిరిజన గూడేలను అభివృద్ధి వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏజెన్సీ ప్రాంతాలు, ఐటీడీఏ ఏరియాల్లో ఉన్న సమస్యలను ఉప ప్రణాళిక నిధులతో పరిష్కరించాలని, గిరిజనుల జీవితాలను బాగు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్యం పరిస్థితి దారుణంగా ఉన్నందున ఈ నిధులను వాటికి ఖర్చు పెట్టనుంది. గిరిజన మహిళలు, పిల్లల జీవనోపాధులకు, వారిలోపౌష్టికాహార లోపాన్ని సరిచేసేందుకు కూడా ఈ నిధులను ఖర్చు చేయనుంది.

బీసీ సంక్షేమానికి రూ.7,268.83 కోట్లు

సాక్షి, అమరావతి: బీసీల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.7,268.83 కోట్లు కేటాయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్త కార్పొరేషన్‌ల ఏర్పాటు, సంక్షేమ పథకాల కోసం భారీగా నిధులు కేటాయించారు. ప్రతి చేనేత కుటుంబానికి రూ.24 వేలు సమకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరికరాలు ఆధునికీకరించుకోవడానికి ఈ మొత్తం ఉపకరిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. చేనేతలు గౌరవప్రదమైన ఆదాయం ఆర్జించడానికి మార్కెటింగ్ సహాయం అందించడంతోపాటు ఇతర సబ్సిడీలను కూడా ప్రభుత్వం ఇస్తుందని తెలిపింది. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం.. 139 కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తారు. ఆదరణ పథకం కింద రూ.249.97 కోట్లు, బీసీ స్టడీ సర్కిళ్లకు రూ.10 కోట్లు, బీసీ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యాభ్యాసానికి రూ.218.18 కోట్లు, బీసీ కాలేజీల హాస్టళ్ల నిర్వహణకు రూ.129.74 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.60 కోట్లు, బీసీ కార్పొరేషన్‌కు రూ.360 కోట్లు కేటాయించారు.

కేటాయింపులు-ఖర్చు (రూ. కోట్లలో)

సంవత్సరం	కేటాయింపులు	ఖర్చు
2014-15	3,129.00	3,122.00
2015-16	3,231.00	2,720.00
2016-17	4,430.00	3,045.00
2017-18	5,013.50	4,783.22
2018-19	6,210.63	2,811.57
2019-20	7,268.83	---

విద్యా రంగానికి కేటాయింపులు ఇలా..

జగనన్న అమ్మ ఒడి	6,455.80
పాఠశాలల్లో మౌలిక వసతులు	1,500.00
మధ్యాహ్న భోజనం	1,077.00
వైఎస్సార్ స్కూల్స్ నిర్వహణ	160.00
కేంద్రీకృత వంటశాలలు-అక్షయపాత్ర ఫౌండేషన్	100.00

ఎన్ని నీళ్లున్నా ఏం లాభం?.. ఎవరూ సముద్రాన్ని ఇష్టపడరు. కాసిన్ని చినుకులు చిలకరించినా సరే మేఘాన్ని కోరుకుంటారు.

పెన్షన్లకు కేటాయింపులు..

పథకం	కేటాయింపులు (రూ.కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక - వృద్ధులు, వితంతువులు	12,801.04
వైఎస్సార్ పెన్షన్ కానుక - దివ్యాంగులు	2,133.62
వైఎస్సార్ పెన్షన్ కానుక - ఒంటరి మహిళలు	300.00
వైఎస్సార్ పెన్షన్ కానుక - మత్స్యకారులు	130.00
వైఎస్సార్ పెన్షన్ కానుక - ఎయిడ్స్ రోగులు	100.20
వైఎస్సార్ పెన్షన్ కానుక - కిడ్నీ డయాలిసిస్ రోగులు	85.00
వైఎస్సార్ పెన్షన్ కానుక - గీత కార్మికులు	75.85
వైఎస్సార్ అభయహస్తం	90.88
వైఎస్సార్ పెన్షన్ కానుక - ట్రాన్స్‌జెండర్	7.00

వైఎస్సార్ కల్యాణ కానుకకు కేటాయింపులకు..

వైఎస్సార్ కల్యాణ కానుక - బీసీ సంక్షేమం	300.00
వైఎస్సార్ కల్యాణ కానుక - ఎస్సీ సంక్షేమం	200.00
వైఎస్సార్ గిరిపుత్రిక కల్యాణ పథకం - ఎస్టీ సంక్షేమం	45.00
వైఎస్సార్ షాదీకా తోఫా -మైనారిటీ సంక్షేమం	100.00
వైఎస్సార్ కల్యాణ కానుక - వివాహ ప్రోత్సాహక అవార్డు	30.26
వైఎస్సార్ కల్యాణ కానుక- కులాంతర వివాహాల ప్రోత్సాహం	41.00

ఇతర సంక్షేమ పథకాలకు కేటాయింపులు..

కాపుల సంక్షేమం	2,000.00
అగ్రిగోల్డ్ బాధితులకు ఆర్థిక సాయం	1,150.00
వైఎస్సార్ బీమా	404.02
సొంతంగా ఆటోలు కలిగిన డ్రైవర్లకు ఆర్థిక సాయం	400.00
వైఎస్సార్ ఆర్థిక సాయం - నాయీబ్రాహ్మణ, రజకులు, దర్జీలు	300.00
వైఎస్సార్ సాయం - చేనేత కార్మికులు	200.00
వైఎస్సార్ గ్రాంట్ - మతపరమైన సంస్థలు	234.00
బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్	100.00
లాయర్ల సంక్షేమ ట్రస్టు	100.00
లాయర్లకు సహాయం	10.00

పౌరసరఫరాల పథకాలకు కేటాయింపులు..

బియ్యం సబ్సిడీ	3,000.00
బియ్యం బ్యాగులు	750.00
పౌరసరఫరాల సంస్థకు సహాయం	384.00

సామాజిక ఆర్థిక సర్వే 2018 2019

- రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 2018-19 సంవత్సరంలో 11.02 శాతం వృద్ధితో రూ. 6,12,793 కోట్ల నుంచి రూ. 6,80,332 కోట్లకు పెరిగింది.
- గడిచిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం రూ. 1,06,864 నుంచి రూ. 1,17,261కు పెరిగింది.
- రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారుల విస్తీర్ణం: 6,859.66 కి.మీ.
- ప్రతి లక్ష మందికి దేశవ్యాప్తంగా సగటున 10.89 కి.మీ జాతీయ రహదారులు ఉంటే మన రాష్ట్రంలో 13.72 కి.మీ ఉన్నాయి.
- మార్చి నాటికి రాష్ట్రంలో రహదారుల విస్తీర్ణం (జాతీయ రహదారులు కాకుండా) 13,500.45 కి.మీ.
- రాష్ట్రంలో నమోదైన మొత్తం వాహనాల సంఖ్య: 1,19,92,684
- ద్విచక్ర వాహనాల సంఖ్య: 15,08,319
- కార్లు: 7,59,966
- పోస్టాఫీసులు: 10,483
- బ్యాంకు బ్రాంచీలు: 7,379
- పాఠశాలలు: 62,063
- టీచర్లు: 2,99,376
- 2017-18 నాటికి ప్రాథమిక విద్యలో ప్రతి 23 మందికి ఒక టీచరు ఉంటే, ప్రాథమికోన్నత విభాగంలో ప్రతి 19 మందికి ఒక టీచరు, ఉన్నత పాఠశాలల్లో ప్రతి 28 మందికి ఒక టీచరున్నారు.
- ఒకటో తరగతి నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థులు: 70,41,154
- ఇంటర్, ఒకేషనల్ కాలేజీలు: 3,296
- 148 ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులు: 86,985.
- 137 ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు: 1,05,355

మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.2,689.35 కోట్లు

మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.2,689.35 కోట్లు కేటాయించింది. గత టీడీపీ ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో రూ.3,007.96 కోట్లు కేటాయించి కేవలం రూ.1,998.58 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. తల్లులు, శిశువుల కోసం ప్రత్యేక పోషకాహారం, ఐసీడీఎస్ ప్రాజెక్టులను మరింత మెరుగుపర్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేయనుంది. – సాక్షి, అమరావతి

గత ఐదేళ్లలో మహిళ, శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు వివరాలు..

సంవత్సరం	బడ్జెట్ కేటాయింపులు (రూ.కోట్లలో)	ఖర్చు (రూ.కోట్లలో)
2014-15	1,130.00	1,126.00
2015-16	1,137.00	1,403.00
2016-17	1,331.00	1,208.00
2017-18	1,773.05	2,497.98
2018-19	3,007.96	1,998.58
2019-20	2,689.35	

అందరికీ ఆరోగ్య 'సిరి'

- ఆరోగ్యశ్రీ పథకానికి బడ్జెట్‌లో రూ.1,740 కోట్లు
- రూ. వెయ్యి బిల్లు దాటితే.. ఆరోగ్యశ్రీలో చేర్చి ఉచిత వైద్యం
- ఏ నగరంలోనైనా వైద్యం చేయించుకునే వెసులుబాటు
- వార్షికాదాయం రూ.5 లక్షల్లోపు ఉన్నవారికి ఉచిత వైద్యమందేలా నిర్ణయం
- ఆశా వర్కర్ల గౌరవ వేతనానికి రూ.455 కోట్లు
- మొత్తంగా వైద్య ఆరోగ్యశాఖకు బడ్జెట్‌లో రూ.11,398.99 కోట్లు కేటాయింపు
- గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరుగుదల

సాక్షి, అమరావతి

పేదవారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ రాష్ట్ర సర్కారు బడ్జెట్‌లో వైద్య రంగానికి పెద్దపీట వేసింది. కనీవినీ ఎరుగని రీతిలో వైద్య ఆరోగ్య శాఖకు తాజా బడ్జెట్‌లో రూ.11,398.93 కోట్లను కేటాయించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 35 శాతం పెరుగుదల చోటు చేసుకోవడం విశేషం. అంతేగాక ప్రతి పేదవాడికీ ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంతివైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి పునర్‌వైభవం తీసుకొచ్చింది. ఈ పథకానికి ఏకంగా రూ.1,740 కోట్లు కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ స్థాయిలో ఎప్పుడూ కేటాయింపులు చేయకపోవడం గమనార్హం. వెయ్యి రూపాయలు బిల్లు దాటితే చాలు.. దాన్ని ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి వారికి ఉచితంగా వైద్యం అందించాలన్న బలమైన ఆశయంతో ఈ పథకానికి భారీ కేటాయింపులు చేసింది. ఇతర రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని గత సర్కారు ఆపేయడం తెలిసిందే. దీనికి ముగింపు పలుకుతూ.. ఇప్పుడు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకూ సేవలను విస్తరించింది. గతంలో ఉద్యోగుల వైద్యపథకంలో మాత్రమే ఉన్న కొన్ని జబ్బులను ఇప్పుడు ఆరోగ్యశ్రీలోనూ చేర్చి దాదాపు రెండువేల జబ్బులకు ఉచితంగా వైద్యమందించేలా నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉన్నవారికి సైతం ఉచిత వైద్యమందేలా నిర్ణయించింది. తద్వారా మధ్య తరగతి వారికీ సర్కారు ఆరోగ్య భరోసా కల్పించింది. ఈ ఏడాది దేశ బడ్జెట్ రూ.27,86,349 కోట్లు అయితే ఇందులో ఆరోగ్య రంగానికి కేటాయించింది రూ.62,659 కోట్లు. అంటే కేవలం 2.2 శాతం మాత్రమే. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ రూ.2,27,974 కోట్లు కాగా, ఇందులో ఆరోగ్యశాఖకు రూ.11,398.93 కోట్లు కేటాయించడమంటే ఆరోగ్య రంగానికి 5 శాతం కేటాయింపులు జరిపినట్టు అవుతుంది.

బడ్జెట్‌లో ప్రధానమైన వాటికి కేటాయింపులు ఇలా.. ((రూ.కోట్లల్లో))

ఆరోగ్యశ్రీ	1,740
108	123.09
104	141.47
ఆశావర్కర్లకు	455
ఉద్యోగుల వైద్యానికి	200
రేడియాలజీ సర్వీసులు	25
మందుల కొనుగోళ్లకు	126

గడిచిన ఐదేళ్లలో వైద్య ఆరోగ్యశాఖకు చేసిన బడ్జెట్ కేటాయింపులు.. వ్యయం

సంవత్సరం	బడ్జెట్	వ్యయం
2014-15	4,387.94	4,839.06
2015-16	5,728.23	5,067.00
2016-17	6,661.16	6,103.76
2017-18	7,020.63	6,635.22
2018-19	8,463.51	7,227.90



వైద్య రంగానికి కేటాయింపులు ఇలా..

పథకం	కేటాయింపులు (రూ.కోట్లలో)
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	1,740.00
ఆస్పత్రుల్లో మౌలిక వసతులు	1,500.00
ఆశా వర్కర్ల గౌరవ వేతనం	455.85
వైద్య భవనాలు	68.00
డాక్టర్ వైఎస్సార్ గిరిజన మెడికల్ కాలేజీ	66.00
ప్రభుత్వ మెడికల్ కాలేజీ, గురజాల	66.00
ప్రభుత్వ మెడికల్ కాలేజీ, విజయనగరం శ్రీకాకుళం జిల్లాలో	66.00
సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్	50.00
రాష్ట్ర క్యాన్సర్ సెంటర్	43.60

108, 104 బలోపేతం

వైఎస్సార్ హయాంలో అద్భుతంగా నడిచిన 108 అంబులెన్సులు, 104 సంచార వైద్యశాలల సేవలు ఆయన మరణానంతరం నిర్వీర్యం కావడం తెలిసిందే. ఇప్పుడు వీటికి కూడా పునర్‌వైభవం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసింది. మండలానికొక వాహనాన్ని కేటాయించాలన్న ఉద్దేశంతో ఈ రెండు పథకాలకు 323.14 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది 80 శాతం పైనే. ఇందులో 108 వాహనాలకు రూ.143.38 కోట్లు, 104 వాహనాలకు రూ.179.76 కోట్ల నిధులు వెచ్చించనుంది. క్షేత్రస్థాయిలో విశేష కృషి చేస్తున్న ఆశా వర్కర్ల గౌరవ వేతనాన్ని పెంచిన రాష్ట్ర సర్కారు వారికోసం ఈ బడ్జెట్‌లో రూ.455 కోట్లను కేటాయించింది. ఆశా వర్కర్ల వేతనాలను రూ.3 వేల నుంచి రూ.పది వేలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంచడం తెలిసిందే.

గురజాలలో ప్రభుత్వ వైద్యకళాశాల

గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో ఉన్న గురజాల నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్యకళాశాల నిర్మించేందుకు రూ.66 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికే పాడేరులో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ప్రస్తుతం గురజాలలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 300 పడకల ఆస్పత్రిగా ఉన్నతీకరించి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తారు. మరోవైపు విజయనగరంలో కొత్తగా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేస్తూ రూ.66 కోట్లు కేటాయించింది. మరోవైపు ఆయుష్ వైద్యకళాశాలల అభివృద్ధికి గతేడాది రూ.30 కోట్లు ఇస్తే ఈ ఏడాది రూ.52 కోట్లు కేటాయించారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు

- బడ్జెట్ సందర్భంగా స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- దశల వారీగా మద్యపాన నిషేధం అమలు దిశగా అడుగులు
- త్వరలో మద్యపాన నియంత్రణ కమిటీలు, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు

సాక్షి, అమరావతి: ఈ ఏడాది అక్టోబర్ నుంచి అమలు చేసే మద్యం నూతన విధానంలో భాగంగా ప్రభుత్వ యాజమాన్య దుకాణాలు నిర్వహించనున్నట్లు బడ్జెట్‌లో సుస్పష్టం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌పై ప్రసంగిస్తూ.. దశల వారీగా మద్యపాన నిషేధం అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మద్యపానం సామాజిక సమస్యగా, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దిగజార్చే విధంగా ఉన్నందున మద్యపాన నిషేధాన్ని దశల వారీగా చేపడతామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో వాగ్దానం చేశారు. అధికారంలోకి రాగానే బెల్టు షాపులపై సీఎం జగన్ ఉక్కుపాదం మోపారు. కొత్త పాలసీలో భాగంగా ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహిస్తుందని ప్రకటించారు. మద్యం షాపులకు ఇటీవలే లైసెన్సు కాల పరిమితి ముగియగా.. సెప్టెంబర్ వరకు పొడిగించారు. ఈ లోగా ప్రభుత్వ యాజమాన్య దుకాణాలు ఏర్పాటు చేయనున్నారు.

త్వరలో మద్యపాన నియంత్రణ కమిటీలు

ఇప్పటికే మద్యపానాన్ని తగ్గించేందుకు ఎక్సైజ్ శాఖకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నియంత్రణ కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. మరోవైపు డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు దిశగా వైద్య, ఆరోగ్య శాఖతో సంప్రదింపులు జరుపుతున్నారు.

హోంశాఖకు రూ.7,461.92 కోట్లు

సాక్షి, అమరావతి

హోం శాఖకు రూ.7,461.92 కోట్లను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించారు. గతేడాది రూ.6,258.09 కేటాయించిన టీడీపీ ప్రభుత్వం రూ.5,664.16 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలి బడ్జెట్‌లోనే హోం శాఖకు ఇతోధికంగా నిధులు కేటాయించడం విశేషం. గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో 19.24 శాతం అదనంగా నిధులు కేటాయించింది. పోలీస్ శాఖలోని 75 భవనాల మరమ్మతుల కోసం రూ.1,423.63 లక్షలు కేటాయించారు. 13 జిల్లాల్లో 18,512 మంది మహిళా పోలీస్ వలంటీర్ల కోసం రూ.6.38 కోట్లు ప్రతిపాదించారు. సైబర్ క్రైమ్ నిరోధానికి నాలుగు సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఏర్పాటుకు రూ.38.85 లక్షలు కేటాయించారు. 18 కేంద్రాల్లో క్రైమ్ డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.6 కోట్లు, 75 పోలీస్ భవనాల నిర్మాణానికి రూ.4,250.10 లక్షలు కేటాయించారు. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేలా కంప్యూటర్ సర్వీస్ (26 డిజిటల్ సెంటర్లు, 2వేల స్టేటస్టిక్ స్టేషన్ల) ఏర్పాటుకు రూ.8,959.48 లక్షలు, 19 కేంద్రాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్స్ ఏర్పాటు చేసేలా రూ.1,192 లక్షలు ప్రతిపాదించారు. అమరావతితోపాటు మరో మూడు రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నిర్మాణాలకు రూ.10 కోట్లు కేటాయించారు.

హోంగార్డులకు రూ.21,300 జీతం

ఎన్నికల ముందు హోంగార్డులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. వారికి వేతనాలు పెంచుతూ బడ్జెట్‌లో ప్రతిపాదించడం మరో విశేషం. ప్రస్తుతం నెలకు రూ.18 వేలుగా ఉన్న హోంగార్డుల వేతనాన్ని రూ.21,300కు పెంచుతున్నట్టు బడ్జెట్‌లో పేర్కొన్నారు. వేతనాల పెంపుతో రాష్ట్రంలోని 12,368 హోంగార్డుల కుటుంబాల్లో ఆనందాల వెలుగులు ప్రసరించనున్నాయి. అగ్రి గోల్డ్ బాధితులను ఆదుకునేలా రూ.1,150 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తూ ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రి గోల్డ్ బాధితులను ఆదుకుంటామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే నిధులు కేటాయించింది.

హోంశాఖ బడ్జెట్ వివరాలు (రూ. కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	ఖర్చు
2014-15	3,739	3,610
2015-16	4,062	4,073
2016-17	4,785.40	4,997
2017-18	5,221.31	5,371
2018-19	6,258.09	5,664.16
2019-20	7,461.92	---

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 100 కోట్లు

కార్పొరేషన్ ఏర్పాటు తర్వాత ఇదే అత్యధిక కేటాయింపు

గత ఐదేళ్లలో మొత్తం కేటాయింపులు రూ.282 కోట్లే..

సాక్షి, అమరావతి: బ్రాహ్మణుల సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించింది. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అత్యధిక కేటాయింపు ఇదే. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాగానే బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.500 కోట్ల ఏక మొత్తంతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఆ హామీని పట్టించుకోకపోగా.. గడిచిన ఐదేళ్లలో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చంద్రబాబు ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.282 కోట్లు మాత్రమే. అంటే ఏడాదికి సరాసరిన రూ.56 కోట్లు మాత్రమే కేటాయించిందన్నమాట. రాష్ట్రంలో 18 ఏళ్ల వయస్సు నిండిన బ్రాహ్మణుల సంఖ్యే 45 లక్షలదాకా ఉంటుందని అంచనా. అయితే కార్పొరేషన్‌కు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులు మాత్రమే విడుదల చేయడంతో కేవలం 80 వేల మందికే సాయం చేయగలిగింది. అయితే ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బ్రాహ్మణ వర్గానికి గతంలో ఎప్పుడూ లేనంత స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేసింది.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఏడాది వారీగా కేటాయింపులు..

ఏడాది	కేటాయింపులు (రూ.కోట్లలో)
చంద్రబాబు ప్రభుత్వంలో..	
2014-15	25
2015-16	35
2016-17	75
2017-18	75
2018-19	72
జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో..	
ప్రస్తుత 2019-20 బడ్జెట్‌లో	100

రాష్ట్రంలో మొత్తం ఆలయాలు	రూ.25 లక్షలపైన ఆదాయం ఉండే ఆలయాలు	రూ.2 లక్షలు-రూ.25 లక్షల మధ్య ఆదాయం ఉండే ఆలయాలు	రూ.2 లక్షల లోపు ఆదాయం ఉండే ఆలయాలు
22,599	174	1,289	21,136

ఆలయాలకు మంచిరోజులు

చరిత్రలో మొదటిసారిగా..

బడ్జెట్‌లో ఆదాయంలేని ఆలయాల నిర్వహణకు చరిత్రలో మొట్టమొదటిసారిగా రూ.234 కోట్ల మేర కేటాయించడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో ఆలయాలకు మంచి రోజులు వచ్చాయనిపిస్తోంది.
– పద్మ, దేవదాయ శాఖ కమిషనర్

ఆదాయం లేని ఆలయాల్లో దేవుడి ధూప, దీప, నైవేద్యాలకు రూ.234 కోట్లు

గతంలో వివిధ ఆలయాల నుంచి పన్నుల రూపంలో వచ్చే మొత్తం ద్వారా ఖర్చు చరిత్రలో తొలిసారి బడ్జెట్‌లో కేటాయింపులు పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ధూప, దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేనిరీతిలో మొట్టమొదటిసారిగా బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. వీటి నిర్వహణకు తగినన్ని నిధుల్లేని హిందూ దేవాలయాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ఇప్పుడు వీటిల్లో నిత్య పూజలు జరిపించేందుకు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూలేని విధంగా రూ.234కోట్లను కేటాయిస్తున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శుక్రవారం ప్రకటించారు. ఇన్నాళ్లు దేవదాయ శాఖ అంటే.. రాష్ట్రంలోని ఆదాయం ఉండే ఆలయాల నుంచి ప్రతియేటా 21.5 శాతం మొత్తాన్ని ప్రభుత్వం పన్ను రూపంలో వసూలుచేసి, ఆ డబ్బులతోనే దేవదాయ శాఖ ఖర్చులకు ప్రభుత్వం ఖర్చు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఆ శాఖ అవసరాలకు ప్రభుత్వ బడ్జెట్ నుంచి కేటాయింపులు అస్సలు జరిగేవి కావు. దీంతో రాష్ట్రంలోని దాదాపు 19వేల ఆలయాలకు ఏడాదికి రూ.50వేలు ఆదాయం కూడా రాని పరిస్థితి. ఫలితంగా వీటిల్లో నిత్యం ధూప, దీప, నైవేద్యాలు జరిగేవి కావు. కానీ, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో ధూప, దీప, నైవేద్యం (డీడీఎన్ఎస్) పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని కింద ధూప, దీప, నైవేద్యాలకు రూ.వెయ్యి, పూజారికి గౌరవ వేతనంగా రూ.1,500 చెల్లించాలని నిర్ణయించారు. ఆ తర్వాత ఈ మొత్తాన్ని రూ.5వేలకు పెంచారు. అయితే, ఈ మొత్తాన్ని ఆదాయం ఉన్న వివిధ ఆలయాల ద్వారా దేవదాయ శాఖకు పన్నుల రూపంలో వచ్చే మొత్తం నుంచి ఖర్చుపెట్టేవారు. కానీ, ఆ మహానేత హఠాన్మరణంతో ఈ పథకం కొడిగడుతూ వచ్చింది. రాష్ట్ర విభజన సమయానికి రాష్ట్రంలో 1906 ఆలయాలకు డీడీఎన్ఎస్ పథకం అమలవుతుండగా.. ఈ ఏడాది జూన్ నెలకు ఆ సంఖ్య 1,604కు పడిపోయింది. అలాగే, చంద్రబాబు ప్రభుత్వం గత ఏడాది ఆలయాల నుంచి కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) పేరుతో వసూలు చేసిన డబ్బుల నుంచి కేవలం రూ.9.62 కోట్లను మాత్రమే డీడీఎన్ఎస్ పథకానికి ఖర్చు పెట్టింది. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో చిన్నచిన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులు డీడీఎన్ఎస్ పథకం కింద అందే ఆర్థిక సహాయంతో పాటు గౌరవ వేతనాన్ని పెంచాలంటూ పెద్దఎత్తున వినతిపత్రాలు అందజేయడంతో ఆయన అప్పట్లో సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి రాగానే తొలి బడ్జెట్‌లోనే దాని అమలుకు ఏకంగా రూ.234 కోట్లు కేటాయించారు.

పక్షులకు ఆకాశమే బలం.
చేపలకు నీళ్లే బలం.
మరి పిల్లలకు...?
'అమ్మ ఒడే' బలం.

టీడీపీ హయాంలో భారీగా నిధుల దుర్వినియోగమైన ఉన్నత విద్యామండలికి ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో కోత పడింది. ఇక్కడ డ్రై ఫ్రూట్స్‌కే ఒక్క ఏడాదిలో రూ.18 లక్షలు ఖర్చు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల నుంచి ఫీజుల రూపేణా వస్తున్న నిధులతో పాటు ప్రభుత్వం బడ్జెట్లో ఇచ్చిన నిధులూ దుర్వినియోగం అవుతున్నాయి. ఈ తరుణంలో దీనిపై పరిశీలన చేపట్టిన ప్రభుత్వం బడ్జెట్ నిధుల్లో కోత పెట్టి రూ.2వేలు మాత్రమే కేటాయించడం విశేషం. నైపుణ్యాలు పెంచేందుకు నిర్ణయించినందున అందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలకు రూ.150 కోట్లు కేటాయింపు చేపట్టారు.

సరస్వతీ నిలయాలకు లక్షీ కటాక్షం!

- పాఠశాల విద్యకు భారీగా రూ.29,772 కోట్ల కేటాయింపు
- గతంలో కన్నా ఇది రూ.12,576 కోట్లు అదనం
- వర్సిటీలకు రూ.1,418 కోట్లు.. సాంకేతిక విద్యకు రూ.580 కోట్లు
- కాలేజీ విద్యకు రూ.1,013 కోట్లు
- గత ఏడాది రూ.21,612 కోట్లు చూపి రూ.17,196 కోట్లే ఇచ్చిన బాబు

సాక్షి, అమరావతి : రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం 2019-20 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యాశాఖకు పెద్దపీట వేసింది. పాఠశాల, ఇంటర్మీడియెట్, ఉన్నత, సాంకేతిక, డిగ్రీ విభాగాలకు ఇతోధికంగా నిధులు పెంపు చేస్తూ కేటాయింపులు చేపట్టింది. ముఖ్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్రలో ఆయన దృష్టికి వచ్చిన అంశాల్లో విద్యాసమస్యలు ఎక్కువగా ఉండడంతో బడ్జెట్లో వాటికి ఎక్కువ ప్రాధాన్యత దక్కింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఈ శాఖకు అరకొర కేటాయింపులు చేసి చేతులు దులుపుకోగా.. ఈసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వాటిని భారీగా పెంచింది.

పాఠశాల విద్యాశాఖకు పెద్దపీట

పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అమ్మ ఒడి వంటి పథకాలతో పాటు స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో రూ.29,772 కోట్లు కేటాయించారు. 2017-18లో చంద్రబాబు ప్రభుత్వం పాఠశాల విద్యకు ఖర్చుచేసిన నిధులు రూ.16,939 కోట్లు మాత్రమే. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.21,612 కోట్లు కేటాయించినట్లు చూపించి చివరకు రూ.17,196 కోట్లు మాత్రమే చంద్రబాబు విడుదల చేశారు. ఈ నిధుల్లోనూ తాను చేపట్టిన పలు ప్రచార కార్యక్రమాలకు కోట్ల కొద్దీ నిధులు వృధా చేశారు.

ఇంటర్మీడియెట్ విద్యకు..

ఈ విభాగానికి కూడా నిధుల కేటాయింపు పెరిగింది. ఈ

ఏడాది రూ.805.61 కోట్లు కేటాయించారు. గత ఏడాదిలో రూ.834.60 కోట్లు కేటాయించినట్లు చూపించినా రూ.365.87 కోట్లు మాత్రమే చంద్రబాబు ఖర్చు చేయించారు. అంతకుముందు 2017-18లో కూడా టీడీపీ ప్రభుత్వం కేటాయించిన మొత్తం రూ.685.01 కోట్లు మాత్రమే.

ఉన్నత విద్యకూ ఉన్నతాసనం

ఉన్నత విద్యకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,423.35 కోట్లు కేటాయించింది. 2017-18లో టీడీపీ సర్కారు రూ.806 కోట్లు మాత్రమే ఇచ్చింది. 2018-19లో రూ.1,075 కోట్లు చూపి చివరకు రూ.656 కోట్లు మాత్రమే విడుదల చేసింది. అలాగే, కాలేజీ విద్యాశాఖకు ప్రభుత్వం ప్రస్తుతం రూ.1,013 కోట్లు కేటాయింపులు ప్రతిపాదించింది. గతంలో టీడీపీ సర్కారు కేవలం రూ.899 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. కాగా, సాంకేతిక విద్యకు రూ.580.28 కోట్లను ప్రతిపాదించారు. 2018-19లో టీడీపీ ప్రభుత్వం రూ.394.91 కోట్లు మాత్రమే ఖర్చుచేయగా ఈసారి రెట్టింపు కేటాయింపులు చేశారు.

యూనివర్సిటీల వారీగా కేటాయింపులు (రూ.కోట్లలో)

ఆంధ్రా వర్సిటీ	238.16
ద్రవిడ వర్సిటీ	35.00
అంబేడ్కర్ వర్సిటీ	70.00
కృష్ణా వర్సిటీ	5.79
ఉర్దూ వర్సిటీ	23.00
రాయలసీమ	35.19
నాగార్జున	50.00
పద్మావతి	75.00
విక్రమ సింహపురి	37.58
శ్రీవేంకటేశ్వర	150.00
వైఎస్సార్ ట్రైబల్	50.00
కృష్ణదేవరాయ	55.00
నన్నయ	31.61
వేమన	50.02
తెలుగు వర్సిటీ	4.28
ఓపెన్ వర్సిటీ	4.53
యూజీసీ ఎరియర్స్ కోసం	రూ.503కోట్లు
మొత్తం :	1,418.16

విద్యారంగానికి భారీ కేటాయింపులు

బడ్జెట్‌లో విద్యారంగానికి రూ. 32,618 కోట్లు కేటాయించడం హర్షణీయం. అమ్మ ఒడి పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు పొడిగించి 43 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా ఈ పథకానికి బడ్జెట్‌లో రూ. 6,455 కోట్లు కేటాయించడం గొప్ప విషయం. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు రూ. 1,500 కోట్లు, 'జగనన్న విద్యాదీవెన' పథకానికి రూ. 4,962 కోట్లు కేటాయించారు. విద్యారంగానికి ఈ స్థాయి కేటాయింపులు గతంలో ఎన్నడూ చూడలేదు.

– వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి.రెడ్డి శేఖర్ రెడ్డి, కె.వెంకటరెడ్డి

పాఠశాలలు బలోపేతమవుతాయి

ఈ బడ్జెట్‌తో పాఠశాలలు బలోపేతమవుతాయి. అమ్మ ఒడి పథకాన్ని ప్రైవేటు పాఠశాలలకు, కళాశాలలకు వర్తింపచేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, నూతన ఉపాధ్యాయ నియామకాలు చేపడితే అవి మెరుగు పడటంతో పాటు భారీ బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం కూడా ఉండదు.

– ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి హృదయరాజు

గత బడ్జెట్ కంటే 1.23 శాతమే పెరిగింది

2019-20 ఆర్థిక సంవత్సరంలో 2, 27, 974.99 కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 32, 618.46 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో ఇది 14.31 శాతం. 2018-19 బడ్జెట్ కేటాయింపులతో పోల్చితే 1.23 శాతం మాత్రమే పెరిగింది. దీన్ని ఇంకా పెంచాలి.

– యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి

బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు భారీగా పెరుగుతున్నందున ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులు సరిపోవు. వీటిని పెంచాల్సిన అవశ్యకత ఉంది.

– ఏపీటీఎఫ్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు

విద్యార్థులకు 'జగనన్న విద్యాదీవెన'

- రూ. 4,962 కోట్లు కేటాయింపు
- ఉన్నత చదువులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు
- వసతి భోజనాలకు ఏటా అదనంగా రూ.20 వేలు
- అరకులో వైఎస్సార్ గిరిజన విశ్వవిద్యాలయం

సాక్షి, అమరావతి: ఉన్నత విద్యకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. కొత్తగా ప్రారంభించిన 'జగనన్న విద్యాదీవెన' పథకం అమలుకు నిధులు ఇవ్వడంలో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రూ.4,962.30 కోట్లు కేటాయించడం విశేషం. విద్యార్థుల వసతి, భోజన ఇతర సదుపాయాలకు ఏటా రూ.20వేల చొప్పున ఇవ్వాలని ప్రతిపాదించారు. వర్సిటీలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1418.96 కోట్లు కేటాయింపులు ప్రస్తుత బడ్జెట్లో చూపింది. గత ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం 1071.53 కోట్లు కేటాయింపులు చూపి విడుదల చేసిన మొత్తం రూ.653.34 కోట్లు మాత్రమే. వాటిని కూడా జ్ఞానభేరి సభల పేరిట చంద్రబాబు దుర్వినియోగపర్చారు. ఈసారి ఆయా యూనివర్సిటీలకు ఒకటి రెండు మినహా మిగిలిన వాటికి గతంలో కన్నా కేటాయింపులు పెరిగాయి. కాలేజీ విద్యకు రూ.799.51 కోట్లు, సాంకేతిక విద్యకు రూ.580.28 కోట్లు కేటాయింపులు చేశారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో అధునాతన ల్యాబొరేటరీల ఏర్పాటుకు రూ.50 కోట్లు, భవనాల నిర్మాణానికి రూ.35 కోట్లు ప్రతిపాదించారు.

అరకులో వైఎస్సార్ గిరిజన విశ్వవిద్యాలయం

అరకులో వైఎస్సార్ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఈ బడ్జెట్లో రూ.50 కోట్లు కేటాయించారు. ఇటీవల సీఎం నిర్వహించిన సమీక్షల్లో అన్ని యూనివర్సిటీలు న్యాక్ ఏ ప్లస్ గుర్తింపునకు కృషి చేయాలని నిర్దేశించిన సంగతి తెలిసిందే. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్కు సాధించడానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను ఎక్స్‌లెన్స్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయడం కోసం 52.04 కోట్లు కేటాయింపు చేయడం గమనార్హం.

'జగనన్న అమ్మ ఒడి'కి రూ.6,455 కోట్లు

- రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం
- పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,500 కోట్లు
- ఇక ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమ స్కూళ్లుగా మార్పు
- మధ్యాహ్న భోజన పథకానికి రూ.884 కోట్లు
- కేంద్రీకృత వంటశాలల నిర్మాణానికి రూ.100 కోట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా శాఖకు అగ్రస్థానం దక్కింది. విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సర్కారు నడుం బిగించింది. ఆ మేరకు బడ్జెట్‌లో భారీగానే నిధులు కేటాయించింది. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు 'అమ్మ ఒడి' పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులను సైతం అర్హులుగా చేర్చారు. తన పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఈ పథకం కింద ఏడాదికి రూ.15,000 అందిస్తారు. శుక్రవారం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లోనే అమ్మ ఒడి పథకానికి రూ.6,455.80 కోట్లు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా 43 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఈ పథకంతో లబ్ధి చేకూరనుంది. అమ్మ ఒడి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న అమ్మ ఒడి'గా నామకరణం చేసింది.

స్కూళ్లల్లో మౌలిక సదుపాయాలు

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారు. రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆంగ్ల మాధ్యమ స్కూళ్లుగా మార్చడంతో పాటు తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించడం తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. మధ్యాహ్న భోజన పథకం కుక్‌ల వేతనాన్ని రూ.వెయ్యి నుంచి రూ.3 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. కుక్‌ల వేతనాల కోసం బడ్జెట్‌లో రూ.1,077 కోట్లు కేటాయించారు. స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.884 కోట్లు, కేంద్రీకృత వంటశాలల నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించారు.

పాఠశాలలకు 'వైఎస్సార్ మెయింటెనెన్స్ గ్రాంట్'

పాఠశాలల నిర్వహణ కోసం 'వైఎస్సార్ మెయింటెనెన్స్ గ్రాంట్' కింద ప్రతి జిల్లాకు బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించారు. ఈ గ్రాంట్‌కు రూ.160 కోట్లు కేటాయించారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడంలో భాగంగా కోడిగుడ్ల పంపిణీకి రూ.193 కోట్లు కేటాయించారు.

నాణ్యమైన బియ్యం పంపిణీకి బడ్జెట్‌లో ప్రాధాన్యం

- పౌర సరఫరాల శాఖకు రూ.4,429.43 కోట్లు
- గత ఏడాది కంటే రూ.934 కోట్లు అదనంగా కేటాయింపు

సాక్షి, అమరావతి: పేదలకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. పౌర సరఫరాల శాఖకు ఈ ఏడాది రూ.4,429.43 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ.934.04 కోట్లు అదనంగా కేటాయించారు. టీడీపీ హయాంలో 2018-19 బడ్జెట్‌లో పేరుకు మాత్రం రూ.3,495.38 కోట్లు కేటాయించినప్పటికీ అందులో కేవలం రూ.697 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రాష్ట్రంలో 1.47 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. నాణ్యమైన బియ్యం ఇవ్వడమేకాక తూకాల్లో ఎలాంటి మోసాలకు తావు లేకుండా 5, 10, 15 కిలోల బ్యాగుల్లో బియ్యం సరఫరా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ బడ్జెట్‌లో బియ్యాన్ని ప్యాకింగ్ చేసే యంత్రాల ఏర్పాటు కోసం రూ.750 కోట్లు కేటాయించారు. సబ్సిడీ బియ్యం కోసం రూ.3 వేల కోట్లు, పౌర సరఫరాల సంస్థకు మరో రూ.384 కోట్లు కేటాయించారు. మరోవైపు రాష్ట్రంలో వంద శాతం గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు వీలుగా రూ.13.70 కోట్లు కేటాయించారు.

ఐదేళ్లలో పౌర సరఫరాల శాఖకు కేటాయింపులు, ఖర్చులు ఇలా..

ఆర్థిక సంవత్సరం	కేటాయింపులు (రూ.కోట్లలో)	ఖర్చు చేసిన నిధులు (రూ.కోట్లలో)
2014-15	2,318	2,322
2015-16	2,459	2,461
2016-17	2,702	2,737
2017-18	2,800	2,842
2018-19	3,495.39	697.94
2019-20	4,429.43	----

ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ.4,962.3 కోట్లు

తీరనున్న పేద విద్యార్థుల కష్టాలు

సాక్షి, అమరావతి: ఫీజురీయింబర్స్‌మెంట్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, కాపులు, ఈబీసీలు, దివ్యాంగులు డబ్బులేక చదువులు ఆపేయకుండా ప్రభుత్వం వారిపై వరాల జల్లు కురిపించింది. ఈ మేరకు 2019-20 బడ్జెట్‌లో ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ.4,962.30 కోట్లు కేటాయించింది. గత టీడీపీ ప్రభుత్వం కాలేజీల్లో ఎంత మొత్తం ఫీజు ఉన్నా కేవలం రూ.35 వేలు మాత్రమే చెల్లించిన సంగతి తెలిసిందే. అది కూడా సక్రమంగా చెల్లించకపోవడంతో విద్యార్థులే చెల్లించాల్సి వచ్చింది. ఫీజులు చెల్లించని విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీల్లోనే ఉండిపోయాయి. ఉన్నత చదువులు చదువుకునేందుకు, ఉద్యోగాలకు వెళ్లేందుకు వారికి అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు ఈ పరిస్థితిని మార్చేలా ప్రభుత్వమే ఫీజు మొత్తాన్ని భరించనుంది.

సంక్షేమ విభాగాల వారీగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ కేటాయింపులు (2019-20)

విభాగం	విద్యార్థులు	ఎంటీఎఫ్ (రూ.కోట్లలో)	ఆర్టీఎఫ్ (రూ.కోట్లలో)	మొత్తం (రూ.కోట్లలో)
సాంఘిక సంక్షేమం	3,38,721	382.23	416.43	798.66
గిరిజన సంక్షేమం	66,058	84.65	115.60	200.25
వెనుకబడిన తరగతుల సంక్షేమం	7,82,396	943.14	1275	2218.14
మైనార్టీ సంక్షేమం	1,15,230	150	220.05	370.05
కాపు సంక్షేమం	1,32,762	249.54	405.73	655.27
ఆర్థికంగా వెనుకబడిన తరగతులు	99,873	–	717.74	717.74
దివ్యాంగుల సంక్షేమం	871	1.00	1.19	2.19
మొత్తం	15,35,911	1,810.56	3,151.74	4,962.30

సాగు నీటి ప్రాజెక్టులకు చేసిన వ్యయం (రూ. కోట్లలో)



2019-20లో 8 నెలలకు కేటాయింపులు

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.13,139.05 కోట్లు | జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు రూ.5,129 కోట్లు | ప్రాధాన్యతా ప్రాజెక్టులకు సింహభాగం నిధుల కేటాయింపు | దశల వారీగా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కార్యాచరణ

జలయజ్ఞం.. నిర్విఘ్నం

చంద్రబాబు హయాంలో రూ.75,427 కోట్లు ఖర్చు చేసినా...

రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014లో ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం.. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మినహా మిగతా పెండింగ్ ప్రాజెక్టులను రూ.17,368 కోట్ల వ్యయంతో పూర్తి చేసి, 34 లక్షల ఎకరాలకు నీళ్లందిస్తామని శ్వేతపత్రంలో ప్రకటించింది. జూన్ 8, 2014 నుంచి మే 29, 2019 వరకూ సాగునీటి ప్రాజెక్టుల పనుల కోసం రూ.75,427.46 కోట్లు వ్యయం చేసింది. ఇందులో రూ.70,542.30 కోట్లను కాంట్రాక్టర్లకు బిల్లుల రూపంలో చెల్లించింది. మరో రూ.4,885.16 కోట్ల బకాయిలను కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. కానీ, ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా టీడీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. అదనంగా ఒక్క ఎకరాకైనా నీరిచ్చిన దాఖలాలు లేవు. దీన్నిబట్టి చూస్తే టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు స్పష్టమవుతోంది.

సాక్షి, అమరావతి: కడలి పాలవుతున్న విలువైన నదీ జలాలను బంజరు భూములకు మళ్లించి, తెలుగు నేలను సుభిక్షం చేసేందుకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో జలయజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ఆ మహాయజ్ఞాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేసేందుకు మహానేత తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుం బిగించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి 2019-20 బడ్జెట్‌లో రూ.13,139.05 కోట్లు కేటాయించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చుక్కానిలా నిలిచే పోలవరం ప్రాజెక్టును 2021 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రస్తుత బడ్జెట్‌లో సింహభాగం నిధులు అంటే రూ.5,129 కోట్లు కేటాయించారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలిగొండ, చింతలపూడి, తోటపల్లి, మహేంద్ర తనయ, వంశధార, గుండ్లకమ్మ, సంగం, నెల్లూరు బ్యారేజీలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు నిధులు కేటాయించారు. మిగతా ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది.

కర్ణాటక జల చౌర్యానికి అడ్డుకట్ట!

తక్కువ ఖర్చుతో పూర్తయి, ఎక్కువ ఆయకట్టుకు నీళ్లందించే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా ఎంపిక చేసింది. ఆ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. హంద్రీ-నీవాకు రూ.1,136.14 కోట్లు, గాలేరు-నగరికి రూ.391.01 కోట్లు, వెలిగొండ ప్రాజెక్టుకు రూ.485.10 కోట్లు, వంశధారకు రూ.147.10 కోట్లు, తెలుగుగంగకు రూ.435.98 కోట్లు, తాడిపూడి ఎత్తిపోతలకు రూ.55 కోట్లు, ముసురుమిల్లికి రూ.31.22 కోట్లు, తోటపల్లికి రూ.156 కోట్లు, మహేంద్ర తనయకు రూ.110.94 కోట్లు, గుండ్లకమ్మకు రూ.28 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులను వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. చింతలపూడి ఎత్తిపోతలకు రూ.720 కోట్లను కేటాయించి.. ఆ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయాలని నిర్ణయించింది. పులిచింతల ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యం మేరకు అంటే 45.77 టీఎంసీలను నిల్వ చేయాలంటే తెలంగాణలో ముంపు ప్రాంతాలకు పరిహారం చెల్లించాల్సి ఉంది. ఆ పరిహారం చెల్లించడానికి రూ.69 కోట్లు కేటాయించి, పులిచింతలలో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయడానికి మార్గం సుగమం చేసింది. భూపతిపాలెం, మద్దువలస, జంఝావతి తదితర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా నిధులు కేటాయించింది.

తుంగభద్ర జలాశయం నుంచి ఎగువ, దిగువ కాలువల ద్వారా రాయలసీమకు విడుదల చేసే జలాలను కర్ణాటక పరిధిలో భారీ ఎత్తున చౌర్యం చేస్తున్నారు. దానికి అడ్డుకట్ట వేసేందుకు కర్ణాటక పరిధిలో ఎగువ, దిగువ కాలువల ఆధునికీకరణకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది.

మార్చి నాటికి రాష్ట్ర అప్పు రూ.2.91 లక్షల కోట్లు

- గత ఆర్థిక ఏడాది కన్నా రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం తగ్గుదల
- ఇందులో ఇంకా రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ కానిది రూ.17,031 కోట్లు

సాక్షి, అమరావతి: వచ్చే మార్చి నాటికి రాష్ట్ర అప్పులు రూ.2,91,345 కోట్లకు చేరుతాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌లో అంచనా వేశారు. ఈ మొత్తం అప్పులో రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ కాని అప్పు రూ.17,031 కోట్లు ఉందని ఆయన పేర్కొన్నారు. కాగా గత ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఈ ఆర్థిక సంవత్సరం అప్పుల శాతం తగ్గనుందని వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పులు 28.18 శాతం ఉండగా ఈ ఆర్థిక సంవత్సరంలో 26.96 శాతమే ఉంటుందని అంచనా వేశారు.

2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి అప్పుల పెరుగుదల, రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం ఇలా ఉంది.

ఆర్థిక ఏడాది	మొత్తం అప్పు (కోట్లలో)	రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో శాతం
2015-16	1,69,458.06	27.78
2016-17	1,94,862.15	27.87
2017-18	2,23,705.95	27.83
2018-19	2,58,928.17	28.18
2019-20	2,91,345.00	26.96

సాగునీటికి కోత: విపక్షనేత చంద్రబాబు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడేలా బడ్జెట్ లేదు. ఏడాదిలోనే 80 శాతం మేనిఫెస్టో అమలు చేస్తున్నామంటూ, కొన్ని పథకాలు మాత్రం వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామంటున్నారు. శ్వేతపత్రంలో ఒకలా, బడ్జెట్‌లో ఇంకోలా పేర్కొన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపుల్లో 22 శాతం కోత పెట్టారు. సున్నా వడ్డీ రుణాలకు రూ.11 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా టీడీపీ రూ.630 కోట్లు మాత్రమే చెల్లించిందని విమర్శించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఈ బడ్జెట్‌లో సున్నా వడ్డీ రుణాలకు 4 వేల కోట్లు పెట్టాల్సి ఉంటే రూ.వంద కోట్లు మాత్రమే కేటాయించారు.

2019 - 20
బడ్జెట్‌లో సాగు నీటి ప్రాజెక్టుల వారీగా నిధుల కేటాయింపులు

ప్రాజెక్టు పేరు	నిధుల కేటాయింపు (రూ.కోట్లలో)
పోలవరం	5,129.00
హంద్రీ- నీవా	1,136.44
చింతలపూడి ఎత్తిపోతల	720.00
చిన్న తరహా నీటిపారుదల	589.57
కృష్ణా డెల్టా	512.00
వెలిగొండ	485.10
తెలుగు గంగ	435.98
గాలేరు- నగరి	391.01
తుంగభద్ర బోర్డు	370.22
పురుషోత్తపట్నం	300.00
ఉత్తరాంధ్ర సుజల స్రవంతి	170.06
తోటపల్లి	156.00
వంశధార	147.10
గోదావరి డెల్టా	115.10
పులివెందుల కాలువ	112.00
మహేంద్రతనయ	100.94
తుంగభద్ర ఎగువ కాలువ రెండో దశ	90.17
పులిచింతల	69.01
తాడిపూడి ఎత్తిపోతల	55.00
పెన్నా నది కాలువ వ్యవస్థ	50.00
గురురాఘవేంద్ర ఎత్తిపోతల	47.49
సోమశిల- స్వర్ణముఖి లింక్ కెనాల్	42.00
పుష్కర ఎత్తిపోతల	35.20
ముసురుమిల్లి	31.02
తుంగభద్ర దిగువ కాలువ	30.10
కేసీ కెనాల్	29.00
గుండ్లకమ్మ	28.00
శ్రీశైలం కుడిగట్టు కాలువ	24.39
తారకరామతీర్థ సాగరం	21.00
కాన్పూర్ కాలువ	17.00
చాగల్నాడు ఎత్తిపోతల	12.52
సిద్ధాపురం ఎత్తిపోతల	12.43
ఎర్రకాలువ	12.25
వెంకటనగరం పంపింగ్ స్కీం	10.50
కొరిశపాడు ఎత్తిపోతల	10.00
మద్దువలస	9.50
ముసురుమిల్లి	8.32
జంఝావతి	5.07
పాలేరు రిజర్వాయర్	5.00
భూపతిపాలెం	4.27
కండలేరు ఎత్తిపోతల	2.00



గాంధీజీ స్ఫూర్తి.. పురాణేతిహాసాలు ప్రేరణగా

సర్కారు సత్యనిష్టను చాటిన బడ్జెట్ ప్రసంగం

వివిధ పథకాల ప్రకటనకు ముందు ప్రముఖుల సూక్తులు

పురాణేతిహాసాలు చూపిన మార్గంలో.. గంటన్నరపాటు సాగిన ప్రసంగం

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రసంగం ఆసాంతం ఆసక్తికరంగా సాగింది. సర్కారు సత్యనిష్టను చాటింది. బుగ్గన తన ప్రసంగంలో జాతిపిత మహాత్మాగాంధీతో పాటు పలువురు ప్రముఖులు ఆయా సందర్భాల్లో పలికిన మాటలను సందర్భానుసారం అతికినట్లుగా ప్రస్తావించారు. 'నేను సత్యానికి తప్ప దేనికీ లొంగి ఉండను. సత్యం కాక నేను సేవించవలసిన ఏ దేవుడూ లేడు' అన్న గాంధీ మాటలను మంత్రి ఉటంకించారు. విలువలు లేని రాజకీయాలు చేయరాదన్న అంశాన్ని చెప్పడానికి మంత్రి ఈ సూక్తిని గుర్తు చేశారు. వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని ప్రస్తావించే సందర్భంలో.. 'యథా బీజం వినా క్షేత్రం.. ముష్టం భవతి నిష్ఫలం' అనే సంస్కృత శ్లోకాన్ని వినిపించారు. 'ఎంత సారవంతమైన నేలయినా.. ఎంత బాగా దున్నినా.. ఎంత చేయి తిరిగిన రైతయినా.. విత్తనం వేయకపోతే పంట పండదు' అనేది ఈ సంస్కృత శ్లోకం అర్థమని వివరించారు. 'జగనన్న అమ్మ ఒడి' పథకాన్ని ప్రకటించే ముందు 'సరస్వతీ నమస్తుభ్యం! వరదే కామరూపిణీ! విద్యారంభం కరిష్యామి! సిద్ధిర్భవతుమే సదా!!' అనే శ్లోకాన్ని ఉటంకించారు. 'పక్షిగాం బలమాకాశం.. మత్స్యానాం ఉదకం బలం' అనే సంస్కృత శ్లోకం చదివిన ఆయన 'పక్షలకు ఆకాశమే బలం. చేపలకు నీళ్లే బలం, మరి పిల్లలకు..

శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు వస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

అమ్మ ఒడే బలం' అని వివరించారు. ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొని తమ బిడ్డలను బాగా చదవించుకోవాలని, వారి జీవితాలను కొత్తగా నిర్మించాలన్న సంకల్పం గల అమ్మలకు రాష్ట్రంలో కొదవ లేదు. ఆ తల్లుల ప్రేరణే ఈ ప్రభుత్వానికి బలం. పిల్లలను చదువుల బాట పట్టించి వారి రాతను తిరగ రాయాలనుకునే ప్రతి తల్లికీ ఈ ప్రభుత్వం నిండు హృదయంతో నమస్కరిస్తోంది. వారి సంకల్ప బలానికి అవసరమైన వనరులు, తోడ్పాటు అందించడం మా బాధ్యతని చాటుతోంది' అని మంత్రి వివరించారు.

పురాణేతిహాసాలతో..

'రామాయణంలో ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రానికి లక్ష్మణుడు కూలిపోయినప్పుడు.. ఆయనను బతికించడానికి సంజీవని కోసం వెళ్లిన ఆంజనేయస్వామి ఆ మూలిక దొరక్క పర్వతాన్నే మోసుకొచ్చారు. అందులో ఉన్న మూలికతో లక్ష్మణుణ్ని బతికించారు. ఇలా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అపర సంజీవని లాంటిది' అని ఆర్థిక మంత్రి ప్రకటించగానే.. ట్రెజరీ బెంచి సభ్యులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. 'ఈ ప్రభుత్వానికి కులం లేదు. మతం లేదు. ప్రాంతం లేదు. పార్టీలు అసలే లేవు. అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం, అందరికీ సంక్షేమం, అందరికీ అభ్యున్నతి సర్కారు లక్ష్యాలని మంత్రి పేర్కొన్నారు. 'మనం కార్యోన్ముఖులమై స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు ముందుకు సాగుదాం. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆశిద్దాం.. జైహింద్.. జై ఆంధ్రప్రదేశ్' అంటూ ఆర్థిక మంత్రి ప్రసంగాన్ని ముగించారు. నిర్ణయించిన ముహూర్తం ప్రకారం మధ్యాహ్నం 12.22 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ 1.52 గంటలకు పూర్తి చేశారు.

నవరత్నాలకు అధిక ప్రాధాన్యత

బడ్జెట్‌లో సంక్షేమానికి, నవరత్నాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్రానికి యువ ముఖ్యమంత్రి వచ్చారు కాబట్టి యువతకు సంబంధించిన రంగాలకు మంచి కేటాయింపులు ఉంటాయని అనుకున్నాం. అయితే యువజన సంక్షేమం, క్రీడలకు కేటాయింపులు తగ్గించారు. ఆదాయం ఏవిధంగా వస్తుందో బడ్జెట్‌లో చెప్పలేదు. వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి, ఆదాయం పెరిగే అవకాశం ఉందన్న విషయం ప్రభుత్వం గుర్తించాలి.

-బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్

ఇది ప్రభుత్వ బడ్జెట్టా.. పార్టీ బడ్జెట్టా

ఇది ప్రభుత్వ బడ్జెట్‌లా లేదు, పార్టీ బడ్జెట్‌లా ఉంది. నీటిపారుదల రంగానికి, మైనారిటీ సంక్షేమానికి కేటాయింపులు తగ్గించారు. ఈ బడ్జెట్‌లో సున్నా వడ్డీ రుణాలకు కేవలం రూ. 100 కోట్లే కేటాయించారు.

- నిమ్మల రామానాయుడు, టీడీపీ ఎమ్మెల్యే

బడుగు, బలహీన వర్గాల బడ్జెట్

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ బడ్జెట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రూ.35 వేల కోట్లు కేటాయించడం అద్భుతం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేద, మధ్య తరగతి ప్రజల కోసం మైక్రో లెవల్లో కేటాయింపులు జరిపి, దీన్ని బడుగు, బలహీన వర్గాల బడ్జెట్‌గా తీర్చిదిద్దారు. 15.6 లక్షల దళిత, గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపేలా ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకు పెంచడం శుభపరిణామం. ముఖ్యంగా 11.50 లక్షల కుటుంబాలను ఆదుకునేలా అగ్రిగోల్డ్ బాధితుల కోసం రూ.1,150 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం సీఎం జగన్‌ను ప్రజా ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలుపుతుంది.

- మన్నెం మధుసూదనరావు, దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు

మౌలిక వసతులకు పెద్దపీట

ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం సంతోషించదగ్గ విషయం. వ్యర్థాలను శుద్ధి చేయడానికి పట్టణ ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్న నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. కాలుష్యాన్ని వెదజల్లే వాహనాల స్థానంలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలన్న నిర్ణయం ఈ రంగంలో పెట్టుబడులకు అవకాశాన్ని కల్పిస్తుంది.

- కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) ఏపీ చాప్టర్ చైర్మన్ విజయ్ నాయుడు గల్లా

వ్యవసాయ బోర్లకు రూ.200 కోట్లు

గ్రామాల్లో రైతులు వ్యవసాయ బోర్లు తవ్వుకుంటే వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఆర్థిక సహాయం చేయడానికి బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టే ప్రధానమంత్రి కిసాన్ సంచాయ్ యోజన పథకానికి రూ.312.62 కోట్లు.. డ్వాక్రా మహిళల జీవనోపాధి కోసం ఎన్ఆర్ఎల్ఎం గ్రాంట్‌కు రూ.233.12 కోట్లు కేటాయించారు.



పల్లెకు పండగే!

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.31,564 కోట్లు కేటాయింపు
- ఇందులో గ్రామీణాభివృద్ధికి రూ.23,271 కోట్లు..
- పంచాయతీరాజ్‌కు రూ.8,293 కోట్లు
- గత ఏడాది కేటాయింపుల కంటే ఇది రూ.8,125 కోట్లు అత్యధికం
- ఉపాధి హామీ కింద అదనంగా రూ.3,126 కోట్లు..
- గ్రామీణ మంచినీటి సరఫరాకు రూ.2,234 కోట్లు..
- వైఎస్సార్ రైతు భరోసా ద్వారా బోర్లకు రూ.200 కోట్లు కేటాయింపు

సాక్షి, అమరావతి : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో నిధుల వరద పారించింది. ఈ ఒక్క శాఖకే రూ.31,564 కోట్లు కేటాయించి గ్రామాల అభివృద్ధి విషయంలో తన చిత్తశుద్ధిని చాటిచెప్పింది. వీటిలో రూ.23,271 కోట్లు గ్రామీణాభివృద్ధికి, రూ.8,293 కోట్లు పంచాయతీరాజ్‌కు కేటాయించింది. 2018-19లో చంద్రబాబు సర్కారు కేటాయించిన మొత్తం కంటే ఇది రూ.8,125 కోట్లు అధికం. అలాగే, మండల పరిషత్‌ల నిర్వహణకు ఇచ్చే నిధులను కూడా సర్కారు భారీగా పెంచింది. గత ప్రభుత్వ హయాంలో ఇందుకు రూ.572 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది వైఎస్సార్‌సీపీ సర్కారు ఆ మొత్తాన్ని రూ.696 కోట్లకు పెంచింది. గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధులను కూడా రూ.443 కోట్ల నుంచి రూ.568 కోట్లకు పెంచింది.

లింకు రోడ్ల నిర్మాణానికి..

గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా లింకు రోడ్ల నిర్మాణానికి రూ.350 కోట్లతో పాటు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో చేపట్టే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా మరో రూ.376 కోట్లు కేటాయించారు.

అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరాను పర్యవేక్షించే ఆర్‌డబ్ల్యూఎస్‌కు మొత్తం రూ.2,234 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఇదిలా ఉంటే.. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ఉపాధి హామీ పథకం అమలుకు రూ.3,126 కోట్లు, ఈ నిధులతో వివిధ శాఖలతో అనుసంధానం చేసుకుంటూ చేపట్టే కార్యక్రమాలకు మరో రూ.500 కోట్లు కేటాయించారు. ఈ పథకం కింద ఉపాధి పొందే కూలీలకు కేంద్ర ప్రభుత్వమే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేస్తోంది. దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి నిధులను కేటాయించింది.

రవాణా, ఆర్ అండ్ బీకి 6,202.98 కోట్ల రూపాయలు

రవాణా, ఆర్అండ్బీ శాఖలకు బడ్జెట్‌లో రూ. 6,202.98 కోట్లు కేటాయించారు. గతేడాది బడ్జెట్ కంటే ఇది 31.88 శాతం అధికం. గత ప్రభుత్వం రవాణా శాఖకు సంబంధించి 2018-19లో రూ. 207.66 కోట్లు కేటాయించి కేవలం రూ. 107.78 కోట్లు ఖర్చు చేసింది. ఈ దఫా బడ్జెట్‌లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏకంగా రూ. 651.98 కోట్లు కేటాయించింది. అలాగే ఆర్అండ్బీకి 2018-19లో రూ. 4,495.78 కోట్లు కేటాయించి.. రూ. 2,492.02 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ బడ్జెట్‌లో రూ. 5,551 కోట్లు కేటాయింపులు చేశారు. జాతీయ రహదారులు మరమ్మతులు, ప్రకృతి వైపరీత్యాల మరమ్మతులు, సెంట్రల్ రోడ్ ఫండ్‌కు అనుసంధానించే కార్యక్రమాలకు రూ. 400.74 కోట్లు, ఏపీఆర్డీసీ నిర్వహించే రాష్ట్ర రహదారులకు రూ. 299.01 కోట్లు ఇచ్చారు. రహదారి భద్రతకు రూ. 50 కోట్లు ఇచ్చారు. రవాణా శాఖ ప్రధాన కార్యాలయానికి రూ. 68.12 కోట్లు, జిల్లా కార్యాలయాల నిర్మాణాలకు రూ. 123.83 కోట్లు కేటాయించారు.

విద్యుత్ వెలుగులు

బడ్జెట్‌లో కేటాయింపు	గత సర్కారు కన్నా అధికం	9 గంటల విద్యుత్ కోసం	ఆక్వా రంగానికి సబ్సిడీ
రూ.6,861 కోట్లు	63 శాతం	రూ.4,525 కోట్లు	రూ.475 కోట్లు

సాక్షి, అమరావతి : ప్రజలకు వెలుగులు పంచే ఇంధన శాఖకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చింది. ఇందుకు అనుగుణంగానే భారీగా కేటాయింపులు చేసింది. మునుపెన్నడూ లేని విధంగా 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.6861.03 కోట్లు కేటాయించింది. గత ప్రభుత్వ హయాంలోని కేటాయింపులతో పోలిస్తే ఇది 63.62 శాతం ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. అనుకున్న విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందుకు బడ్జెట్‌లో రూ.4,525 కోట్లు ప్రతిపాదించింది. వాస్తవానికి గత ప్రభుత్వం ఐదేళ్లుగా ఏడు గంటల విద్యుత్ ఇస్తున్నప్పటికీ ఇవ్వాల్సిన సబ్సిడీలో కోత పెట్టింది. దీనివల్ల డిస్కమ్‌లు నష్టాల పాలయ్యాయి.

'ఆక్వా' విద్యుత్ సబ్సిడీకి రూ.475కోట్లు

ఆక్వా సాగు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించింది. ఈ రంగానికి యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తూ ఇటీవల జీవో జారీచేసింది. ఇందుకు వినియోగమయ్యే విద్యుత్ మొత్తానికి సబ్సిడీ కింద రూ.475 కోట్లు కేటాయించింది. నిజానికి రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లు అన్నీ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలే. ఇవి ప్రభుత్వ అనుమతితో స్వతంత్రంగా ఆర్థిక కార్యకలాపాలు కొనసాగిస్తాయి. అయితే, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలకు డిస్కమ్‌లు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. ఈ మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ కింద విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇవ్వడం ఆనవాయితీ. ఈ మొత్తాన్ని ప్రభుత్వాలు నిజాయితీగా బడ్జెట్లో పెట్టాలి. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రతీఏటా సబ్సిడీకి కోత పెడుతోంది. కానీ. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ఆక్వా విద్యుత్ సబ్సిడీకి బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపులు చేసింది.

గత ఐదేళ్లుగా ప్రభుత్వ సబ్సిడీ పరిస్థితి ఇదీ! (బడ్జెట్ రూ. కోట్లల్లో)

	ఏపీఈఆర్‌సీ అంచనా	బడ్జెట్ కేటాయింపు	ఖర్చు చేసింది
2014-15	2,525	2,525	2,525
2015-16	3,600	3,186	3,186
2016-17	3,951	3,000	2,923
2017-18	3,700	3,300	2,750
2018-19	6,030	2,500	1,250
2019-20	6,861.03	6,861.03	--

సామాజిక న్యాయానికి ముందడుగు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా ముందడుగు వేయడం సంతోషకరం. ప్రత్యేక హోదా కోసం ఒకవైపు పోరాడుతూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించేలా సీఎం వైఎస్ జగన్ చేస్తున్న కృషి మరువలేనిది. వ్యవసాయ రంగానికి, ఆరోగ్యశ్రీకి ఈ బడ్జెట్‌లో మంచి కేటాయింపులు చేయడం శుభ పరిణామం.

– గూడురు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వరప్రసాద్

చెప్పినవన్నీ బడ్జెట్‌లో పెట్టారు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏవైతే చెప్పారో అవన్నీ బడ్జెట్‌లో పెట్టారు. పల్నాడు ప్రాంతంలోని గురజాల వంటి వెనుకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజి కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్ రూపొందించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బీసీల సంక్షేమానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం.

–ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

కేటాయింపులు అంతంతమాత్రమే

బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. వడ్డీలేని రుణాలపై హడావుడి చేసి బడ్జెట్‌లో వంద కోట్లు కేటాయించారు. జలవనరులకు కేటాయింపులు వెయ్యి కోట్లకు తగ్గించారు. సాంఘిక సంక్షేమానికి నిధులు తగ్గించారు. వ్యవసాయ రంగానికీ కేటాయింపులు అంతంతమాత్రమే. ప్రజా పథకాలకు వైఎస్సార్, వైఎస్ జగన్ తప్ప వేరే పేర్లు లేవా?. కొన్ని పథకాలను రద్దు చేసి ప్రజలను రోడ్డున పడేస్తున్నారు.

– యనమల రామకృష్ణుడు, మండలిలో టీడీపీ ఫ్లోర్ లీడర్

పారిశ్రామిక ప్ర'గతి'ని మార్చేలా కేటాయింపులు

- రూ. 3,986.05 కోట్లు ప్రకటించిన ప్రభుత్వం
- గత ప్రభుత్వ ఖర్చుతో పోలిస్తే 83 శాతం అదనం
- కడప స్టీల్ ప్లాంటుకు రూ. 250 కోట్లు
- పారిశ్రామిక రాయితీలకు రూ. 573.60 కోట్లు
- ఎంఎస్ఎమ్ఈలకు రూ. 400 కోట్లు
- ఐటీ రంగానికి రూ. 453 కోట్లు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే విధంగా బడ్జెట్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేసింది. 2019-20 సంవత్సరానికి పరిశ్రమలు, పెట్టుబడులకు రూ. 3,986.05 కోట్లు కేటాయించింది. 2018-19 బడ్జెట్ (సవరించిన అంచనాలు)లో కేటాయించిన రూ. 2,178.09 కోట్లతో పోలిస్తే 83 శాతం అదనంగా ఇవ్వడం గమనార్హం. వైఎస్సార్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న కడప ఉక్కు కర్మాగారానికి రూ. 250 కోట్లు, ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి రూ. 360 కోట్లు, పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ. 573.60 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. ఎన్నడూ లేని విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి రూ. 400 కోట్లు కేటాయించారు. ఇందులో ఎంఎస్ఎంఈలకు మౌలిక వసతులు కల్పించడానికి రూ. 200 కోట్లు, ప్రోత్సాహకాలకు రూ. 200 కోట్లు ఇచ్చారు. కీలకమైన విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు రూ. 200 కోట్లు కేటాయించారు. ఐటీ రంగానికి రూ. 453.56 కోట్లు ప్రకటించారు. 2018-19లో బడ్జెట్‌లో ఐటీ రంగానికి రూ. 1,006.90 కోట్లు కేటాయించిన గత ప్రభుత్వం వాస్తవంగా కేవలం రూ. 464.02 కోట్లు మాత్రమే వ్యయం చేసింది. అలాగే పరిశ్రమల రంగానికి రూ. 4,021.47 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పి కేవలం రూ. 2,178.09 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది.

> పాలు కావాల్సిన వారికి పాలే ఇవ్వాలి. ఏనుగునిస్తే ఉపయోగం ఏమిటి? నిరుద్యోగులకు కంటితుడుపు భృతుల కన్నా పని కల్పించడం అవసరం.

ఆర్టీసీని ఆదుకునే దిశగా

బడ్జెట్‌లో రూ.1,572 కోట్లు కేటాయింపు

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రూ.400 కోట్లు

ఉమ్మడి ఏపీలో కూడా ఇంత కేటాయింపుల్లేవ్

ఎకో ఫ్రెండ్లీగా ప్రజా రవాణా వ్యవస్థ

సాక్షి, అమరావతి: ఆర్టీసీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ.1,572 కోట్లను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీకి కేటాయించిన మొత్తం కంటే ఇది అధికమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. చంద్రబాబు హయాంలో ఆర్టీసీకి వరుసగా రూ.367 కోట్ల నుంచి రూ.554 కోట్ల వరకు మాత్రమే బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. అది కూడా రాయితీలకు, బస్సుల కొనుగోలు, ప్రభుత్వ గ్యారంటీ రుణాలకు సంబంధించి ఈ కేటాయింపులు చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఏకంగా రూ.1,572 కోట్లు కేటాయించటం.. అప్పులు, నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీకి ఊరట దక్కినట్లే. ఆర్టీసీకి సహాయం కింద రూ.వెయ్యి కోట్లు, ఆయా వర్గాలకు ఇచ్చే రాయితీ పాస్‌లకు రూ.500 కోట్లు, బస్సుల కొనుగోలుకు రూ.50 కోట్లు, ఇతర అవసరాలకు రూ.22 కోట్లు కేటాయించారు. గత ఐదేళ్లలో రాయితీ పాస్‌ల రీయింబర్స్‌మెంట్‌కు రూ.118 కోట్ల నుంచి రూ.290 కోట్ల వరకు కేటాయించగా.. ఈసారి రూ.500 కోట్లు కేటాయించడంతో ఆర్టీసీకి భారం తగ్గింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మూడు నెలల్లో ఆ కమిటీ నివేదిక సమర్పించాలని ఆదేశాలిచ్చారు. ఈలోగా ఆర్టీసీకి వెసులుబాటు కల్పించేందుకు బడ్జెట్‌లో భారీ మొత్తాన్ని కేటాయించారు.

గత కేటాయింపులు ఇలా సంవత్సరం కేటాయింపులు (రూ.కోట్లలో)



ఎకో ఫ్రెండ్లీగా ప్రజా రవాణా వ్యవస్థ

రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను ఎకో ఫ్రెండ్లీగా మారుస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటించారు. దశల వారీగా విద్యుత్ బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో మోనో రైల్ ప్రాజెక్ట్ అమలు చేస్తామని కూడా ఆర్థిక మంత్రి తెలిపారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రూ.400 కోట్లు

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వారి సంక్షేమానికి రూ.400 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. పాదయాత్ర సందర్భంగా ఏలూరు బహిరంగ సభలో తాము అధికారంలోకి రాగానే.. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తానని సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఆ మేరకు మొదటి బడ్జెట్‌లోనే కేటాయింపులు చేశారు.

న్యాయవాదులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు

ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వాటిని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం ట్రస్ట్‌కు రూ.100 కోట్లు, జూనియర్ న్యాయవాదుల స్కాలర్‌షిప్ నిమిత్తం రూ.10 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు. న్యాయవాదుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసిన కొద్దిరోజుల్లోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం హర్షణీయం.

– గంటా రామారావు, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్

ఇది పూర్తిగా సంక్షేమ బడ్జెట్: ఎమ్మెల్సీలు

సాక్షి, అమరావతి: కొత్త ప్రభుత్వం కొత్త బడ్జెట్‌ను కొత్త ఆశలతో ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా సంక్షేమ బడ్జెట్‌గా కనబడుతోందని పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఉద్ఘాటించారు. శాసన మండలిలో శుక్రవారం ప్రవేశ పెట్టిన సాధారణ, వ్యవసాయ బడ్జెట్‌పై అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రమణ్యం, కేఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. విఠపు మాట్లాడుతూ ఈ బడ్జెట్ పూర్తిగా సంక్షేమం వైపు ప్రయాణిస్తుందన్నారు. విద్యారంగానికి గత బడ్జెట్ కేటాయింపుల కంటే ఒక శాతం పెరిగిందని చెప్పారు. కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో నవరత్నాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాల కల్పనపై స్పష్టత ప్రకటించి ఉంటే బాగుండేదన్నారు. యండపల్లి మాట్లాడుతూ వ్యవసాయ, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ కేటాయించడం మంచి పరిణామమని తెలిపారు. కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం, విద్యా, వైద్యానికి ఎక్కువ కేటాయింపులు చేయడం అభినందించదగ్గ పరిణామన్నారు.

తగ్గిన ఐటీ ఎగుమతులు

- రూ.690 కోట్ల నుంచి రూ.574 కోట్లకు తగ్గుదల
- హస్తకళల ఎగుమతులు రూ.9,078 కోట్ల నుంచి రూ.1,419 కోట్లకు ఢమాల్
- సామాజిక ఆర్థిక సర్వేలో వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రానికి ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయంటూ మాజీ ఐటీ మంత్రి నారా లోకేష్ చేసుకున్న ప్రచారం వట్టిదని సామాజిక ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. గడిచిన ఏడాది తగ్గిన ఐటీ ఎగుమతుల విలువే దీనికి నిదర్శనం. 2017-18లో రాష్ట్రం నుంచి రూ.690 కోట్ల విలువైన ఐటీ ఎగుమతులు జరిగితే 2018-19లో కేవలం రూ.574 కోట్లే జరిగినట్లు ఈ సర్వే వెల్లడించింది. ముఖ్యంగా హస్తకళ ఎగుమతుల్లో భారీ క్షీణత చోటు చేసుకుంది. 2017-18లో 9,078 కోట్లుగా ఉన్న హస్తకళ ఎగుమతులు 2018-19లో ఒక్కసారిగా రూ.1,419 కోట్లకు పడిపోయాయి. ఇదే సమయంలో తయారీ రంగ వస్తువుల ఎగుమతులు రూ.563.21 కోట్ల నుంచి రూ.98.75 కోట్లకు తగ్గిపోయాయి. లెదర్, ఇతర సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు సైతం రూ.17,955.78 కోట్ల నుంచి రూ.16,229.49 కోట్లకు పడిపోయాయి. అయితే ఔషధాలు, ఖనిజాలతోపాటు టెక్స్‌టైల్స్, ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్ ఎగుమతులు పెరగడంతో మొత్తం మీద ఎగుమతుల్లో 16.96 శాతం వృద్ధి నమోదైంది. మొత్తంగా 2017-18లో రూ.84,640.56 కోట్లుగా ఉన్న రాష్ట్ర ఎగుమతుల విలువ 2018-19 నాటికి రూ.98,983.95 కోట్లకు పెరిగింది.

మత్స్యకారుల అభ్యున్నతికి రూ.300 కోట్లు

ఇందులో వేట విరామ సాయానికి రూ.200 కోట్లు

హార్బర్లలో మౌలిక సదుపాయాల మెరుగుకోసం రూ.100 కోట్లు

1.17 లక్షల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి

సాక్షి, అమరావతి: మత్స్యకారుల అభ్యున్నతికి తాజా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. వారికోసం రూ.300 కోట్లను కేటాయించింది. ఇందులో భాగంగా రూ.200 కోట్లను సముద్రంలో వేటను నిషేధించిన సమయంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు కేటాయించింది. మరో రూ.100 కోట్లను రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్‌ల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఖర్చు చేయనుంది. తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ, నెల్లూరు జిల్లా జువ్వలపాలెం, ప్రకాశం జిల్లా ఓడరేవు, గుంటూరు జిల్లా నిజాంపట్నం ఓడరేవుల్లోని జెట్టీల నిర్మాణాలు, మరమ్మతులకు ఈ నిధులను ఉపయోగిస్తారు. అలాగే ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు రాష్ట్ర ప్రభుత్వం సముద్రంలో చేపల వేటను నిషేధిస్తుంది. ఆ సమయంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం వేట విరామ సాయం అందిస్తోంది. ఒక్కో కుటుంబానికి టీడీపీ ప్రభుత్వం రూ.4 వేలను మాత్రమే అందిస్తూ వచ్చింది. ఈ మొత్తం అరకొరగా ఉందని, తమను ఆదుకోవాలంటూ మత్స్యకార కుటుంబాలు ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్‌కు విజ్ఞప్తి చేశాయి. దాంతో వేట విరామ సాయాన్ని రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీని నిలబెట్టుకుంటూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. మత్స్యకార కుటుంబాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వచ్చే ఏడాది జనవరి నుంచి వేట విరామసాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనితోపాటు మత్స్యకారుల డీజిల్ సబ్సిడీ చెల్లించేందుకు ఈ నిధులు కేటాయించారు. ఈ నిధుల కేటాయింపుతో 1,17,053 మత్స్యకార కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి.

పింఛన్ల బడ్జెట్ మూడింతలు

ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ నెలలకు పింఛన్లకు ఖర్చు చేసింది	అక్టోబరు వరకు నాలుగు నెలల పాటు పాత పింఛన్ల సంఖ్యకు అయ్యే ఖర్చు	11.20 లక్షల కొత్త పింఛన్ల మంజూరు తర్వాత చెల్లించే మొత్తం	ఈ ఏడాది పింఛన్ల కోసం వైఎస్ జగన్ సర్కార్ కేటాయించిన మొత్తం
రూ. 3,274 కోట్లు	రూ.4,964 కోట్లు	రూ.7,510 కోట్లు	రూ. 15,746 కోట్లు

సాక్షి, అమరావతి: ఇచ్చిన మాట ప్రకారమే.. కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీల తారతమ్యం లేకుండా అర్హులందరికీ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం శుక్రవారం బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే గత ప్రభుత్వం కేటాయించిన దానికి మూడు రెట్లు అధికంగా కేటాయించింది. చంద్రబాబు సర్కార్ గత ఐదేళ్లలో ఏడాదికి సరాసరిన పింఛన్ల కోసం రూ.5,508 కోట్లు చొప్పున ఖర్చు పెడితే, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది రూ.15,746.58 కోట్లు ఖర్చు చేయడానికి కేటాయింపులు చేసింది. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలన్న లక్ష్యంతో కొత్తగా 11.20 లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేసే ఉద్దేశంలో ఉన్న ప్రభుత్వం.. అందుకోసం ముందుగానే బడ్జెట్ కేటాయింపులను కూడా చేసేసింది. ఎన్నికల ముందు నవరత్నాల హామీలలో భాగంగా జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజే పింఛను మొత్తాన్ని ఇప్పటికే రూ. 2,250ల పెంచుతూ సంతకాలు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు పింఛను మంజూరుకు కనీస వయస్సును 65 నుంచి 60 ఏళ్లకు తగ్గిస్తూ కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన చేశారు. ఈ నిర్ణయం వల్ల 5,39,823 మందికి కొత్తగా పింఛను పొందే అర్హత వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి తోడు గత ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలతో అన్యాయం జరిగిన అర్హులకూ శ్యాచురేషన్ పద్ధతిలో పింఛన్లు మంజూరు చేస్తే మరో 5.80 లక్షల మంది కొత్తగా అర్హులవుతారని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారుల అంచనా.

గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్ల కోసం చేసిన ఖర్చు (రూ. కోట్లలో)



సామాజిక ఆర్థిక సర్వే 2018 2019

నిత్యావసర వస్తువుల్లో కొన్ని ధరలు బాగా పెరిగి సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తే మరికొన్ని వస్తువుల ధరలు తగ్గడం ద్వారా స్వల్ప ఉపశమనాన్ని పొందారు. 2017-18 ఏప్రిల్-మార్చి మధ్య కాలంలో రూ. 80.78గా ఉన్న ద్వితీయ శ్రేణి ఎండుమిర్చి ధర ఇప్పుడు రూ. 105.84కి ఎగబాకింది. అంటే ఏడాది కాలంలో మిర్చి ధర ఏకంగా 31.02 శాతం పెరిగింది. చింతపండు (పిక్క తీయనిది) రూ. 119.24 నుం రూ. 133.82కు పెరిగింది. గతేడాదితో పోల్చితే బియ్యం రేట్లు స్వల్పంగా పెరగ్గా, కందిపప్పు, వేరుశనగ నూనె ధరలు తగ్గాయి.

మిర్చి ధరల ఘాటు.. సామాన్యుల విలవిల

జానెడు జాగా కోసం జీవితమంతా కష్టపడుతున్నారు

"పక్షికి గూడు ఉంటుంది.. మృగాలకు గుహలు ఉంటాయి. చిన్న చీమ కూడా పుట్ట ఏర్పాటు చేసుకుంటుంది. కానీ ఓ నీడంటూ లేని దురదృష్టకరమైన పరిస్థితి మనిషిదే. అందులోనూ పేదలు, నిరుపేదలు జానెడు జాగా కోసం జీవితమంతా కష్టపడుతున్నారు."

- బడ్జెట్ ప్రసంగంలో బుగ్గన

ఇళ్లకు అగ్రపీఠం

వైఎస్సార్ గృహ నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.9,785.75 కోట్లు కేటాయింపు

గ్రామీణ గృహ నిర్మాణాలకు రూ.3,617.37 కోట్లు

పట్టణ గృహ పథకానికి రూ.6,168.38 కోట్లు

సాక్షి, అమరావతి: వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఇందుకు 2019-20 బడ్జెట్‌లో రూ.9,785.75 కోట్లు కేటాయించింది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు రూ.3,617.37 కోట్లు, పట్టణ గృహ నిర్మాణ పథకానికి రూ.6,168.38 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో 91,119, గ్రామీణ ప్రాంతాల్లో 7,04,916 ఇళ్లు మాత్రమే నిర్మించగా.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రానున్న ఐదేళ్ల కాలంలో 25 లక్షల గృహాలు నిర్మించాలని నిర్ణయించింది. ఆ ఇళ్లను పేదలు భవిష్యత్ అవసరాల కోసం తనఖా పెట్టుకునేందుకు వీలుగా హక్కు పత్రాన్ని కుటుంబంలోని మహిళ పేరుతో ఇస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

పథకాల వారీగా కేటాయింపులు ఇలా

ఈ ఆర్థిక సంవత్సరంలో వైఎస్సార్ గృహ వసతి పథకం కోసం రూ.5,000 కోట్లు, పట్టణాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అమలుకు రూ.1,540 కోట్లు, వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం కింద బలహీన వర్గాల ఇళ్ల నిర్మాణానికి రూ.1,280.29 కోట్లు, వైఎస్సార్ అర్బన్ హౌసింగ్ పథకానికి రూ.వెయ్యి కోట్లు, గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజనకు రూ.565.25 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల పేరిట గత ప్రభుత్వం వివిధ సంస్థల్లో తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు రూ.250 కోట్లు, బలహీన వర్గాల గృహ నిర్మాణానికి రూ.150.21 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

ఐదేళ్లలో కేటాయింపులు, ఖర్చు చేసిన మొత్తాల వివరాలిలా..

ఆర్థిక సంవత్సరం	బడ్జెట్‌లో కేటాయించింది	ఖర్చు చేసిన నిధులు (రూ.కోట్లలో)
2014-15	808	298.04
2015-16	897	551.43
2016-17	1,132.83	1,344.83
2017-18	1,457	1,604.03
2018-19	3,734.60	3,189.59
2019-20	9,785.75	---------

గ్రామ-వార్డు సచివాలయాలకు కేటాయింపులు (రూ. కోట్లలో)

గ్రామ వలంటీర్లు 720.00	గ్రామ సచివాలయాలు 700.00
మున్సిపల్ వార్డు వలంటీర్లు 280.00	మున్సిపల్ వార్డు సచివాలయాలు 180.00
ఏపీఐఐసీ 360.00	కడప స్టీల్ ప్లాంట్ 250.00
పరిశ్రమల ప్రోత్సాహక ! రాయితీలు 573.60	పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి 250.00
సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల రాయితీ 200.00	సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల వసతుల అభివృద్ధి 200.00

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయింపుల వివరాలు..

పథకం	కేటాయింపులు (రూ.కోట్లలో)
ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ	700.00
రాజధానిలో అవసరమైన మౌలిక వసతులు	500.00
ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి	500.00
ఉపాధి హామీ అనుసంధాన నిధులు	500.00
పీఎంజేవై కింద పంచాయతీరాజ్ రోడ్లు	376.35
పంచాయతీరాజ్ రోడ్లు	350.00
విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్	200.00
న్యూ రైల్వే లైన్లు (50 శాతం)	185.00
ఆర్‌డీఎఫ్‌లో పంచాయతీరాజ్ రోడ్లు	150.00
స్మార్ట్ సిటీలు	150.00
కడప యూనిటీ ప్రాజెక్టులు	120.00
పట్టణాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులు	100.00
పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ	100.00
అమరావతి-అనంతపురం జాతీయ రహదారి	100.00
సీఎం కాల్ సెంటర్	73.33
రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ	71.90
కేపిటల్ లీజియన్ సోషల్ సెక్యూరిటీ నిధి	65.00
మున్సిపల్ ఎన్నికలు	60.00
మంగళగిరి మోడల్ టౌన్‌గా అభివృద్ధి	50.00
వ్యర్థాల నిర్వహణ	50.00
అమరావతి కేపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు	50.00

వార్డు వలంటీర్లు, సచివాలయాలకు రూ.460 కోట్లు

సాక్షి, అమరావతి: పట్టణాలు, నగరాల్లోని ప్రజలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, సకాలంలో అందుబాటులోకి తీసుకురావడానికి కొత్తగా ప్రవేశపెట్టిన వార్డు వలంటీర్లు, సచివాలయాల వ్యవస్థకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌లో రూ.460 కోట్లు కేటాయించారు. పట్టణాల్లోని బహుళ అంతస్తుల భవనాలు, అపార్టుమెంట్లు ఉన్న ప్రాంతాల్లో ప్రతీ 50 కుటుంబాలకు ఒక వలంటీర్, ఇతర ప్రాంతాల్లో ప్రతీ100 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గత నెల 24 నుంచి జూలై 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. దాదాపు 81 వేల వార్డు వాలంటీర్లను నియమించేందుకు మున్సిపల్ అధికారులు రెండు రోజుల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నియమితులు కానున్న ఈ వార్డు వలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు, నెలవారీ వేతనాలకు రూ.280 కోట్లను కేటాయించారు. వార్డు వలంటీర్‌కు ప్రభుత్వం నెలకు రూ.5 వేలను గౌరవ వేతనంగా చెల్లించనుంది. అదే విధంగా వార్డు సచివాలయాల ఏర్పాటు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.180 కోట్లు కేటాయించారు. పట్టణాలు, నగరాల్లోని వార్డుల్లో కనిష్టంగా 4 వేలు, గరిష్టంగా 6 వేలు జనాభా ఉండే ప్రాంతాల్లో ఒక్కో సచివాలయం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సచివాలయాలను అందుబాటులో ఉన్న అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాలల్లోని ఒక గదిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇవి లేని ప్రాంతాల్లో ఒక గదిని అద్దెకు తీసుకోవాలని ఆదేశించింది. ఈ అద్దెల చెల్లింపు, సచివాలయాల్లోని సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్ కొనుగోలుకు బడ్జెట్‌లో రూ.180 కోట్లు కేటాయించారు.

పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం

- రూ. 6,587.09 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- వైఎస్సార్ అర్బన్ హౌసింగ్‌కు రూ. 1,000 కోట్లు
- స్వయం సహాయక గ్రూపులకు వడ్డీ లేని రుణాలకు రూ. 648 కోట్లు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకానికి రూ. 1,540 కోట్లు
- అమృత్, స్మార్ట్ సిటీలకు రాష్ట్ర వాటా నిధులు
- మోడల్ టౌన్‌గా మంగళగిరి

సాక్షి, అమరావతి: పట్టణాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈ బడ్జెట్‌లో రూ. 6,587.09 కోట్లు కేటాయించింది. పట్టణాల్లోని స్వయం సహాయక గ్రూపులకు వడ్డీ లేని రుణాలకు రూ.648 కోట్లు, వైఎస్సార్ అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకానికి రూ.1,540 కోట్లు, ఏపీ టిడ్కోకు రూ.300 కోట్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.35 కోట్లు, షెడ్యూల్ కులాల వర్గాలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 200 కోట్లు కేటాయించారు. స్మార్ట్ సిటీల నిర్మాణాలకు రాష్ట్ర వాటాగా రూ.150 కోట్లు, అమృత్ స్కీంకు రూ.373 కోట్లు ఇచ్చారు. పట్టణాభివృద్ధి సంస్థలకు రూ.50 కోట్లను, మంగళగిరిని మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేయడానికి రూ.50 కోట్లు కేటాయించారు. పట్టణాలు, నగరాల్లోని పేదరిక నిర్మూలనకు రూ.23 కోట్లు, విజయవాడ, విశాఖలోని మెట్రోరైల్ ప్రాజెక్టు పనులకు రూ.10 కోట్లు, ప్రజారోగ్య విభాగంలో ఉన్న ఔట్‌సోర్సింగ్ హెల్త్ వర్కర్స్ అలవెన్స్‌కు రూ.90 కోట్లు, మున్సిపాల్టీల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.100 కోట్లు, ఎన్నికల ఖర్చుకు రూ.60 కోట్లు, గుంటూరు సిటీలోని భూగర్భ డ్రైయిన్ల నిర్మాణాలకు రూ. 10 కోట్లు, మున్సిపాల్టీల్లోని స్ట్రామ్ వాటర్ ప్రాజెక్టులకు రూ.10 కోట్లు, మున్సిపల్ స్కూల్స్, నగర పంచాయతీల్లోని మౌలిక వసతుల కల్పనకు రూ.80 కోట్లు కేటాయించారు. గతేడాది టీడీపీ ప్రభుత్వం రూ.7,740.81 కోట్లు కేటాయించి వాటిని పలు పథకాలకు మళ్లించింది. నిర్మాణ సంస్థలు పనులు నిలిపివేయడంతో పట్టణాలు సమస్యలతో కునారిల్లుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని నిధులు కేటాయించింది.

ఐదేళ్లలో చంద్రబాబు ఇచ్చినదానికన్నా.. ఈ ఏడాదే అధికం

సాక్షి, అమరావతి : పట్టణ ప్రాంతాల్లోని పొదుపు సంఘాలకు జీరో వడ్డీ పథకం కింద చంద్రబాబు ప్రభుత్వం గత ఐదేళ్లలో ఖర్చుచేసిన మొత్తం కంటే.. చాలా అధికంగా ఈ ఒక్క ఏడాదిలోనే వైఎస్ జగన్ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.648 కోట్లు కేటాయించింది. చంద్రబాబు ప్రభుత్వం గత ఐదేళ్లలో కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అంటే గత ఐదేళ్ల కాలంలో టీడీపీ ప్రభుత్వం చెల్లించిన దానికంటే.. ఈ ఒక్క ఏడాదే వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.134 కోట్లు అదనంగా కేటాయించడం గమనార్హం. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని పొదుపు సంఘాలకు జీరో వడ్డీ పథకం అమలుకు వైఎస్ జగన్ ప్రభుత్వం ఈ ఏడాదికి రూ.1,140 కోట్లు కేటాయించింది. అయితే టీడీపీ ప్రభుత్వం ఏడాదికి సరాసరి రూ.502 కోట్ల చొప్పున గత ఐదేళ్లలో ఖర్చు చేసింది రూ.2,514 కోట్లు మాత్రమే. అంటే.. పట్టణ, గ్రామీణ పొదుపు సంఘాల జీరో వడ్డీలకు వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.1,788 కోట్లు కేటాయించిందన్నమాట.

ఆర్థిక సంవత్సరం	పట్టణ ప్రాంతాల్లో	గ్రామీణ ప్రాంతాల్లో
2014-15	202.11	1338.24
2015-16	162.33	806.02
2016-17	129.21	369.74
2017-18	21.12	0
2018-19	0	0
మొత్తం	514.77	2514
2019-20	648	1140

(గమనిక : గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ పొదుపు సంఘాలకు చెల్లించినట్టు పేర్కొన్న మొత్తాలు.. ఆయా ఆర్థిక సంవత్సరాలకుగాను గత ఐదేళ్ల కాలంలో పలు దఫాలుగా విడుదల చేసినవి. ఉదాహరణకు.. 2015-16 ఆర్థిక సంవత్సరానికి చెల్లించినట్టు పేర్కొన్న రూ.806.02 కోట్లను, 2016-17లో చెల్లించినట్టు పేర్కొన్న రూ.369.74 కోట్లను.. 2017-18లో కొంతమొత్తం, 2018-19లో మరికొంత మొత్తాన్ని విడుదల చేసి చెల్లించారు.)



• జీతాలు పెరిగాయిలా..



ఆదాయం పెంపునకు సహకారం

రూ.200 కోట్ల కేటాయింపు.. పాల ఉత్పత్తిదారుల సంఘాలు, చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ

సాక్షి, అమరావతి : సహకార రంగానికి ఊతమిస్తూ బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. మూతబడిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, నష్టాలతో కొనసాగుతున్న చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు వీటిని కేటాయించారు. వీటి పునరుద్ధరణతో చెరకు, పాడి పశువులను పోషిస్తున్న రైతులకు మేలు జరగనుంది. ప్రస్తుతం ప్రైవేట్ డెయిరీలు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు పాలను కొనుగోలు చేస్తూ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. పశుపోషణ కూడా కష్టమైందని రైతులు ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్ జగన్‌కు మొరపెట్టుకున్నారు. ఆ సమయంలోనే ప్రైవేట్ డెయిరీల గుత్తాధిపత్యాన్ని నిలువరిస్తామని, మూతబడిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను తెరిపిస్తానని, రైతుల నుంచి నేరుగా పాలను కొనుగోలుచేసి లీటరుకు రూ.4ను బోనస్‌గా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మూతపడిన పాల ఉత్పత్తిదారుల సంఘాల పునరుద్ధరణకు రూ.100 కోట్లు కేటాయించారు. ఇవన్నీ సక్రమంగా నడిచేలా ఏడాదిలోగా చర్యలు తీసుకుని, ఆ తర్వాత రైతుల నుంచి నేరుగా ఈ సంఘాలు పాలను కొనుగోలు చేసే ఏర్పాట్లు చేస్తున్నారు.

చక్కెర కర్మాగారాల దశలవారీ పునరుద్ధరణ

సహకార రంగంలోని 10 చక్కెర కర్మాగారాలు నష్టాల్లో కూరుకుపోయాయి. వీటిలో నాలుగు కొనసాగుతుండగా.. ఆరు మూతబడ్డాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో వీటి పరిధిలోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. వీరి బాధలను పరిగణనలోకి తీసుకుని వీటిని దశలవారీగా పునరుద్ధరించేందుకు బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక వైఎస్సార్ కడప జిల్లా పర్యటనకు వెళ్లిన సమయంలో చక్కెర కర్మాగారాన్ని డిసెంబర్‌లోపు పునరుద్ధరిస్తానని అక్కడి రైతులకు జగన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆ కర్మాగారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ కర్మాగారాల పరిధిలో చెరకు పంటను సాగు చేస్తున్న రైతులకు మేలు జరుగుతుందని బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్టు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన వివరించారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.

NO.1 KILO SALE

upto 66% OFF

అద్భుతమైన వస్త్రాలు
సరికొత్త స్టాకుతో...

SOUTH INDIA shopping mall

ఏలూరు రోడ్, జసెంట్ రోడ్ క్రాస్,
విజయవాడ - 2. Ph: 0866 2575900

ఈ ఆషాడంలో

షాపింగ్ కిలోలలో! సంతోషం టన్నులలో!!

తూకం పద్ధతిలో చీరల అమ్మకం
అతి తక్కువ ధరలకే

The Biggest Kg Sale Ever

Pattu Saree ₹1800/kg

Fancy Saree ₹1100/kg

కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ,
బెనారస్, చంధేరీ, భగల్‌పూరీ, సంబల్‌పూరీ, పోచంపల్లి, పైఠాని, కళాంకారి, పటోళ శారీస్

Kashmir Silk Saree ₹995 50% OFF	Pure Linen Sarees 2 pcs. ₹695	Aradhana Print Saree ₹1995 50% OFF
Libas Print Work Saree ₹450 40% OFF	Milk Badam Saree ₹1450 50% OFF	Digital Silk Saree ₹995 30% OFF
Masakali Sarees 2 pcs. ₹595	Barfi Work Saree ₹495 40% OFF	Readymade Chudidars Upto 50% OFF

All Leading Brands: Raymond, Arvind, OCM, Söktas, LinenClub, Giza House — Flat 50% OFF

PURE COTTON SAREES: Karishma, Meena Prints, Sarwodaya Prints, Amit, Sanshar, Joh Rivaaj, Laxmipati, Ambica, Ushal, Kaveri, Anmol Creations, Yukti, Stuti

Exclusive Offers on Men's Wear Brands: FM, U.S. Polo Assn., Wrangler, Louis Philippe, VanHeusen, Allen Solly, Spykar, Killer, Mufti, Park Avenue, Monte Carlo, Benetton, Peter England, VOI, Blackberrys, J. Hampstead, Arrow, Indian Terrain, Parx, Classic Polo, Levi's, Pepe Jeans, Celio, Sin

*Min. Trxn ₹3,500, Max. Cashback ₹1,250 per credit card account. Validity: 06 Jul - 01 Aug'19. T&C Apply

5% EXTRA CASHBACK* SBI card

Now you can shop at southindiaeshop.com

BAJAJ FINSERV Paytm

For more offers Helpline: 77 999 65 656 10am to 8pm

Follow us on: southindiashoppingmalls | #southindiashoppingmall

R.S. Brothers™

బందరు రోడ్, విజయవాడ.
ఫోన్ : 08662499000

విజయవాడలో జబర్దస్త్ ఆఫర్
ఆషాఢం Kg సేల్

తూకం పద్ధతిలో చీరల అమ్మకం
అతి తక్కువ ధరలకే

మరిన్నీ ఆఫర్లకై
HELPLINE: 77 99 22 9000 10am to 8pm

BUTTER SILK SAREES 2pcs. ₹850

ARADHYA SILK SAREE 30% ~~₹895~~ ₹626

T&M DESIGNER SAREE ~~₹1650~~ 70% OFF ₹495

KOLKATA KOTA SAREE 70% ~~₹815~~ ₹245

FANCY PRINTED SAREES WITH WORK BLOUSE 3pcs. ₹500

ANARKALI DRESSES upto 50% OFF

KANCHI SILK SAREES ₹1600/Kg

Kaveri Sarees, Sanjana Designer, Sulakshmi Prints, Viransh, Apple, Lifestyle Sarees, Surmaee, TM, Ambica Fashions, Rajguru — AND MANY MORE CATALOGUE SAREES

BANARAS SILK SAREES ₹900/Kg

FANCY PRINTED SAREE ₹600/Kg

DIGITAL CRAPE PRINTED SAREE ₹500/Kg

60 GRAM CHIFFION SAREES ₹400/Kg

ALL LEADING BRANDS: Arvind, Giza House, LinenClub, Raymond, OCM, Söktas — FLAT 50% OFF

BRANDED: JEANS ₹899; FORMAL TROUSERS ₹799; CASUAL SHIRT ₹899; FORMAL SHIRT ₹799; COTTON TROUSERS ₹999 — MEN'S WEAR 50% OFF

5% EXTRA CASHBACK* SBI card

Upto 70% OFF

1 కాదు, 2 కాదు లక్షల వైరైటీలు
అతితక్కువ ధరలకే

సరికొత్త డిజైన్‌లలో
ధర్మవరం, పోచంపల్లి, ఆరణి, బెనారస్, కంచి, ఉప్పాడ, చంధేరీ, భగల్‌పూరీ, సంబల్‌పూరీ, పైఠాని, కళాంకారి, పటోళ శారీస్

BAJAJ FINSERV Paytm

సాక్షి బిజినెస్
శనివారం
13-7-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
87 ▼	30 ▼
38,736	11,553

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

నాస్‌డాక్	8,232	▲	36
డోజోన్స్	27,239	▲	152
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,506	▼	4
డాక్స్	12,323	▼	9
షాంఘై	2,931	▲	13
నికాయ్	21,686	▲	42

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	భామన్‌కుక్	67.75	69.39
£	బ్రిటన్ పౌండ్	భామన్‌కుక్	84.35	87.60
€	యూరో	భామన్‌కుక్	75.88	78.76
¥	జపాన్ ఎన్ (100)	భామన్‌కుక్	62.05	64.46
AU$	ఆస్ట్రేలియా డాలర్	భామన్‌కుక్	47.09	49.27
S$	సింగపూర్ డాలర్	భామన్‌కుక్	49.63	51.40
SAR	సౌదీ రియాల్	భామన్‌కుక్	17.65	19.36
UAE D	యూఏఈ దిర్హామ్	భామన్‌కుక్	18.07	19.58
¥	చైనా యువాన్	భామన్‌కుక్	9.39	10.75

మెప్పించిన ఇన్ఫీ!

- క్యూ1 లాభం రూ.3,802 కోట్లు; 5.2 శాతం వృద్ధి
- ఆదాయం 13.9 శాతం అప్; రూ.21,803 కోట్లు
- ఈ ఏడాది గైడెన్స్ పెంపు; ఆదాయ వృద్ధి అంచనా 8.5-10%

ఫలితాలను ప్రకటిస్తున్న ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్, సీఎఫ్ఓ నీలాంజన్ రాయ్ (కుడి వ్యక్తి)

బెంగళూరు: దేశంలో రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ ఆశావహ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (2019-20, క్యూ1) కంపెనీ రూ.3,802 కోట్ల కన్సాలిడేటెడ్ (అనుబంధ సంస్థలన్నింటితో కలిపి) నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే క్వార్టర్‌లో లాభం రూ.3,612 కోట్లుగా నమోదైంది. ఇక మొత్తం ఆదాయం కూడా 13.9 శాతం ఎగబాకి రూ.19,128 కోట్ల నుంచి రూ.21,803 కోట్లకు చేరింది. మార్కెట్ విశ్లేషకులు కంపెనీ క్యూ1లో రూ. 3,702 కోట్ల నికర లాభాన్ని, రూ.21,776 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తుందని అంచనా వేశారు. దీనికి మించి ఫలితాలు వెలువడ్డాయి.

సీక్వెన్షియల్‌గా ఇలా...

గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో (2018-19, క్యూ4) నికర లాభం రూ.4,078 కోట్లతో పోలిస్తే సీక్వెన్షియల్‌గా కంపెనీ లాభంలో 6.8% తగ్గుదల నమోదైంది. ఆదాయం మాత్రం 1.2 శాతం పెరిగింది. గతేడాది క్యూ4లో రూ.21,539 కోట్లుగా ఉంది.

గైడెన్స్ అప్...

ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయ వృద్ధి అంచనాను (గైడెన్స్) ఇన్ఫీ పెంచింది. గడిచిన క్వార్టర్ ఫలితాల సందర్భంగా ఈ ఏడాది ఆదాయ వృద్ధి 7.5-9.5% ఉండొచ్చని అంచనా వేయగా.. దీన్ని ఇప్పుడు 8.5-10 శాతానికి పెంచింది. ఇక నిర్వహణ మార్జిన్ గైడెన్స్ 21-23 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.

ఫలితాల్లో ఇతర ముఖ్యాంశాలివీ...

- డాలర్ల రూపంలో కంపెనీ నికర లాభం వార్షిక ప్రాతిపదికన క్యూ1లో 534 మిలియన్ డాలర్ల నుంచి 546 మిలియన్ డాలర్లకు పెరిగింది. 2.3 శాతం వృద్ధి చెందింది. మొత్తం ఆదాయం 2.83 బిలియన్ డాలర్ల నుంచి 3.13 బిలియన్ డాలర్లకు ఎగబాకింది. 12.4 శాతం వృద్ధి సాధించింది.
- క్యూ1లో 2.7 బిలియన్ డాలర్ల విలువైన భారీ స్థాయి కాంట్రాక్టులను ఇన్ఫీ దక్కించుకుంది. 100 మిలియన్ డాలర్ల కేటగిరీలో రెండు కాంట్రాక్టులు, 10 మిలియన్ డాలర్లకు మించిన విభాగంలో ఆరు కాంట్రాక్టులు లభించాయి.
- కంపెనీకి డిజిటల్ విభాగం నుంచి 1,119 మిలియన్ డాలర్ల ఆదాయం క్యూ1లో సమకూరింది. క్రితం ఏడాది ఇదే క్వార్టర్‌తో పోలిస్తే 41.9 శాతం ఎగసింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఈ విభాగం వాటా 35.7 శాతానికి చేరింది.
- ఇంధనం-యుటిలిటీస్ విభాగం ఆదాయం 4.7 శాతం(సీక్వెన్షియల్), కమ్యూనికేషన్ 4.6 శాతం చొప్పున వృద్ధి చెందాయి.
- ఇక ప్రాంతాల వారీగా చూస్తే... ఉత్తర అమెరికా నుంచి ఆదాయం సీక్వెన్షియల్‌గా 3 శాతం వృద్ధి చెందింది. మిగత దేశాల నుంచి ఆదాయంలో 2.3 శాతం వృద్ధి నమోదైంది.
- కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య ఈ ఏడాది జూన్ చివరినాటికి 2,29,029కి చేరింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి (2018-19, క్యూ4) ఈ సంఖ్య 2,28,123 మాత్రమే. దీనిప్రకారం చూస్తే నికరంగా 906 మంది ఉద్యోగులు మాత్రమే జతయ్యారు. ఇక ఉద్యోగుల వలసల రేటు(అట్రిషన్) క్యూ1లో 23.4 శాతానికి పెరిగింది. క్యూ4లో ఇది 20.4 శాతం మాత్రమే.
- డేటా ప్రిపరేషన్ సాఫ్ట్‌వేర్ సేవల అనుబంధ సంస్థ ట్రైఫాక్టాలో అదనంగా 6 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో మొత్తం పెట్టుబడి 10 మిలియన్ డాలర్లకు చేరుతుందని ఇన్ఫీ పేర్కొంది.

> 'ఈ ఆర్థిక సంవత్సరాన్ని చాలా పటిష్టమైన ఫలితాలతో మేం బోణీ చేశాం. డాలర్ల రూపంలో ఆదాయం 12.4 శాతం ఎగబాకడం, ముఖ్యంగా డిజిటల్ విభాగం నుంచి 41.9 శాతం ఆదాయ వృద్ధి నమోదు కావడం శుభపరిణామం. క్లయింట్లతో మెరుగైన సంబంధాలు, వారిపై మరింత దృష్టిపెట్టడం, తదనుగుణంగా మేం చేస్తున్న పెట్టుబడులే మెరుగైన ఫలితాలకు తోడ్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆదాయ గైడెన్స్‌ను కూడా పెంచాం'.
> – సలీల్ పరేఖ్, ఇన్ఫీ సీఈఓ, ఎండీ

ఇక లాభాల్లో 85% ఇన్వెస్టర్లకే..

ఇన్వెస్టర్లకు మరింత విలువ జోడించేందుకు తమ నిధుల కేటాయింపు ప్రణాళికను మారుస్తున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఇందులో భాగంగా వచ్చే ఐదేళ్లకుగాను కంపెనీ వార్షిక నికర లాభాల్లో (ఫ్రీ క్యాష్‌ఫ్లో) 85 శాతం వరకూ తిరిగి ఇన్వెస్టర్లకు పంచేయాలని నిర్ణయించినట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) నీలాంజన్ రాయ్ తెలిపారు. ప్రస్తుత 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచే ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడున్నట్లే డివిడెండ్లు లేదా ప్రత్యేక డివిడెండ్లు లేదా షేర్ల బైబ్యాక్‌ల రూపంలో ఇది ఉంటుందన్నారు. కంపెనీ బ్యాలెన్స్ షీట్ చాలా పటిష్టంగా ఉందని, ఇప్పటికీ తమవద్ద 3.5 బిలియన్ డాలర్ల నగదు నిల్వలున్నాయని రాయ్ వివరించారు. ఇప్పటివరకూ ఏటా 70 శాతం వరకూ ఫ్రీ క్యాష్‌ను ఇన్వెస్టర్లకు తిరిగి ఇచ్చే విధానాన్ని ఇన్ఫీ అనుసరిస్తోంది. కాగా, రూ.8,260 కోట్ల షేర్ల బైబ్యాక్ కొనసాగుతోందని ఇప్పటివరకూ రూ.5,934 కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసినట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత త్రైమాసికంలోనూ బైబ్యాక్ కొనసాగింపునకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. కాగా, తాజా బడ్జెట్‌లో 20 శాతం బైబ్యాక్ పన్ను విధించిన నేపథ్యంలో భవిష్యత్తులో కంపెనీల షేర్ల బైబ్యాక్‌లకు అడ్డుకట్ట పడొచ్చన్న అంచనాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో ఇన్వెస్టర్లకు మరింతగా నగదు నిల్వలను పంచే ప్రణాళికను ఇన్ఫీ ప్రకటించడం గమనార్హం.

ఇండస్ ఇండ్‌కు బీఎఫ్ఐఎల్ దన్ను

క్యూ1లో నికర లాభం రూ.1,433 కోట్లు

ముంబై: ప్రైవేట్ రంగ ఇండస్ ఇండ్ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో రూ.1,433 కోట్ల నికర లాభాన్ని (కన్సాలిడేటెడ్) సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసిక కాలానికి రూ.1.036 కోట్ల నికర లాభం సాధించామని ఇండస్ ఇండ్ బ్యాంక్ తెలిపింది. తమ బ్యాంక్‌లో విలీనమైన సూక్ష్మ రుణ సంస్థ, భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ పనితీరు బాగుండటంతో నికర లాభం ఈ స్థాయిలో పెరిగిందని బ్యాంక్ సీఎమ్‌డీ, సీఈఓ రమేశ్ సోబ్తి చెప్పారు. మొత్తం ఆదాయం రూ.6,370 కోట్ల నుంచి శాతం వృద్ధితో రూ.8,625 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. భారత్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లిమిటెడ్ (బీఎఫ్ఐఎల్) విలీనం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఈ క్యూ1 ఫలితాల్లో బీఎఫ్ఐఎల్ గణాంకాలు కూడా ఉన్నందున గత క్యూ1 ఫలితాలను, ఈ క్యూ1 ఫలితాలను పోల్చడానికి లేదని వివరించారు.

రుణ వృద్ధి 28 శాతం...: 28 శాతం రుణ వృద్ధి సాధించామని బ్యాంక్ ఎమ్‌డీ, సీఈఓ రమేశ్ సోబ్తి చెప్పారు. నికర వడ్డీ ఆదాయం 34 శాతం వృద్ధితో రూ.2,844 కోట్లకు పెరిగిందని, 4.05 శాతం నికర వడ్డీ మార్జిన్ సాధించామని వివరించారు. ఈ ఏడాది జూన్‌లో మనీ మార్కెట్ రేట్లు భారీగా తగ్గాయని, ఫలితంగా నికర వడ్డీ మార్జిన్ పెరిగిందని పేర్కొన్నారు.

మొండి బకాయిలు డబుల్...: గత క్యూ1లో 1.15 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ1లో దాదాపు రెట్టింపై 2.15 శాతానికి పెరిగాయని సోబ్తి పేర్కొన్నారు. ''గత ఆర్థిక సంవత్సరం చివరి క్వార్టర్‌లో ఇది 2.10 శాతం. గత క్యూ1లో 0.51 శాతంగా ఉన్న నికర మొండి బకాయిలు ఈ క్యూ1లో 1.23 శాతానికి పెరిగాయి. కేటాయింపులు రూ.350 కోట్ల నుంచి రూ.430 కోట్లకు చేరుకున్నాయి. ఐఎల్అండ్ఎఫ్ఎస్ గ్రూప్‌నకు రుణాలిచ్చిన కారణంగా గత కొన్ని క్వార్టర్ల పాటు రుణ నాణ్యత ప్రభావితమైంది, ప్రస్తుతం ఈ రుణ నాణ్యత ఇబ్బందుల నుంచి బయటపడ్డాం'' అని సోబ్తి వివరించారు. ఆరంభంలో భారీగా లాభపడిన ఇండస్ ఇండ్ షేర్ చివరకు 2% నష్టంతో రూ.1,510 వద్ద ముగిసింది.

తగ్గిన రూపాయి

న్యూఢిల్లీ: ముడిచమురు ధరలు పెరుగుతుండటం, విదేశీ నిధులు తరలిపోతుండటం తదితర అంశాల నేపథ్యంలో శుక్రవారం రూపాయి మారకం విలువ 25 పైసలు తగ్గింది. డాలర్‌తో పోలిస్తే 68.69 వద్ద ముగిసింది. రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెల్లడి కానుండటంతో రూపాయి ట్రేడింగ్ స్వల్ప శ్రేణిలో తిరుగాడినట్లు ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. ఇక దేశీ ఈక్విటీ మార్కెట్లలో కూడా ఆచి,తూచి ట్రేడింగ్ జరగడం సైతం రూపాయిపై ప్రభావం చూపింది. అయితే, అంతర్జాతీయంగా మిగతా కరెన్సీలతో పోలిస్తే డాలర్ కొంత బలహీనపడటంతో.. రూపాయి విలువ పతనానికి కాస్త అడ్డుకట్ట పడినట్లు ట్రేడర్లు వివరించారు.

మార్కెట్లోకి 'ఇథనాల్' టీవీఎస్ అపాచీ

టీవీఎస్ ఇథనాల్ బైక్‌ను విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ, వేణు శ్రీనివాసన్, నీతిఆయోగ్ సీఈఓ అమితాభ్ కాంత్

ప్రారంభ ధర రూ.1.2 లక్షలు

న్యూఢిల్లీ: ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'టీవీఎస్ మోటార్'.. తాజాగా తన పాపులర్ మోడల్ అపాచీలో 'ఇథనాల్' వెర్షన్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. 'అపాచీ ఆర్‌టీఆర్ 200 ఫై ఈ100' పేరిట శుక్రవారం విడుదలైన ఈ అధునాతన బైక్... ఇథనాల్ ఇంధనం ఆధారంగా నడుస్తుంది. ప్రారంభ ధర రూ.1.2 లక్షలు. దేశవ్యాప్తంగా ఇథనాల్ అందుబాటులో లేనందున ప్రస్తుతానికి చెరుకు పంటకు ప్రధాన రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కర్ణాటకల్లో ఈ బైక్‌ను విడుదల చేసినట్లు కంపెనీ తెలియజేసింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ వేణు శ్రీనివాసన్ మాట్లాడుతూ.. 'ద్విచక్ర వాహన పరిశ్రమ పెట్రోల్, డీజిల్ బైక్‌ల నుంచి నెమ్మదిగా పర్యావరణ అనుకూల ఇంధనాలవైపునకు అడుగులు వేస్తోంది. కంపెనీలు విద్యుత్, హైబ్రిడ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ ఇంధనాల దిశగా దృష్టి సారిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ఇథనాల్ కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నాం. ఈ కారణంగానే.. ఈ బైక్‌ను ప్రవేశపెట్టాం' అని అన్నారు.

త్వరలోనే ఇథనాల్ పంప్స్..

పెట్రోల్ బంకుల మాదిరిగా త్వరలోనే దేశవ్యాప్తంగా ఇథనాల్ పంప్స్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇథనాల్ బైక్ విడుదల కార్యక్రమానికి హాజరైన ఆయన.. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖను ఇథనాల్ పంప్స్ ఏర్పాటు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.

విస్తరణలో గోద్రేజ్ ఇంటీరియో

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫర్నిచర్ రంగ సంస్థ గోద్రేజ్ ఇంటీరియో పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో 2020 మార్చికల్లా కొత్తగా 30 ఎక్స్‌క్లూజివ్ ఔట్‌లెట్లు నెలకొల్పుతోంది. అలాగే డీలర్ నెట్‌వర్క్ ద్వారా 70 షోరూంలు ప్రారంభిస్తున్నట్లు గోద్రేజ్ ఇంటీరియో మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబోధ్ కుమార్ మెహతా శుక్రవారమిక్కడ మీడియాకు తెలిపారు. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 16 కేంద్రాలు రానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే కంపెనీకి భారత్‌లో 250 ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, డీలర్ల నిర్వహణలో 800కు పైగా కేంద్రాలున్నాయి. 'కంపెనీ అమ్మకాల్లో టాప్-5 రాష్ట్రాల్లో ఏపీ, తెలంగాణ ఉన్నాయి. ఆదాయంలో ఈ రాష్ట్రాల వాటా 14 శాతం. భారత ఫర్నిచర్ విపణి రూ.75,000 కోట్లుంది. వ్యవస్థీకృత రంగం 20 శాతం కైవసం చేసుకుంది. ఇందులో గోద్రేజ్‌కు 15 శాతం వాటా ఉంది. మా కస్టమర్లలో 40 శాతం మంది కస్టమైజేషన్ కోరుకుంటున్నారు' అని వివరించారు.

మీ భూమి చరిత్ర!!

- క్షణాల్లో ప్రాపర్టీ వివరాలు
- విలువ, రుణాలు, అనుమతులూ..
- 'మైఓఎస్ ప్రాపర్టీ.కామ్' ఘనత
- హైదరాబాద్ సహా 12 నగరాల్లో సేవలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రాపర్టీ కొనాలన్నా, విక్రయించాలన్నా అంత తేలికేమీ కాదు. సవాలక్ష సందేహాలుంటాయి. మెట్రో నగరాల్లో అయితే మరీ ఎక్కువ!!. ఎంపిక చేసిన ప్రాపర్టీకి ఎలాంటి లీగల్ చిక్కులున్నాయో? వాస్తవానికి ఆయా ప్రాంతంలో ధర ఎంత ఉందో? ఒకవేళ కొన్నాక నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తాయో రావో..? బ్యాంక్ గృహ రుణం ఎంతవరకు ఇస్తుందో? .. ఇలా ప్రతి దశలోనూ సందేహాలే. వీటన్నింటికీ ముందే... అది కూడా చిటికెలో పరిష్కారం చూపిస్తే? అదే 'మై ఓఎస్ ప్రాపర్టీ.కామ్' (మేక్ యువర్ ఓన్ స్పేస్ ప్రాపర్టీ.కామ్) ఘనత.

ఈ యాప్‌ను హైదరాబాద్ స్టార్టప్ కంపెనీ 'ఓల్యూబిల్లీస్ ప్రాపర్టీ' అభివృద్ధి చేసింది. మైఓఎస్ ప్రాపర్టీ యాప్‌కు మెంటార్‌గా ఉన్న జేఎన్‌టీయూ స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్ డాక్టర్ డి. విజయ్ కిశోర్ ఈ యాప్ గురించి 'స్టార్టప్ డైరీ'కి వివరించారు. ఇప్పటివరకు యాప్ డెవలప్‌మెంట్ కోసం రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశామని, ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్స్, వెబ్ అప్లికేషన్స్ మూడూ అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే...

12 నగరాల్లో జియో ట్యాగ్..

ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఢిల్లీ, కాన్పూర్, చెన్నై, బెంగళూరు, పుణే, ముంబై, అహ్మదాబాద్, సూరత్, జైపూర్ నగరాల్లో సేవలందిస్తున్నాం. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రోపాలిటన్స్, కార్పొరేషన్లు, స్పెషల్ అథారిటీ తాలూకు బిల్డింగ్ రూల్స్, మాస్టర్‌ప్లాన్స్‌ను డెవలప్‌మెంట్ కంట్రోల్ రెగ్యులేషన్స్(డీసీఆర్) సాంకేతికతతో డీ-కోడింగ్ చేశాం. ఆయా ప్రాపర్టీలకు జియో ట్యాగింగ్ చేశాం. దీంతో ప్రాపర్టీ రెసిడెన్షియల్ జోన్‌లో ఉందా? కమర్షియల్ జోన్‌లో ఉందా? ధర ఎంత? వంటివన్నీ సెలక్ట్ చేయగానే వచ్చేస్తాయి.

ఎలా పనిచేస్తుందంటే...

స్మార్ట్‌ఫోన్‌లో మైఓఎస్ ప్రాపర్టీ.కామ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. గూగుల్ లొకేషన్స్‌లో మన ప్రాపర్టీ తాలూకు లొకేషన్, హద్దులను, రోడ్లను మ్యాపింగ్ చేయాలి. అంతే!! క్షణాల్లో ప్రాపర్టీ త్రీడీ రూపంలో ప్రత్యక్షమవుతుంది. అంతేకాదు... ఆయా ప్రాంతంలో ప్రభుత్వం నుంచి ఎన్ని అంతస్తులకు పర్మిషన్ ఉంది? ప్రాపర్టీ విలువ ఎంత? వంటి అన్ని వివరాలు వచ్చేస్తాయి. వీటితో పాటూ ఆర్కిటెక్ట్, ప్లానర్స్, ఇంజనీర్ల వివరాలు, న్యాయపరమైన సలహాల కోసం లీగల్ నిపుణులు, రుణాల కోసం ఆర్థిక సంస్థలు, బ్యాంక్‌ల వివరాలు, అనుమతులకు సంబంధించిన ప్రభుత్వ విభాగాలు, ఏజెన్సీలు... ఇలా అన్ని వివరాలూ వచ్చేస్తాయి.

ప్రవాసుల కోసం ల్యాండ్ గార్డ్..

ప్రత్యేకంగా ప్రవాసులు(ఎన్నారైల) కోసం ల్యాండ్‌గార్డ్ అనే మరో ఫీచర్‌ను అభివృద్ధి చేశాం. ఇదేంటంటే... ప్రవాసులు మెట్రో నగరాల్లో స్థలాలు, ప్రాపర్టీలను కొంటుంటారు. ఆయా ప్రాపర్టీల్లో ఏం జరుగుతోంది? చుట్టుపక్కల ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి జరుగుతోంది? ఎవరైనా కబ్జా చేశారా? వంటి రకరకాల టెన్షన్స్ ఉంటాయి. ఇందుకోసం ల్యాండ్ గార్డ్ ఫీచర్‌లో ప్రతి నెలా ప్రాపర్టీల ప్రత్యక్ష ఫొటోలు తీసి.. వాటిని జియో ట్యాగింగ్ చేసి సదరు ప్రాపర్టీ యజమానులకు పంపిస్తుంటాం. 1100 మంది ఎన్ఆర్ఐలు ఈ సేవలను వినియోగిస్తున్నారు.

100 కోట్ల వ్యాపారం లక్ష్యం..

మైఓఎస్ ప్రాపర్టీ యాప్ మీద సుమారు 50 మంది నిపుణులు పనిచేస్తున్నారు. ఈ ఏడాది చివరికి సుమారు 10 లక్షల డౌన్‌లోడ్స్‌కు చేరుతాం. వచ్చే ఏడాది కాలంలో 100 నగరాలకు, రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలన్నది మా లక్ష్యం.

myosproperty.com
realty eco system

స్టార్టప్ డైరీ

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.com కు మెయిల్ చేయండి...

ఇక విదేశాలకూ విస్తారా విమాన సర్వీసులు

- ఆగస్ట్ 6 నుంచి అంతర్జాతీయ సేవలు
- ఢిల్లీ నుంచి సింగపూర్‌కు నిత్యం సర్వీసులు
- 7న ముంబై నుంచి సింగపూర్‌కు

న్యూఢిల్లీ: టాటా, సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్త భాగస్వామ్య సంస్థ విస్తారా... ఇక నుంచి అంతర్జాతీయ సర్వీసులను కూడా నడపనుంది. వచ్చే నెల (ఆగస్టు) 6 నుంచి ప్రప్రథమంగా సింగపూర్‌కు ఢిల్లీ నుంచి రోజువారీ విమాన సర్వీసులను ఆరంభిస్తోంది. ఆ మరుసటి రోజే ఆగస్ట్ 7న ముంబై నుంచి కూడా సింగపూర్‌కు డైలీ సర్వీసులను ప్రారంభించనుంది. ఢిల్లీ నుంచి ఒకటి, ముంబై నుంచి ఒకటి మొత్తం రెండు ఫ్లయిట్లను నడపనుంది. అంతర్జాతీయంగా మరిన్ని కేంద్రాలకు త్వరలోనే సర్వీసులను విస్తరించనున్నట్టు సంస్థ తెలిపింది. ఇరువైపుల ప్రయాణానికి అన్ని చార్జీలతో కలిపి ప్రారంభ ధరలను ప్రకటించింది. ఢిల్లీ నుంచి సింగపూర్‌కు వెళ్లి, తిరిగి ఢిల్లీకి వచ్చేందుకు ఎకానమీ క్లాస్‌లో రూ.21,877, బిజినెస్ క్లాస్‌లో రూ.76,890గా నిర్ణయించింది.

అలాగే, ముంబై నుంచి సింగపూర్‌కు, సింగపూర్ నుంచి ముంబైకి రానుపోను చార్జీని ఎకానమీ క్లాస్‌కు రూ.20,778, బిజినెస్ క్లాస్‌కు రూ.63,331గా నిర్ణయించింది. చాలా ముఖ్యమైన మార్కెట్ అయినందునే తొలుత సింగపూర్‌కు సర్వీసులు ఆరంభిస్తున్నట్టు విస్తారా సీఈవో లెస్లీథాంగ్ తెలిపారు.

ఐఎంపీఎస్ రుసుములకూ ఎస్‌బీఐ చెల్లు

వచ్చే నెల ఒకటి నుంచి అమలు

న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్ ద్వారా లావాదేవీ జరిగే ఐఎంపీఎస్ (తక్షణ చెల్లింపు సేవ)పై ప్రస్తుతం విధిస్తున్న రుసుములను వచ్చేనెల నుంచి ఎత్తివేయనున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి ఐఎంపీఎస్ లావాదేవీలపై చార్జీలు ఉండబోవని బ్యాంక్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఎస్‌బీఐ యాప్ 'యోనో' కస్టమర్లకు కూడా ఇదే తేదీ నుంచి రుసుముల ఎత్తివేత ఉండనుందని వెల్లడించింది. ఆన్‌లైన్ వినియోగాన్ని గణనీయంగా పెంచడంలో భాగంగా నగదు బదిలీలపై విధించే పలు చార్జీలను ఎత్తివేయాలని గత ద్రవ్య పరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ నిర్ణయించిన నేపథ్యంలో ఎస్‌బీఐ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ఆధారంగా జరిపే పలు ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై రుసుములను ఎస్‌బీఐ తొలగించిన సంగతి తెలిసిందే.

లాభాల్లోకి ట్రూజెట్!

- గత అక్టోబరు నుంచి నిర్వహణ లాభాలు
- ప్రస్తుతం సంస్థ చేతిలో 5 విమానాలు
- నవంబరు నాటికి ఈ సంఖ్య 10కి చేరుతుంది
- ఈశాన్యం సహా మరిన్ని ప్రాంతాలకు సర్వీసులు
- 'అనుబంధ' ఆదాయాలపైనా ఫోకస్
- సీఎఫ్ఓ విశ్వనాథ్, ఎంఈఐఎల్ డైరెక్టర్ ప్రదీప్ వెల్లడి

మీడియా సమావేశంలో సుధీర్ రాఘవన్, మూర్తి, కె.వి.ప్రదీప్, విశ్వనాథ్ (ఎడమ నుంచి)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: విమానయాన రంగ కంపెనీలు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో... తెలుగు రాష్ట్రాలకు చెందిన ట్రూజెట్ మాతృ సంస్థ టర్బో మేఘా ఎయిర్‌వేస్ మాత్రం తొలిసారి లాభాల్లోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. 2018 అక్టోబరు నుంచి నష్టాలు లేవని, నిర్వహణ లాభాలు ఆర్జిస్తున్నామని కంపెనీ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థకు రూ.85 కోట్ల నష్టాలొచ్చాయి. ఈ ఏడాది ఫలితాలింకా ఆడిట్ కాలేదని, కాకపోతే తాము లాభాల్లోకి మాత్రం ప్రవేశిస్తున్నామని సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కె.జి. విశ్వనాథ్ చెప్పారు. దాదాపు 23% ఎబిటా మార్జిన్లు సాధిస్తున్నామని, ఇది ఈ రంగంలోని అన్ని కంపెనీలకన్నా ఎక్కువని కంపెనీ సీసీవో సుధీర్ రాఘవన్ వెల్లడించారు. సంస్థకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారమిక్కడ వారితో పాటు సీఈఓ మూర్తి, ఈ కంపెనీని ప్రమోట్ చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా(ఎంఈఐఎల్) గ్రూప్ డైరెక్టర్ కె.వి.ప్రదీప్ విలేకరులతో మాట్లాడారు. కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు వివరించారు.

చేతికి కొత్త విమానాలు..

2015లో హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటయిన ట్రూజెట్.. రెండు విమానాలతో మొదలై ప్రస్తుతం 5 విమానాలకు చేరుకుంది. గతేడాది జెట్ ఎయిర్‌వేస్ నుంచి సిబ్బందితో సహా 5 విమానాలను లీజుకు తీసుకుని సంఖ్యను 10కి చేర్చాలని లక్ష్యించినా... జెట్ సంక్షోభం కారణంగా కుదరలేదు. ''నవంబరు-డిసెంబరు మా విమానాల సంఖ్య 10కి చేరుతుంది. 2020లో మరో 5-8 జతకూడనున్నాయి. ఈశాన్య రాష్ట్ర

శనివారం బోర్డ్ సమావేశాలు

అవెన్యూ సూపర్‌మార్ట్స్ (డిమార్ట్), దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(డీహెచ్‌ఎఫ్‌ఎల్)

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	35,280	▼ 320
బంగారం (22 క్యారెట్లు)	33,600	▼ 300
వెండి (కిలో)	41,000	▼ 200
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	34,610	▼ 360
బంగారం (22 క్యారెట్లు)	32,960	▼ 340
వెండి (కిలో)	41,000	▼ 200
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	34,610	▼ 360
బంగారం (22 క్యారెట్లు)	32,960	▼ 340
వెండి (కిలో)	41,000	▼ 200
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	34,350	▼ 100
బంగారం (22 క్యారెట్లు)	31,800	▼ 50
వెండి (కిలో)	39,000	▼ 200
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	35,460	▼ 200
బంగారం (22 క్యారెట్లు)	32,980	▼ 170
వెండి (కిలో)	38,500	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	35,600	▼ 320
బంగారం (22 క్యారెట్లు)	32,960	▼ 310
వెండి (కిలో)	41,000	▼ 300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	60.40 రాత్రి 11.30కు	$60.20 గురువారం ముగింపు
బ్రెంట్	66.85 రాత్రి 11.30కు	$66.52 గురువారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 13-7-2019

విశాఖ	444-00
చిత్తూరు	448-00
వరంగల్	418-00
చెన్నై	455-00
ముంబై	470-00
విజయవాడ	408-00
నమక్కల్	445-00
గోదావరి	408-00
12-7-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	415-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.75
బెంగళూరు	435-00

చివర్లో నష్టాలు

- అంతంతమాత్రంగా అంతర్జాతీయ సంకేతాలు
- పతనమైన రూపాయి; పెరిగిన చమురు ధరలు
- 87 పాయింట్ల నష్టంతో 38,736కు సెన్సెక్స్
- 30 పాయింట్లు తగ్గి 11,553కు నిఫ్టీ

200కు పైగా షేర్లు ఏడాది కనిష్ట స్థాయికి పతనం

చివరి గంటలో అమ్మకాలు జోరుగా సాగడంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టపోయింది. కంపెనీల ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలు ఎలా ఉంటాయోనన్న అనిశ్చితి, అంతర్జాతీయ సంకేతాలు అంతంతమాత్రంగానే ఉండటం, డాలర్‌తో రూపాయి మారకం విలువ పతనం కావడం, ముడి చమురు ధరలు పెరగడం ప్రతికూల ప్రభావం చూపించాయి. జూన్ నెల రిటైల్ ద్రవ్యోల్బణ, మే నెల పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెల్లడి కానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ట్రేడింగ్ మొత్తం ఒడిదుడుకులమయంగా సాగింది. ఇంట్రాడేలో బీఎస్ఈ సెన్సెక్స్ 39,000 మార్క్‌ను దాటినప్పటికీ, చివర్లో అమ్మకాల జోరు కారణంగా 87 పాయింట్లు నష్టపోయి 38,736 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 30 పాయింట్లు తగ్గి 11,553 పాయింట్ల వద్దకు చేరింది. బ్యాంక్, ఎన్‌బీఎఫ్‌సీ, ఇంధన షేర్లు నష్టపోయాయి. ఇక వారం పరంగా చూస్తే, సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 777 పాయింట్లు, నిఫ్టీ 259 పాయింట్ల మేర పతనమయ్యాయి. మే 12 తర్వాత ఒక వారంలో స్టాక్‌సూచీలు ఇంతగా నష్టపోవడం ఇదే మొదటిసారి. వరుసగా రెండో వారమూ సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.

237 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్....

సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది.మధ్యాహ్నం వరకూ లాభ, నష్టాల మధ్య దోబూచులాడింది. ఆ తర్వాత పుంజుకొని లాభాల్లోకి వచ్చినప్పటికీ, చివరి గంటలో అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాల్లోకి జారిపోయింది. ఒక దశలో 199 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ మరో దశలో 138 పాయింట్లు నష్టపోయింది. మొత్తం మీద రోజంతా 237 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలే కాకుండా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా నెలకొన్న నేపథ్యంలో వివిధ దేశాలకు చెందిన ఆర్థిక పరమైన గణాంకాలు వెలువడ తుండటంతో ప్రపంచ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. ఆసియా, యూరప్ మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.

- స్టాక్ మార్కెట్ నష్టపోయినప్పటికీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్ జీవిత కాల గరిష్ట స్థాయి, రూ.789ను తాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అధిక వృద్ధి ఉండగలదన్న అంచనాలతో ఈ షేరు జోరుగా పెరుగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ షేర్ 34% పెరిగింది.
- అమెజాన్‌డాట్‌కామ్‌కు ఒక్కో షేర్‌ను రూ.676 ధరకు మొత్తం 7.54 లక్షల ఈక్విటీ షేర్లను ప్రిఫరెన్షియల్ పద్ధతిన జారీ చేయనుండటంతో క్వెస్ కార్ప్ షేర్ 9% లాభంతో రూ.481 వద్ద ముగిసింది.
- షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవడంతో కేపీఆర్ మిల్స్ షేర్ 6.2 % నష్టంతో రూ.571 వద్ద ముగిసింది.
- దాదాపు 200కు పైగా షేర్లు ఏడాది కనిష్ట స్థాయిలకు పడిపోయాయి. బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్, కేర్ రేటింగ్స్, సెంచురీ ప్లేబోర్డ్స్, సీజీ పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్, ఫోర్స్ మోటార్స్, హెచ్‌ఈజీ, గ్రాఫైట్ ఇండియా, ఇండియాబుల్స్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ తదితర షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి.

మంగళవారం స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	1,780
ఎన్ఎస్ఈ	33,225
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	7,56,685
ఎఫ్ఐఐ	-850
డీఐఐ	940

పెట్టుబడులకు బడ్జెట్ బూస్ట్: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: పెట్టుబడుల పురోగతి, ద్రవ్య స్థిరీకరణ వంటి ఉన్నత లక్ష్యాల సాధనకు అనుగుణంగా 2019-20 బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆయా కీలక లక్ష్యాల్లో రాజీ లేదని స్పష్టం చేశారు. బడ్జెట్‌పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ, వచ్చే 10 సంవత్సరాల్లో ''సమగ్ర అభివృద్ధి చర్యల''ను బడ్జెట్ నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడమే భారత్ లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్యంగా బడ్జెట్‌లో పలు చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. పెట్టుబడుల పెంపు లక్ష్యంగా- విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనల మరింత సరళీకరణ, తక్కువ స్థాయి కార్పొరేట్ పన్నును రూ.400 కోట్ల టర్నోవర్ వరకూ ఉన్న కంపెనీలకు వర్తింపు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంపునకు ప్రోత్సాహకాలు వంటి చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మౌలిక రంగంలోకి రూ.100 కోట్ల పెట్టుబడులు రావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2019-20 బడ్జెట్‌ను ఈ నెల 5వ దీన ఆర్థిక మంత్రి పార్లమెంటులో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. పన్ను లక్ష్యాలను ఈ బడ్జెట్ 11.13 శాతం పెంపుతో రూ.16.49 లక్షల కోట్లుగా నిర్దేశించింది. ఆదాయ, వ్యయాలకు సంబంధించి ప్రతి అంచనా బడ్జెట్‌లో వాస్తవికంగా ఉందని ఆర్థికమంత్రి రాజ్యసభలో వివరించారు.

సావరిన్ బాండ్ల ద్వారా రూ.70,000 కోట్ల సమీకరణ !

ఆర్థిక శాఖ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ: సావరిన్ బాండ్ల ద్వారా కేంద్రం రూ.70,000 కోట్లు సమీకరించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని ఆర్థిక శాఖ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ సూచనప్రాయంగా వెల్లడించారు. విదేశీ మార్కెట్ల నుంచి సావరిన్ బాండ్ల ద్వారా రుణాలు సమీకరించడం సాహసోపేతమైన చర్య అని ఆయన అభివర్ణించారు. విదేశాల్లో రుణాలను సమీకరించడం వల్ల దేశీయంగా ప్రైవేట్ రంగానికి మరిన్ని నిధులు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. ఇక్కడ జరిగిన సీఐఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. మౌలిక రంగంలో భారీ పెట్టుబడులు అవసరమని, ఈ విషయమై ప్రైవేట్ రంగం దృష్టి సారించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో భారీగా పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన కంపెనీలను కోరారు. కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలకు నిధుల సమస్య ఉందని, ఈ సమస్యపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.7 లక్షల కోట్ల రుణాలు చేయనున్నామని గార్గ్ పేర్కొన్నారు. దీంట్లో 10 శాతాన్ని, రూ.70,000 కోట్ల మేర సావరిన్ బాండ్ల ద్వారా సమీకరిస్తే, ఆ మేరకు నిధులు ప్రైవేట్ రంగానికి లభిస్తాయని వివరించారు. ఫలితంగా మన వ్యవస్థలో ద్రవ్య సరఫరా పెరుగుతుందని పేర్కొన్నారు. భారత ప్రైవేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులు లభించేలా చూడ్డంలో భాగమే ఇదంతా అని వివరించారు. ఇప్పటివరకూ అనుమతించని పలు రంగాల్లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యానికి(పీపీపీ)ను అనుమతిస్తున్నామని పేర్కొన్నారు. 2019-20 బడ్జెట్ సందర్భంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సావరిన్ బాండ్ల ప్రతిపాదన తెచ్చిన సంగతి తెలిసిందే.

ప్రస్తుత బైబ్యాక్‌లపై పన్ను..!

న్యూఢిల్లీ: ప్రస్తుతం కొనసాగుతున్న షేర్ల బైబ్యాక్‌లపై 20 శాతం పన్ను వర్తింపు విషయాన్ని పరిశీలిస్తామని సుభాష్ చంద్ర గార్గ్ పేర్కొన్నారు. షేర్ల బైబ్యాక్‌లు జరుపుతున్న కంపెనీలపై 20 శాతం పన్ను విధించాలని బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. షేర్ల బైబ్యాక్‌ను నిరుత్సాహపరచడం, పెట్టుబడులను ప్రోత్సహించడం లక్ష్యాలుగా షేర్ల బైబ్యాక్‌లపై పన్ను విధిస్తున్నమని తెలిపారు. ప్రస్తుతం షేర్ల బైబ్యాక్ ప్రక్రియ కొనసాగుతున్న కంపెనీలపై బైబ్యాక్ పన్ను వర్తించే విషయమై త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

కర్ణాటక బ్యాంక్‌కు గరిష్ట లాభం

న్యూఢిల్లీ: కర్ణాటక బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో రూ.175 కోట్ల నికర లాభం సాధించింది. బ్యాంక్ చరిత్రలో ఇదే అత్యధిక త్రైమాసిక నికర లాభం. గత ఆర్థిక సంవత్సరం క్యూ1లో వచ్చిన నికర లాభం రూ. 16 కోట్లుతో పోల్చితే 7 శాతం వృద్ధి సాధించామని కర్ణాటక బ్యాంక్ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.1,616 కోట్ల నుంచి రూ.1,829 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 6 శాతం ఎగసి రూ.495 కోట్లకు పెరగ్గా, నిర్వహణ లాభం 5 శాతం తగ్గి రూ.175 కోట్లకు చేరింది. గత క్యూ1లో 4.72 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ1లో 4.55 శాతానికి తగ్గాయని కర్ణాటక బ్యాంక్ తెలిపింది. అయితే నికర మొండి బకాయిలు 2.92 శాతం నుంచి 3.33 శాతానికి పెరిగాయి. ఆర్థిక ఫలితాలు బాగా ఉండటంతో బీఎస్ఈలో కర్ణాటక బ్యాంక షేర్ 1.4 శాతం లాభంతో రూ.101 వద్ద ముగిసింది.

లారస్‌లో ఎఫ్‌డీఏ తనిఖీలు పూర్తి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ కంపెనీ లారస్ ల్యాబ్స్‌కు చెందిన విశాఖపట్నం సమీపంలోని అచ్యుతాపురం సెజ్‌లో నెలకొన్న యూనిట్-4లో యూఎస్ఎఫ్‌డీఏ తనిఖీలు పూర్తి చేసింది. జూలై 8 నుంచి 12 వరకు జరిగిన ఈ తనిఖీల్లో ఎటువంటి లోపాలను ఎఫ్‌డీఏ లేవనెత్తలేదని కంపెనీ తెలిపింది.

బ్రాండ్ ఫ్యాక్టరి 'రెడ్ జోన్ సేల్' ఆఫర్

హైదరాబాద్: రెడీమేడ్ దుస్తుల విక్రయ సంస్థ బ్రాండ్ ఫ్యాక్టరి.. తన పాపులర్ డిస్కౌంట్ ఆఫర్ అయిన 'రెడ్ జోన్ సేల్'ను శుక్రవారం ప్రకటించింది. ఈనెల 12 నుంచి 21 వరకు ఉండే ఆఫర్‌లో రూ.999కే ఐదు బ్రాండెడ్ దుస్తులను అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని షోరూంలలో ఈ ఆఫర్ వర్తిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ప్రత్యేక విభాగాల్లో పర్పల్ జోన్‌లో రూ.999కే మూడు దుస్తులు, గోల్డ్ జోన్‌లో రూ.1199కే రెండు దుస్తులు ఆఫర్‌లో భాగంగా లభిస్తున్నట్లు వివరించింది.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	415.3	412.9
ASIAN PAINT	1361.95	1332.45
AXIS BANK	755.8	766.4
BAJAJ AUTO	2722.55	2711.7
BAJAJ FINSE	7725.7	7645.7
BAJAJ FINAN	3377.5	3451.05
BHARTI AIRTEL	356.1	360.75
BPCL	345.75	350.55
BRITANNIA	2780.6	2765.15
CIPLA LTD	556.8	552.4
COAL INDIA	231.25	234.9
EICHER MOTO	18955.3	19034.15
GAIL (INDIA)	146.65	147.45
GRASIM INDU	916.05	919.25
HCL TECHNOL	1023.9	1020.8
HDFC LTD	2257.8	2261.9
HDFC BANK L	2393.9	2407.15
HERO MOTOCO	2569.8	2507.8
HINDALCO	198.85	198.45
HUL	1713.2	1730.9
INDIABULLS	665.95	672.15
ICICI BANK	427.05	426.55
INDUSIND BA	1509.5	1541.25
BHARTI INFR	262.95	264.9
INFOSYS LIM	726.75	721.5
INDIAN OIL	146.85	147.9
ITC LTD	275.05	275.65
JSW STEEL	267.9	267.3
KOTAK MAHIN	1483.65	1484.95
LARSEN & T	1466.85	1495.2
MAHINDRA &M	631.9	634.15
MARUTI SUZU	5971.45	6031.2
NTPC LTD	127.8	128.95
ONGC	149.7	153.1
POWER GRID	206.7	208.6
RIL	1280.5	1281.55
SBI	363.6	363.2
SUN PHARMA	407.7	398.15
TATA MOTORS	159.3	156.8
TATA STEEL	472.9	462
TCS	2107.6	2102.55
TECH MAHIND	665.8	665.7
TITAN COMPA	1101.2	1097
ULTRATECH C	4565.85	4539.1
UPL LIMITED	630.05	631.25
VEDANTA LIM	167.65	163.65
WIPRO LTD	258.95	267.75
YES BANK LI	94.2	92.45
ZEE ENTERTA	350.7	354.8

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1500.85	1507.95
ACC LIMITED	1575.4	1550
AMBUJA CEME	214.2	211.7
ASHOK LEYLA	84.9	85.15
BAJAJ HOLDI	3505.15	3546.95
BANDHAN BAN	560.05	556.1
BANK OF BAR	125.95	126
BHEL	64.8	65.05
BIOCON LIMI	253.6	252.65
BOSCH LIMIT	16031.75	16024.75
CADILA HEAL	236.2	234.35
COLGATE PAL	1138.9	1136.8
CONTAINER C	557.9	557.9
DABUR INDIA	407.7	409.25
DLF LIMITED	186.15	186
AVENUE SUPE	1359.4	1373
GENERAL INS	227.6	232.2
GODREJ CONS	628.15	635.55
HAVELLS IND	710.45	719.1
HDFC AMC LI	1946	1919.8
HDFC LIFE I	481.75	467.8
HINDUSTAN P	281.5	286.6
HINDUSTAN Zinc	227.85	228.05
ICICI LOMBA	1063.9	1057
ICICI PRU L	385.2	381.3
VODAFONE ID	11.7	11.65
INTERGLOBE	1356.85	1354.5
L&T FINANCE	120.45	119.9
LUPIN LIMIT	761.75	753.65
MARICO LIMI	371	368.1
UNITED SPIR	587.3	566.2
MOTHERSON S	118.55	120.2
MRF LTD	56074.7	56163.9
NHPC LTD	24.15	23.9
THE NEW IND	140.5	141.95
NMDC LTD.	112.2	110.05
ORACLE FIN	3292.55	3283
PAGE INDUST	20586.3	20842
PIRAMAL ENT	1945.45	1963.6
PETRONET LN	248.2	250.25
P&G HYGIENE	10861.55	10901.35
PIDILITE IN	1185.25	1187.3
STEEL AUTHO	47.2	46.75
SBI LIFE IN	780.7	754.1
SHREE CEMEN	21354.85	21436.75
SIEMENS LTD	1230.5	1235.95
SHRIRAM TRA	1046.15	1043.55
UNITED BREW	1386	1365.35

ఆర్థిక వ్యవస్థ అనిశ్చితి!

- ఆందోళనకలిగిస్తున్న పారిశ్రామిక, ద్రవ్యోల్బణం గణాంకాలు
- మేలో ఐఐపీ వృద్ధి స్పీడ్ 3.1 శాతం
- మైనింగ్, తయారీ పేలవ పనితీరు
- రిటైల్ ధరల పరుగు
- జూన్‌లో 3.18 శాతం
- ఆరునెలల నుంచీ ఎగువముఖం

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి శుక్రవారం నిరుత్సాహకరమైన గణాంకాలు వెలువడ్డాయి. ఈ అధికారిక గణాంకాల ప్రకారం- పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధికి సంబంధించిన ఐఐపీ (పారిశ్రామిక ఉత్పత్తి సూచీ) మేలో కేవలం 3.1 శాతం పెరిగింది. అంటే 2018 మేతో పోల్చితే, 2019 మేలో ఈ పారిశ్రామిక ఉత్పత్తి బాస్కెట్ కేవలం 3.1 శాతం పెరిగిందన్న మాట. తయారీ, మైనింగ్ రంగాల పేలవ పనితీరు దీనికి కారణమని ప్రభుత్వ గణాంకాధికారులు చెబుతున్నారు. 2018 మే నెలలో (3.8 శాతం) చూసినా, 2019 ఏప్రిల్‌లో (4.3 శాతం) చూసినా పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి గణాంకాలు 2019 మే నెలకన్నా అధికంగా ఉండడం గమనార్హం. అయితే ఈ ఏడాది మార్చిలో మాత్రం కేవలం 0.4 శాతంగా నమోదయ్యింది. ఇక వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం వరుసగా ఆరవ నెలా అప్‌ట్రెండ్‌లో కొనసాగింది. ఇది జూన్‌లో 3.18 శాతంగా నమోదయ్యింది.

విద్యుత్ మినహా అన్ని విభాగాలూ పేలవమే!

- తయారీ: మొత్తం సూచీలో దాదాపు 60 శాతంపైగా వాటా ఉన్న తయారీ రంగం వృద్ధిరేటు 2.5 శాతంగా (2018 మే నెలతో పోల్చితే) నమోదయ్యింది. 2018 మేలో ఈ రేటు 3.6 శాతం. ఈ రంగంలోని 23 పారిశ్రామిక గ్రూపుల్లో 12 మాత్రమే వృద్ధిని నమోదుచేసుకున్నాయి.

మైనింగ్: మే నెలలో ఈ రంగం కేవలం 3.2 శాతం పెరిగింది. 2018 మే నెల్లో ఈ రేటు 5.8 శాతం.

విద్యుత్: ఈ రంగంలో వృద్ధి రేటు మాత్రం 4.2 శాతం నుంచి 7.4 శాతానికి ఎగసింది.

- కేపిటల్ గూడ్స్: భారీ యంత్ర పరికరాల ఉత్పత్తి, పెట్టుబడులను ప్రతిబింబించే ఈ విభాగంలో వృద్ధి రేటు తీవ్రంగా 6.4% నుంచి 0.8%నికి పడింది.
- కన్జూమర్ డ్యూరబుల్స్ విభాగంలో అసలు వృద్ధిలే కపోగా -0.1% క్షీణత నమోదయ్యింది. నాన్-డ్యూరబుల్స్ విషయంలో వృద్ధి 7.7%గా ఉంది.

ఏప్రిల్-మే నెలల్లోనూ నీరసమే!

ఏప్రిల్-మే నెలల్లో చూసినా... పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 4.1 శాతం నుంచి 3.7 శాతానికి పడిపోయింది. మైనింగ్ రంగంలో వృద్ధి 4.8 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది. తయారీ రంగంలోనూ వృద్ధి రేటు 4.2 శాతం నుంచి 3.2 శాతానికి చేరింది.

రిటైల్ ధరల తీరిది...

వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం నిజానికి మైనస్ 2 లేదా ప్లస్‌తో 4 శాతంగా ఉండాలన్నది అధికారిక నిర్దేశం. జూన్ నెలలో ఈ రేటు 3.18 శాతంగా (2018 జూన్‌తో పోల్చి) నమోదయ్యింది. నిజానికి ఆర్‌బీఐ నిర్దేశిత రేటుకన్నా (2 శాతానికి ప్లస్ 2 శాతం లెక్కన) ఇంతకన్నా తక్కువగానే ఉన్నప్పటికీ, ఆరు నెలల నుంచీ వరుసగా రిటైల్ ద్రవ్యోల్బణం రేటు పెరుగుతూ వస్తున్న విషయం గమనార్హం. ద్రవ్యోల్బణం కట్టడి నేపథ్యంలో ఆర్‌బీఐ వరుసగా ఆరు నెలల్లో రెపో రేటును 0.75 శాతం తగ్గించిన సంగతి తెలిసిందే. సీపీఐలో ఉండే మొత్తం ఐదు

విభాగాలనూ వేర్వేరుగా చూస్తే...

- ఆహారం, పానీయాల ధరల పెరుగుదల రేటు 2.37 శాతంగా (2018 జూన్‌తో పోల్చి) నమోదయ్యింది.
- పాన్, పొగాకు ఇతర మత్తుప్రేరితాల రేట్లు 4.11 శాతం ఎగశాయి
- వస్త్రాలు, పాదరక్షల విభాగంలో రేటు 1.52 శాతంగా ఉంది.
- గృహ విభాగంలో రేటు 4.84 శాతంగా నమోదయ్యింది.
- ఇంధనం, లైట్ విభాగంలో ద్రవ్యోల్బణం రేటు 2.32 శాతంగా ఉంది.

ఆహార ధరలు వేర్వేరుగా చూస్తే...

మాంసం, చేపల ధరల స్పీడ్ భారీగా 9.01 శాతంగా ఉంది. పప్పు దినుసుల ధరలు 5.68 శాతం, కూరగాయల ధరలు 4.66 శాతం ఎగశాయి. తక్కువ శాతాల్లో ధరలు పెరిగిన ఉత్పత్తుల్లో తృణధాన్యాలు (1.31 శాతం), గుడ్లు (1.62 శాతం), పాలు, పాల ఉత్పత్తులు (0.63 శాతం), చమురు, వెన్న (0.74 శాతం), సుగంధ ద్రవ్యాలు (1.59 శాతం) ఉన్నాయి. అయితే పండ్లు (-4.18 శాతం), చక్కెర, టీపి ఉత్పత్తుల (-0.09 శాతం) ధరలు తగ్గాయి.

నిఫ్టీ 50

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
WIPRO	259.8	-2.97
ONGC	148.9	-2.74
BAJFINANCE	3,382.00	-2
COALINDIA	230.5	-1.87
LT	1,468.00	-1.82
POWERGRID	205	-1.73
AXISBANK	754.05	-1.61
IOC	145.55	-1.59
INDUSINDBK	1,517.05	-1.57
BPCL	345.6	-1.41

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
VEDL	167.6	2.41
SUNPHARMA	407.55	2.36
TATASTEEL	472.6	2.29
ASIANPAINT	1,362.80	2.28
YESBANK	94.35	2.06
HEROMOTOCO	2,557.00	1.96
TATAMOTORS	159	1.4
BAJAJFINSV	7,750.00	1.36
INFY	730.05	1.19
BRITANNIA	2,786.05	0.76

'సుజుకీ జిక్సర్' నూతన వెర్షన్

ప్రారంభ ధర రూ.1,00,212

సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా.. తన సరికొత్త 'జిక్సర్' బైక్‌ను శుక్రవారం మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్‌తో విడుదలైన ఈ బైక్ ప్రారంభ ధర రూ.1,00,212 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)గా నిర్ణయించింది. ఫోర్-స్ట్రోక్, సింగిల్ సిలిండర్, 155సీసీ ఇంజిన్‌తో అందుబాటులోకి వచ్చింది.

ఐసీఏఐ సెంట్రల్ కౌన్సిల్‌లోకి మూర్తి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) సెంట్రల్ కౌన్సిల్‌కు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ట్యాక్స్ నిపుణుడు డాక్టర్ కె.సీహెచ్.ఎ.వి.ఎస్.ఎన్.మూర్తి ఎంపికయ్యారు. నాలుగేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఈయన ట్యాక్స్ అంశాలకు సంబంధించి 'సాక్షి'లో వ్యాసాలు రాస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో స్టార్టప్‌లకు ప్రోత్సాహం

- ఉద్యోగాల కల్పన, అదనపు ఆదాయానికి మార్గం
- కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి ఠాకూర్

న్యూఢిల్లీ: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కల్పనకు, రైతులకు అదనపు ఆదాయం తెచ్చిపెట్టేందుకు స్టార్టప్‌లను ప్రోత్సహించే వాతావరణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ అన్నారు. నైపుణ్యాలు, విద్యార్హతల లేమితో పల్లెల్లో యువత నిరుద్యోగ సవాలను ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. ''నేడు వ్యవసాయ సంబంధిత స్టార్టప్‌లు భారీ సంఖ్యలోనే ఉన్నాయి. మరిన్ని స్టార్టప్‌లను యువత ఏర్పాటు చేసే దిశగా ప్రోత్సాహించేందుకు, గ్రామీణ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయాలి. ప్రధానంగా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్ల ఏర్పాటు విషయంలో పలు ప్రభు

సాక్షి స్పోర్ట్స్
శనివారం
13-7-2019

సెరెనా విలియమ్స్ X సిమోనా హలెప్

నేడు వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్

సాయంత్రం గం. 5.30 నుంచి స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్-1లో ప్రత్యక్ష ప్రసారం

• ముఖాముఖి రికార్డులో సెరెనా 9-1తో హలెప్‌పై ఆధిక్యంలో ఉంది. • సెరెనా గెలిస్తే అత్యధిక గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన మార్గరెట్ కోర్ట్ ఆల్‌టైమ్ రికార్డు (24 టైటిల్స్)ను సమం చేస్తుంది.

రాహుల్‌కు రజతం

కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ టోర్నీ

అపియా (సమోవా): తెలుగు తేజం రాగాల వెంకట రాహుల్ కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో రజత పతకంతో మెరిశాడు. పురుషుల 89 కేజీల ఈవెంట్‌లో పోటీపడిన ఈ గుంటూరు జిల్లా వెయిట్‌లిఫ్టర్ 325 కేజీల బరువెత్తి రెండో స్థానంలో నిలిచాడు. గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ గేమ్స్ చాంపియన్ అయిన రాహుల్ క్లీన్ అండ్ జెర్క్‌లో 145 కేజీలు, స్నాచ్‌లో 180 కేజీల బరువెత్తాడు. ఓవరాల్‌గా 325 కేజీలతో రజతం కైవసం చేసుకున్నాడు. మిగతా భారత వెయిట్‌లిఫ్టర్లలో అజయ్ సింగ్ కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో కొత్త రికార్డు నెలకొల్పి బంగారు పతకం గెలిచాడు. 81 కేజీల కేటగిరీలో పోటీపడిన అజయ్ క్లీన్ అండ్ జర్క్‌లో తన బరువుకు రెండింతలు ఎక్కువైన 190 కేజీల బరువెత్తి రికార్డు నెలకొల్పాడు. స్నాచ్‌లో 148 కిలోల బరువెత్తి మొత్తం 338 కేజీలతో స్వర్ణం గెలిచాడు. ఈ కేటగిరీలో భారత్‌కే చెందిన పవుల్ చంగ్మయ్ రజతం నెగ్గాడు. అతను 313 కేజీల (135+178) బరువెత్తాడు.

సత్యన్-అమల్‌రాజ్ జంటకు కాంస్యం

గీలాంగ్ (మెల్‌బోర్న్): ఆస్ట్రేలియన్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో సత్యన్- అమల్ రాజ్ (భారత్) జోడీ కాంస్య పతకాన్ని గెలిచింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో సత్యన్-అమల్‌రాజ్ జంట 12-14, 9-11, 8-11తో టాప్ సీడ్ యంగ్‌సిక్- లీ సంగ్సు (కొరియా) ద్వయం చేతిలో ఓడిపోవడంతో భారత జంటకు కాంస్య పతకం ఖాయమైంది. ప్రిక్వార్టర్స్‌లో ఈ జంట 11-7, 11-3, 11-8తో డేవిడ్-టౌన్‌సెండ్ (ఆస్ట్రేలియా) ద్వయంపై, క్వార్టర్స్‌లో 5-11, 11-6, 14-12, 11-8తో జాంగ్ వూజిన్-జాంగ్‌హూన్ (కొరియా) జోడీపై గెలుపొందింది.

క్వార్టర్స్‌లో ప్రణయ్, సౌరభ్

పులెర్టాన్: యూఎస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత క్రీడాకారులు ప్రణయ్, సౌరభ్ వర్మ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రణయ్ 21-16, 18-21, 21-16తో క్వాంగ్ హీ హో (దక్షిణ కొరియా)పై... సౌరభ్ వర్మ 21-11, 19-21, 21-12తో భారతీకే చెందిన లక్ష్య సేన్‌పై విజయం సాధించారు. ప్రణయ్, సౌరభ్‌ల మధ్య క్వార్టర్ ఫైనల్ పోరు జరగనుండటంతో భారత క్రీడాకారుడికి సెమీఫైనల్ బెర్త్ ఖాయమైంది. ముఖాముఖి రికార్డులో సౌరభ్ వర్మ 3-0తో ప్రణయ్‌పై ఆధిక్యంలో ఉన్నాడు.

నేడు ఆల్‌స్టార్స్ కబడ్డీ మ్యాచ్

సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఏడో సీజన్ ఈనెల 20న ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహకులు ఓ ఆసక్తికర మ్యాచ్‌కు రంగం సిద్ధం చేశారు. జాతీయ, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుల మధ్య ఆల్‌స్టార్ మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు మషాల్ స్పోర్ట్స్ పేర్కొంది. వరల్డ్-7, ఇండియన్-7 జట్ల మధ్య నేడు జరుగనున్న ఈ మ్యాచ్‌కు గచ్చిబౌలి స్టేడియం వేదిక కానుంది. వరల్డ్ జట్టుకు ఫజల్, భారత జట్టుకు అజయ్ ఠాకూర్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు.

రాత్రి 7 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్-2లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

జట్ల వివరాలు

ఇండియన్-7: మణీందర్, పవన్, రవీంద్ పహాల్, వికాస్, సునీల్, దీపక్ హుడా, పర్దీప్ నర్వాల్, గిరీశ్, సుర్జీత్, అజయ్ ఠాకూర్ (కెప్టెన్), సందీప్ నర్వాల్, నితీశ్, బల్వాన్ సింగ్ (కోచ్). **వరల్డ్-7:** ఇస్మాయిల్, లాల్‌మనోహర్, గఫారి, టిన్ పోన్‌చో, షాజిద్, డాంగ్ యు కిమ్, జాంగ్ కున్ లీ, ఎమాద్, అబోజర్, ఫర్హాద్, ఫజల్, మసూర్ కరీమ్, ఈపీ రావు (కోచ్).

జొకోవిచ్ సిక్సర్

- వింబుల్డన్ టోర్నీలో ఆరోసారి ఫైనల్ చేరిన సెర్బియా స్టార్
- సెమీస్‌లో బాటిస్టా అగుట్‌పై విజయం

లండన్: ఈ సీజన్‌లో తన అద్వితీయ ప్రదర్శన కొనసాగిస్తూ ప్రపంచ నంబర్‌వన్, డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జొకోవిచ్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ జొకోవిచ్ (సెర్బియా) 6-2, 4-6, 6-3, 6-2తో 23వ సీడ్ బాటిస్టా అగుట్ (స్పెయిన్)పై విజయం సాధించాడు. రెండో సీడ్ రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), మూడో సీడ్ రాఫెల్ నాదల్ (స్పెయిన్) మధ్య రెండో సెమీఫైనల్ మ్యాచ్ విజేతతో ఆదివారం జరిగే ఫైనల్లో జొకోవిచ్ తలపడతాడు. ఈ ఏడాది బాటిస్టా అగుట్‌తో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయిన జొకోవిచ్ మూడోసారి మాత్రం విజయాన్ని రుచి చూశాడు. 27వ ప్రయత్నంలో కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీఫైనల్ చేరిన అగుట్ ఆ అడ్డంకిని మాత్రం దాటలేకపోయాడు. 2 గంటల 49 నిమిషాలపాటు జరిగిన పోరులో జొకోవిచ్‌కు రెండో సెట్ మినహా అంతగా ప్రతిఘటన ఎదురుకాలేదు. మ్యాచ్ మొత్తంలో తొమ్మిది ఏస్‌లు సంధించిన జొకోవిచ్ మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. నెట్ వద్దకు 53 సార్లు దూసుకొచ్చిన అతను 42 సార్లు పాయింట్లు సాధించడం విశేషం. అగుట్ సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసిన జొకోవిచ్ రెండో సెట్‌లో ఒకసారి తన సర్వీస్‌ను కోల్పోయాడు. 42 విన్నర్స్ కొట్టిన జొకోవిచ్ 29 అనవసర తప్పిదాలు చేశాడు. సెమీస్ చేరే క్రమంలో పదో సీడ్ ఖచనోవ్ (రష్యా)తోపాటు 26వ సీడ్ గిడో పెల్లా (అర్జెంటీనా), 28వ సీడ్ పెయిర్ (ఫ్రాన్స్)లపై నెగ్గిన అగుట్ కీలక మ్యాచ్‌లో మాత్రం జొకోవిచ్ ప్రావీణ్యం ముందు నిలబడలేకపోయాడు. కేవలం ఐదు ఏస్‌లు సంధించిన అగుట్ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. నెట్ వద్దకు 25 సార్లు దూసుకొచ్చి 16 సార్లు సఫలమయ్యాడు. అయితే కీలకదశలో సర్వీస్‌లను కోల్పోవడంతో అగుట్‌కు ఓటమి తప్పలేదు. అగుట్‌పై విజయంతో జొకోవిచ్ తన కెరీర్‌లో 25వసారి గ్రాండ్‌స్లామ్ టోర్నీలో టైటిల్ పోరుకు చేరాడు. 15 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన అతను 9సార్లు రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. వింబుల్డన్ ట్రోఫీని నాలుగుసార్లు (2011, 2014, 2015, 2018) నెగ్గిన జొకోవిచ్ ఒకసారి (2013లో) రన్నరప్‌గా నిలిచాడు.

> చిన్నతనం నుంచి వింబుల్డన్ టోర్నమెంట్‌లో ఆడాలని కలలు గన్నాను. ఆరోసారి ఇక్కడ ఫైనల్ ఆడబోతున్నందుకు నా కల మరోసారి నిజమైందని అనుకుంటున్నాను. కెరీర్‌లో ఎన్నో టోర్నమెంట్‌లలో ఫైనల్స్ ఆడినప్పటికీ వింబుల్డన్‌లో టైటిల్ పోరు అంటే అదో ప్రత్యేక సందర్భంలాంటిదే. - జొకోవిచ్

ప్రపంచకప్ ప్రదర్శనపై సమీక్ష

కోచ్, కెప్టెన్‌లతో మాట్లాడనున్న సీఓఏ

ముంబై: ప్రపంచకప్‌లో భారత జట్టు ప్రదర్శనను సమీక్షించాలని క్రికెట్ పరిపాలకుల కమిటీ (సీఓఏ) నిర్ణయించింది. దీనికి సంబంధించి త్వరలోనే జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి, కోచ్ రవిశాస్త్రిలతో సీఓఏ సమావేశమవుతుంది. మెగా టోర్నీ గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన టీమిండియా అనూహ్యంగా సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడి నిష్క్రమించింది. ఇంగ్లండ్ నుంచి కోహ్లి, శాస్త్రి తిరిగి రాగానే సీఓఏ సభ్యులు వినోద్ రాయ్, డయానా ఎడుల్జీ, రవి తోడ్గే వారితో చర్చిస్తారు. దీంతో పాటు సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్‌తో కూడా ప్రత్యేకంగా భేటీ ఉంటుంది. ముఖ్యంగా అంబటి రాయుడు విషయంలో సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరించిన తీరును సీఓఏ ప్రశ్నించే అవకాశం ఉంది. రాయుడు మిడిలార్డర్‌లో సరైనవాడని కాదని భావిస్తే ప్రపంచ కప్ ముందు జరిగిన ఆఖరి సిరీస్ (ఆస్ట్రేలియాతో) వరకు కూడా అతడిని ఎందుకు ఆడించారనే విషయాన్ని కమిటీ ప్రశ్నించవచ్చు. అదే విధంగా దినేశ్ కార్తీక్ వైఫల్యం, సెమీస్‌లో ధోని ఏడో స్థానంలో ఆడిన విషయాలు కూడా భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు 2020 టి20 ప్రపంచకప్ కోసం భారత జట్టును సిద్ధం చేసే విషయంలో సెలక్షన్ కమిటీ సూచనలను సీఓఏ కోరనుంది.

రేపు భారత జట్టు రాక...

ప్రపంచకప్ ప్రస్థానాన్ని ముగించిన భారత క్రికెట్ జట్టు ఆదివారం స్వదేశం చేరుకోనుంది. విడిగా కాకుండా జట్టు ఆటగాళ్లందరూ కలిసి ఒకేసారి ముంబైకి ప్రయాణిస్తారు. 'టోర్నీ ముగిశాక కొందరు ఆటగాళ్లు ఇంగ్లండ్‌లోనే ఉండి విరామం కోరుకుంటారని వినిపించింది. అయితే అది వాస్తవం కాదు. జట్టు సభ్యులంతా ఆదివారం లండన్‌లో ఒక్కచోటికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ముంబై విమానమెక్కుతారు. సెమీస్ ఓటమి తర్వాత క్రికెటర్లంతా చాలా బాధలో ఉన్నారు' అని బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. టోర్నీ నుంచి నిష్క్రమించిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి ధోని రిటైర్మెంట్‌పైనే ఉంది. దీనిపై అతను మాత్రం ఇప్పటి వరకు పెదవి విప్పలేదు. ముంబై నుంచి స్వస్థలం రాంచీ చేరుకున్న తర్వాతే ధోని ఏదైనా ప్రకటన చేసే అవకాశం ఉంది.

'4'లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ లేకే ఓడాం

హెడ్ కోచ్ రవిశాస్త్రి విశ్లేషణ

ఎప్పటి నుంచో వెంటాడిన 'నాలుగో' సమస్యను సమస్యగానే ఉంచడం వల్ల ప్రపంచకప్ ఆశలు ఆవిరయ్యాయని భారత ప్రధాన కోచ్ రవిశాస్త్రి ఎట్టకేలకు అంగీకరించారు. మిడిలార్డర్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ లేకే సెమీఫైనల్లో కంగుతిన్నామని రవిశాస్త్రి అన్నారు. టీమిండియా పరాజయాన్ని విశ్లేషించిన ఆయన ఈ లోటుపై తప్పకుండా సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిందేనని సూచించారు. 'మిడిలార్డర్‌కు కీలకమైన నాలుగో స్థానాన్ని మొదట్లో రాహుల్‌తో లాగించాం. టోర్నీ మధ్యలో ఓపెనర్ ధావన్ గాయంతో నిష్క్రమించడంతో అతన్ని ఓపెనర్‌గా దింపాల్సి వచ్చింది. విజయ్ శంకర్‌ను ఆ నాలుగో స్థానంలో ఆడించినా... అతనూ గాయపడటంతో ఇక చేయాల్సిందేమీ లేకపోయింది' అని రవిశాస్త్రి వివరించారు. మయాంక్ అగర్వాల్‌ను పిలిపించినా అప్పటికే సమయం మించిపోయిందన్నారు. ధోనిని బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు పంపలేదన్న గావస్కర్ విమర్శలపై మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞుడు, గొప్ప ఫినిషర్ అయిన ధోనిని ముందే పంపితే... అతను ఔటయితే ఇక గెలిచే పరిస్థితే ఉండదన్న విశ్లేషణతోనే మాజీ కెప్టెన్‌ను ఏడోస్థానంలో దింపామని... ఇది పూర్తిగా జట్టు నిర్ణయమని రవిశాస్త్రి చెప్పుకొచ్చారు. 'ఆఖరిదాకా వికెట్ కాపాడుకున్న ధోని కూడా గెలిపించగలననే ధీమాతోనే ఉన్నాడు. అతను రనౌట్ కానంత వరకు అతని కళ్లలో ఈ ఆత్మవిశ్వాసమే కనబడింది. దురదృష్టవశాత్తూ రనౌట్ కావడంతో ఓటమి తప్పలేదు' అని కోచ్ తెలిపారు.

మెరిసిన శ్రేయస్ అయ్యర్, ఖలీల్

తొలి వన్డేలో విండీస్ 'ఎ'పై భారత్ 'ఎ' విజయం

అంటిగ్వా: బ్యాటింగ్‌లో శ్రేయస్ అయ్యర్ (107 బంతుల్లో 77; 8 ఫోర్లు, సిక్స్), బౌలింగ్‌లో ఖలీల్ అహ్మద్ (3/16) మెరిపించడంతో... వెస్టిండీస్ 'ఎ'తో జరిగిన తొలి అనధికారిక వన్డే మ్యాచ్‌లో భారత్ 'ఎ' జట్టు 65 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 'ఎ' 48.5 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటైంది. విండీస్ బౌలర్ల ధాటికి భారత్ 'ఎ' 22 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో అయ్యర్, ఆంధ్ర రంజీ క్రికెటర్ హనుమ విహారి (63 బంతుల్లో 34; 3 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. నాలుగో వికెట్‌కు 95 పరుగులు జోడించారు. విండీస్ 'ఎ' బౌలర్లలో అకీమ్ జోర్డాన్ (4/43), రోస్టన్ ఛేజ్ (4/19) రాణించారు. అనంతరం విండీస్ 'ఎ' భారత బౌలర్ల ధాటికి 35.5 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. విండీస్ జట్టులో జొనాథన్ కార్టర్ (41 నాటౌట్), రామ్‌మన్ పావెల్ (40 బంతుల్లో 41; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), పియరీ (12) మినహా మిగతా బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరు దాటలేకపోయారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్, రాహుల్ చహర్, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీశారు.

'ఫైనల్' అంపైర్లు ధర్మసేన, ఎరాస్మస్

లండన్: విఖ్యాత లార్డ్స్ మైదానంలో ఆదివారం జరుగనున్న ప్రపంచ కప్ ఫైనల్‌కు కుమార ధర్మసేన (శ్రీలంక), మారిస్ ఎరాస్మస్ (దక్షిణాఫ్రికా) ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరించనున్నారు. రాడ్ టకర్ (ఆస్ట్రేలియా) థర్డ్ అంపైర్ కాగా, అలీమ్ దార్ (పాకిస్తాన్) నాలుగో అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇదే బృందం గురువారం నాటి ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ మధ్య జరిగిన రెండో సెమీఫైనల్‌కూ పనిచేసింది. అయితే, ధర్మసేన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ జేసన్ రాయ్‌ను ఔట్‌గా ప్రకటించిన తీరు వివాదాస్పదమైంది.

యూకేలో ఫైనల్ ఉచిత ప్రసారం

సొంతగడ్డపై టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచిన నేపథ్యంలో యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఆదివారం జరుగబోయే ప్రపంచ కప్ ఫైనల్‌ను ఉచిత ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు నిర్ణయించారు. యూకేలో 2005 నుంచి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల ప్రసార హక్కులు స్కై స్పోర్ట్స్ చేతిలోనే ఉన్నాయి. ప్రస్తుత కప్‌కు సంబంధించి యూకేలో ప్రసార హక్కులను చానెల్ 4 దక్కించుకుంది. స్కై స్పోర్ట్స్‌తో వ్యవహారం కుదరకపోవడంతో ఆ సంస్థ ఒప్పందం చేసుకోలేదు. అయితే, ఇంగ్లండ్ ఫైనల్ చేరిన నేపథ్యంలో చానెల్ 4 మెత్తబడి మెట్టుదిగింది.

44 ఏళ్ల వన్డే ప్రపంచ కప్ చరిత్రలో ఐదు జట్లే (వెస్టిండీస్, భారత్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, శ్రీలంక) ఇప్పటివరకు చాంపియన్లుగా నిలిచాయి. పెద్ద టోర్నీల్లో తేలిపోయే దురదృష్ట దక్షిణాఫ్రికాను మినహాయిస్తే మిగతా వాటిలో కచ్చితంగా జగజ్జేతగా నిలిచే సత్తా ఉన్నవి ఇంగ్లండ్, న్యూజిలాండ్. అయితే, వీటి పోరాటం ఇన్నాళ్లూ సెమీఫైనల్లోనో, ఫైనల్లోనో ముగిసింది. ఇక ఆ నిరీక్షణకు తెరపడే సమయం వచ్చింది. కొత్త చాంపియన్ ఆవిర్భావానికి వేదిక సిద్ధమవుతోంది. సరికొత్త చరిత్ర నమోదుకు కాలం వేచి చూస్తోంది. మరి ఈ జట్ల గత ఫైనల్ ప్రస్థానం ఎలా ఉందంటే?

కప్పు కొట్లాటలో...

- మూడుసార్లు ఇంగ్లండ్, ఒకసారి కివీస్ విఫలం
- తొలిసారి ఫైనల్లో తలపడుతున్న రెండు జట్లు
- ఎవరి కల నెరవేరినా చరిత్రే

సాక్షి క్రీడా విభాగం

ఇంగ్లండ్ మూడుసార్లు 1979, 1987, 1992లో న్యూజిలాండ్ 2015లో ప్రపంచ కప్ చివరి మెట్టు వరకు వచ్చాయి. ఇంగ్లిష్ జట్టు... వరుసగా వెస్టిండీస్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్ చేతిలో పరాజయం పాలై విశ్వ విజేతగా నిలిచే అవకాశం చేజార్చుకుంది. కివీస్‌ను గత కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా దెబ్బకొట్టింది. ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడనుండటం ఇదే మొదటిసారి కావడం ఓ విశేషమైతే... 12వ ప్రపంచ కప్ ద్వారా 23 ఏళ్ల తర్వాత కొత్త చాంపియన్‌ను ప్రేక్షకులు చూడబోతుండటం మరో విశేషం. చివరి సారిగా 1996లో (శ్రీలంక) ఓ కొత్త జట్టు జగజ్జేత అయింది.

ఇంగ్లండ్ ఆ మూడుసార్లు ఇలా...

క్రికెట్ పుట్టిల్లయిన ఇంగ్లండ్ ఇంతవరకు వన్డేల్లో విశ్వవిజేత కాలేకపోవడం ఆశ్చర్యమే. మంచి ఫామ్, గొప్ప ఆటగాళ్లు ఉన్నప్పటికీ కొన్ని తప్పిదాల కారణంగా ఆ జట్టు మిగతా దేశాలతో పోటీలో వెనుకబడిపోయింది. వీటిలో సంప్రదాయ టెస్టు తరహా ఆటను విడనాడకపోవడం మొదటిది. కాలానికి తగ్గట్లు మారకపోవడం రెండోది. ఇప్పుడు వాటిని ఛేదించి అమీతుమీకి సిద్ధమైంది. గతంలోని మూడు విఫలయత్నాలను గమనిస్తే...

వివ్ విధ్వంసంలో కొట్టుకుపోయింది...



వరుసగా రెండోసారి ఆతిథ్యమిచ్చిన 1979 కప్‌లో ఇంగ్లండ్ గ్రూప్ మ్యాచ్ లన్నిటిలో అజేయంగా నిలిచింది. కెప్టెన్ మైక్ బ్రియర్లీ, బాయ్‌కాట్ వంటి ఓపెనర్లతో, కుర్రాళ్లు గూచ్, బోథమ్, డేవిడ్ గోవర్‌లతో టైటిల్ ఫేవరెట్‌గా కనిపించింది. సెమీస్‌లో గట్టి పోటీని తట్టుకుని 9 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ఫైనల్ చేరింది. తుది సమరంలో మాత్రం భీకర వెస్టిండీస్‌కు తలొంచింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం ఓ తప్పిదం కాగా... విధ్వంసక వివ్ రిచర్డ్స్ (157 బంతుల్లో 138 నాటౌట్; 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ శతకంతో ఆతిథ్య జట్టును చితక్కొట్టాడు. కొలిస్ కింగ్ (66 బంతుల్లో 86; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) అతడికి అండగా నిలవడంతో కరీబియన్లు నిర్ణీత 60 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేశారు. ఛేదనలో బ్రియర్లీ (64), బాయ్‌కాట్ (57) అర్ధ సెంచరీలతో మంచి పునాది వేసినా జోయల్ గార్నర్ (5/38) ధాటికి గూచ్ (32) మినహా మిగతావారు విఫలమయ్యారు. వీరు కాక రాండల్ (15) మాత్రమే రెండంకెల స్కోరు చేయడంతో ఇంగ్లండ్ 51 ఓవర్లలో 194 పరుగులకే ఆలౌటైంది. 92 పరుగుల తేడాతో ఓడి కప్‌ను చేజార్చుకుంది.

గాటింగ్ షాట్‌తో గూబ గుయ్...

భారత్ ఆతిథ్యమిచ్చిన 1987 కప్‌లో గ్రూప్ దశలో రెండుసార్లు (ఫార్మాట్ ప్రకారం) పాకిస్తాన్ చేతిలో ఓడిన ఇంగ్లండ్... శ్రీలంక, వెస్టిండీస్‌లపై అజేయ విజయాలతో సెమీస్ చేరింది. సెమీస్‌లో నాటి డిఫెండింగ్ చాంపియన్ భారత్‌పై 35 పరుగులతో నెగ్గింది. ఫైనల్లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను 50 ఓవర్లలో 253/5 కు కట్టడి చేసింది. గూచ్ (35), అథె (58)కు తోడు కెప్టెన్ గాటింగ్ (41), అలెన్ లాంబ్ (45) రాణించడంతో లక్ష్యం దిశగా సాగింది. అయితే, 135/2తో ఉన్న దశలో గాటింగ్ అత్యుత్సాహ రివర్స్ స్వీప్ సీన్‌ను రివర్స్ చేసింది. స్కోరు 177 వద్ద అథెను ఔట్ చేసిన ఆసీస్ బౌలర్లు పట్టుబిగించి ఇంగ్లండ్‌ను 50 ఓవర్లలో 246/8కే పరిమితం చేశారు. కప్‌నకు అతి దగ్గరగా వచ్చిన ఇంగ్లండ్ ఏడు పరుగుల తేడాతో కోల్పోయింది.

పాక్ ప్రతాపాన్ని తట్టుకోలేక...

ఆ వెంటనే జరిగిన 1992 కప్‌లో రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఇంగ్లండ్ అదరగొట్టింది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. వర్షం రూపంలో అదృష్టం కలిసివచ్చి సెమీస్‌లో దక్షిణాఫ్రికాను 19 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు వెళ్లింది. అటువైపు ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో ఇంగ్లండ్‌దే కప్ అని అంతా అనుకున్నారు. కానీ, పాక్ పట్టువిడవకుండా ఆడి ఇంగ్లండ్ కలను చెదరగొట్టింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పాక్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ (72), జావెద్ మియాందాద్ (58) అర్ధసెంచరీలు, ఇంజమామ్ (42) అక్రమ్ (32) మెరుపులతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. ఛేదనలో అక్రమ్ (3/49), ముస్తాక్ అహ్మద్ (3/41), అకిబ్ జావెద్ (2/27) ప్రతాపానికి నీల్ ఫెయిర్ బ్రదర్ (62) తప్ప మిగతా ఇంగ్లండ్ ఆటగాళ్లు చేతులెత్తేశారు. దీంతో 49.2 ఓవర్లలో 227 పరుగులకే ఆలౌటై కప్‌నకు 22 పరుగుల దూరంలో ఆగిపోయింది.

కివీస్‌కు ఆసీస్ కిక్...

ప్రపంచ కప్‌లలో న్యూజిలాండ్‌ది స్థిరమైన ప్రదర్శన. టోర్నీ ఎక్కడ జరిగినా కనీసం సెమీస్ చేరే స్థాయి ఉన్న జట్టుగా బరిలో దిగుతుంది. మొత్తం 12 కప్‌లలో 8 సార్లు సెమీస్‌కు రావడమే దీనికి నిదర్శనం. వాస్తవానికి మార్టిన్ క్రో బ్యాటింగ్ మెరుపులతో సహా ఆతిథ్యమిచ్చిన 1992 కప్‌లోనే కివీస్ హాట్ ఫేవరెట్‌గా కనిపించింది. కానీ, సెమీస్‌లో పాకిస్తాన్ విజృంభణకు తలొంచింది. మళ్లీ 2015లో సహ ఆతిథ్యంలో కెప్టెన్ మెకల్లమ్ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో మెగా టోర్నీలో విజేతగా నిలిచేలా కనిపించింది. అయితే ఫైనల్లో ఆస్ట్రేలియాను నిలువరించలేకపోయింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నా... భీకర ఫామ్‌లో ఉన్న మెకల్లమ్ (0) డకౌట్ కావడంతో మానసికంగా బలహీన పడిపోయింది. ఇలియట్ (83), రాస్ టేలర్ (40) మాత్రమే రాణించడంతో 45 ఓవర్లలో 183కే ఆలౌటైంది. స్వల్ప స్కోరును ఆస్ట్రేలియా 33.1 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి ఛేదించింది.

విశ్వాసపరీక్షకు సిద్ధం!

- కర్ణాటక విధానసౌధలో ముఖ్యమంత్రి హెచ్.డి.కుమారస్వామి ప్రకటన
- విశ్వాసపరీక్షకు తేదీని ఖరారు చేయాలని స్పీకర్ రమేశ్‌కు విజ్ఞప్తి
- రాజీనామాలపై 16 వరకూ నిర్ణయం తీసుకోవద్దని సుప్రీం ఆదేశం

శుక్రవారం బెంగళూరులో విధానసౌధలో మాట్లాడుతున్న సీఎం కుమారస్వామి

బెంగళూరు/న్యూఢిల్లీ: కర్ణాటకలో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభం మరో మలుపు తిరిగింది. సంకీర్ణ ప్రభుత్వ మనుగడపై అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో తాను విశ్వాసపరీక్షకు వెళతానని కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రకటించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. శుక్రవారం నుంచి కర్ణాటక అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో విధానసౌధలో సీఎం మాట్లాడారు. విశ్వాసపరీక్ష విషయంలో తాను స్వచ్ఛందంగానే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విశ్వాసపరీక్షకు తేదీని ఖరారు చేయాలని స్పీకర్ రమేశ్ కుమార్‌ను కోరారు. అధికార దుర్వినియోగానికి పాల్పడాలన్న ఉద్దేశం తనకు లేదని పునరుద్ఘాటించారు. అనంతరం బిజినెస్ అడ్వైజరీ కమిటీ భేటీలో బుధవారం విశ్వాసపరీక్ష జరపాలని సీఎం తీర్మానించారు. అయితే ఈ భేటీకి బీజేపీ సభ్యులు హాజరుకాకపోవడంతో తుది నిర్ణయం తీసుకోలేదు. కాగా, 16 మంది రెబెల్ ఎమ్మెల్యేల్లో నలుగురితో కుమారస్వామి టచ్‌లో ఉన్నారనీ, అందుకే విశ్వాసపరీక్ష విషయంలో ముందుకెళుతున్నారనీ జేడీఎస్ సన్నిహితవర్గాలు తెలిపాయి.

యథాతథ స్థితి: సుప్రీంకోర్టు

10 మంది రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలు, అనర్హత విషయంలో జూలై 16 వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. అప్పటివరకూ యథాతథ స్థితిని కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా రెబెల్ ఎమ్మెల్యేల న్యాయవాది రోహత్గీ వాదిస్తూ..'మా పిటిషనర్లపై అనర్హత వేటు వేసేందుకే స్పీకర్ ఇంకా రాజీనామాలను ఆమోదించలేదు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక విప్ జారీచేయడం ద్వారా వీరిపై అనర్హత వేటేయాలని చూస్తున్నారు. కోర్టు అధికారాన్నే ప్రశ్నిస్తూ, తనకు సమయం కావాలంటూ స్పీకర్ రెండు పడవలపై ప్రయాణం చేస్తున్నారు' అని వాదించారు. ఈ వాదనల్ని స్పీకర్ తరపు లాయర్ సింఘ్వీ ఖండించారు.

స్పీకర్ మమ్మల్నే సవాల్ చేస్తున్నారా?

ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పీకర్ విషయంలో ఒకింత ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పీకర్ తరపున న్యాయవాది అభిషేక్ సింఘ్వీని ఉద్దేశించి ధర్మాసనం స్పందిస్తూ.. 'కర్ణాటక స్పీకర్ మా అధికారాన్ని, హోదాను సవాల్ చేస్తున్నారా? ఈ కేసులో స్పీకర్‌కు ఆదేశాలివ్వడంపై మాకున్న అధికారాలను సవాల్ చేస్తున్నారా? స్పీకర్‌కు సంబంధించిన ఏ విషయమైనా మమ్మల్ని చేతులు ముడుచుకుని కూర్చోమంటున్నారా? ఎమ్మెల్యేల రాజీనామాల కంటే ముందు అనర్హతపై చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని స్పీకర్ చెబుతున్నారా?' అని ప్రశ్నలవర్షం కురిపించింది. దీనికి సింఘ్వీ 'అవును. ఈ కేసులో అంతే' అని బదులిచ్చారు. దీంతో అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తూ..'ఈ కేసు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32తో పాటు 190, 361తో ముడిపడుంది. రాజీనామాలపై అనర్హత కంటే ముందే స్పీకర్ నిర్ణయం తీసుకోవాలా? అన్న విషయాన్ని పరిశీలించాలి. విస్తృత అంశాలను పరిశీలించేందుకు విచారణను జూలై 16కు(మంగళవారానికి) వాయిదా వేస్తున్నాం' అని స్పష్టం చేసింది.

సీఎం ఎప్పుడు కోరినా రెడీ: స్పీకర్

కర్ణాటక అసెంబ్లీలో విశ్వాసపరీక్ష నిర్వహించాలన్న ముఖ్యమంత్రి కుమారస్వామి విజ్ఞప్తిపై స్పీకర్ రమేశ్ కుమార్ స్పందించారు. కుమారస్వామి ఎప్పుడు కోరితే అప్పుడు విశ్వాస పరీక్షకు స్లాట్ కేటాయిస్తానని తెలిపారు. 'ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో తాను అధికారంలో కొనసాగలేనని సీఎం అన్నారు. సీఎం బలపరీక్ష నిర్వహించాలని నన్ను కోరితే మరుసటి రోజే ఈ ప్రక్రియను చేపట్టవచ్చు' అని రమేశ్‌కుమార్ వెల్లడించారు. ఫలానా తేదీన విశ్వాసపరీక్ష కోసం సిద్ధమవ్వాలని తాను ముఖ్యమంత్రిని ఆదేశించలేనని స్పష్టం చేశారు. ఇక రెబెల్ ఎమ్మెల్యేలు ఆనంద్ సింగ్, ప్రతాప్ గౌడ, నారాయణ గౌడల రాజీనామాల విషయమై మాట్లాడుతూ..'వాళ్లు నా దగ్గరకు వస్తే రాజీనామాల ప్రక్రియను మొదలుపెడతా. ఒకవేళ వాళ్లు రాకుంటే ఇంట్లో హాయిగా నిద్రపోతా. అంతే' అని వ్యాఖ్యానించారు. ఒకవేళ స్పీకర్ 16 మంది రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదిస్తే కాంగ్రెస్-జేడీఎస్ బలం 100కు, ఇద్దరు స్వతంత్రుల మద్దతున్న బీజేపీ బలం 107కు చేరుకుంది. మరోవైపు కాంగ్రెస్-జేడీఎస్ పార్టీలు కలిసి విశ్వాస పరీక్షపై నిర్ణయం తీసుకున్నాయని సీఎల్పీ నేత సిద్ధరామయ్య తెలిపారు. అసెంబ్లీలో బలం లేకుంటే ఎవ్వరూ విశ్వాసపరీక్షను కోరరనీ, తమ ప్రభుత్వానికి మెజారిటీ ఉందని పునరుద్ఘాటించారు.

అసెంబ్లీకి రెబల్స్ దుమ్మా

సాక్షి, బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభంకాగా, సమావేశాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేలందరికీ కాంగ్రెస్, జేడీఎస్‌లు విప్ జారీచేశాయి. సమావేశాలకు హాజరై ప్రభుత్వానికి అనుకూలంగా మద్దతును తెలపాలని ఆదేశించాయి. ఆదేశాలను ధిక్కరిస్తే అనర్హత వేటు వేస్తామని హెచ్చరించాయి. ఈ విప్‌లను బేఖాతరు చేసిన రెబల్ ఎమ్మెల్యేలు సమావేశాలకు రాలేదు.

రిసార్టుకు బీజేపీ ఎమ్మెల్యేలు

బలపరీక్షకు సిద్ధంగా ఉన్నామని కర్ణాటక సీఎం ప్రకటించడతో బీజేపీ నేతలు అప్రమత్తమయ్యారు. చివరి నిమిషంలో బీజేపీ ఎమ్మెల్యేలు అధికారపక్షం ప్రలోభాలకు లొంగకుండా అందరినిరాజానుకుంటె సమీపంలోని రమడా రిసార్టుకు తరలించారు. ఈ విషయమై కర్ణాటక బీజేపీ చీఫ్ యడ్యూరప్ప మాటాడారు. 'ఈ పరిస్థితుల్లో మా ఎమ్మెల్యేలు అంతా కలసికట్టుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అలాగే అందరూ కలిసి అసెంబ్లీకి రావాలని నిర్ణయించారు' అని తెలిపారు. రెబెల్ ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామాలు చేసినందున కాంగ్రెస్, జేడీఎస్ పార్టీలు జారీచేసే విప్‌లు వర్తించబోవని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరినీ యశవంతపురలోని తాజ్‌వివాంటా హోటల్‌కు తీసుకెళ్లారు.

ధనబలంతో ప్రభుత్వాల్ని కూల్చేస్తున్నారు: రాహుల్

అహ్మదాబాద్: వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చేయడానికి బీజేపీ తన ధన బలాన్ని వాడుతోందని, బెదిరింపులకు పాల్పడుతోందనీ, కర్ణాటకలోనూ ఇదే జరుగుతోందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ ఆరోపించారు. అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు రాహుల్‌పై వేసిన పరువునష్టం కేసులో విచారణకు హాజరయ్యేందుకు ఆయన శుక్రవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు వచ్చారు. అక్కడ విలేకరులతో మాట్లాడారు. 'తమకు వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చేయడమే బీజేపీ పని. ధన బలాన్ని ఉపయోగించడం, ఇతర పార్టీల నేతలను బెదిరించడం, భయపెట్టడం ద్వారా ఇతర పార్టీల ప్రభుత్వాలను బీజేపీ ఏ రాష్ట్రంలో వీలైతే ఆ రాష్ట్రంలో కూల్చేస్తోంది. మొదట దీన్ని మనం గోవాలో చూశాం. ఈశాన్య భారతంలో ఇదే జరిగింది. కర్ణాటకలోనూ బీజేపీ అదే ప్రయత్నాల్లో ఉంది' అని ఆరోపించారు.

రాహుల్‌కు బెయిలు మంజూరు

నోట్ల రద్దుసమయంలో అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు రూ. 750 కోట్ల విలువైన పాత నోట్లను కొత్త నోట్లతో మార్చిడి చేసిందన్న రాహుల్ ఆరోపణలపై ఆ బ్యాంక్ గతంలో పరువునష్టం దావావేసింది. ఈ కేసులో అహ్మదాబాద్ కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ హాజరయ్యారు. తాను ఏ తప్పూ చేయలేదనీ, తప్పుగా మాట్లాడలేదని కోర్టుకు రాహుల్ విన్నవించారు. రాహుల్ వాదనలను విన్న అనంతరం, ఆయన తరపు లాయరు సమర్పించిన బెయిలు దరఖాస్తును కోర్టు ఆమోదించి, రాహుల్‌కు బెయిలు మంజూరు చేసింది. ప్రస్తుతం రాహుల్ గాంధీపై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పరువునష్టం కేసులున్నాయి.

అహ్మదాబాద్‌లో కోర్టు ప్రాంగణంలో రాహుల్ గాంధీ

ఫిరాయింపు నేతల్లో ముగ్గురికి మంత్రి పదవులు

- నేడు ప్రమాణ స్వీకారం
- జీఎఫ్‌పీ మంత్రుల రాజీనామాను కోరిన ముఖ్యమంత్రి


సావంత్

పనాజీ: కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురికి మంత్రివర్గంలో స్థానం లభించనుంది. వారితో పాటు డిప్యూటీ స్పీకర్ మైఖేల్ లోబోను మంత్రివర్గంలో చేర్చుకోనున్నట్టు అధికార బీజేపీ నాయకుడొకరు తెలిపారు. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న గోవా ఫార్వర్డ్ పార్టీ(జీఎఫ్‌పీ) మంత్రులు ముగ్గురినీ తొలగించనున్నట్టు స్పష్టం చేశారు. గోవాలో ప్రమోద్ సావంత్ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి జీఎఫ్‌పీ మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ సరదేశి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. గోవా శాసన సభలోని 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో పది మంది గత బుధవారం బీజేపీలో చేరారు. వారితో కలిసి లోబో శుక్రవారం ఢిల్లీలో అమిత్ షాను కలిసి వచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల చేరికతో 40 మంది సభ్యులున్న శాసన సభలో బీజేపీ బలం 27కు పెరిగింది. ఇదిలా ఉండగా, తమ మంత్రివర్గంలోని జీఎఫ్‌పీకి చెందిన ముగ్గురు మంత్రులను రాజీనామా చేయాలని కోరినట్టు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ చెప్పారు. అలాగే, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల రోహన్ కాంటేను కూడా మంత్రి పదవికి రాజీనామా చేయాలని అడిగినట్టు చెప్పారు.మంత్రి వర్గంలోకి కొత్తగా నలుగురిని తీసుకుంటున్నందున వీరి రాజీనామాలను కోరినట్టు శుక్రవారం ఆయన తెలిపారు.అధిష్టానం చెప్పిన మేరకే తానీ నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

చిన్నారుల సంక్షేమంపై దృష్టి పెట్టండి

బీజేపీ మహిళా ఎంపీల భేటీలో ప్రధాని మోదీ సూచన

న్యూఢిల్లీ: చిన్నారుల సంక్షేమంపై దృష్టి సారించాలని ప్రధాని మోదీ మహిళా ఎంపీలను కోరారు. బీజేపీకి చెందిన 30 మందికి పైగా మహిళా ఎంపీలతో శుక్రవారం ఆయన తన నివాసంలో భేటీ అయ్యారు. ప్రతి వారూ తమ నియోజకవర్గం పరిధిలోని చిన్నారుల ఆరోగ్యం, పారిశుధ్యం, పోషకాహారలోపం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారి స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి మహిళా ఎంపీ ఒక వ్యవస్థ వంటి వారని, ప్రజలతో సులభంగా మమేకం కాగలిగిన అద్భుత నైపుణ్యం మహిళల సొంతమన్నారు. ఈ సందర్భంగా ఎంపీలు ప్రధానితో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారని అధికార వర్గాలు తెలిపాయి. కాగా, అధికార పార్టీకి చెందిన ఎంపీలతో ప్రధాని మోదీ జరుపుతున్న వరుస భేటీల్లో ఇది ఐదోది. ఇప్పటి వరకు ఆయన ఓబీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ, యువ ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ సమావేశాల ద్వారా ఉభయ సభలకు చెందిన పార్టీలోని అన్ని వర్గాల ఎంపీలు ప్రధానితో పరిచయం చేసుకోవడంతోపాటు నేరుగా వివిధ అంశాలపై చర్చలు జరిపే అవకాశం లభిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

యుద్ధవిమానాలు పోతేనే గగనతలం తెరుస్తాం

వాణిజ్య విమానాల రాకపోకలపై భారత్‌కు పాక్ సూచన

ఇస్లామాబాద్: సరిహద్దుల్లోని యుద్ధ విమానాలను భారత్ తరలిస్తే తప్ప తమ దేశం గుండా వాణిజ్య విమానాలకు గగనతలం తెరవబోమని పాకిస్తాన్ విమానయాన కార్యదర్శి షారుక్ నుస్రత్ స్పష్టంచేశారు. పుల్వామా తీవ్రవాద దాడి అనంతరం పాక్‌లోని బాలాకోట్‌లో జైషే మహ్మద్ తీవ్రవాద స్థావరాలను భారత యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 26 తర్వాత నుంచి పాక్ తన గగనతలంపైనుంచి భారత విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. నుస్రత్ ఆదేశాలతో పాక్ విమాన యాన శాఖకు చెందిన సెనేట్ స్టాండింగ్ కమిటీ భారత అధికారులకు సమాచారమిచ్చింది. 'పాక్ గగనతలం తెరవాలని భారత ప్రభుత్వం సంప్రదించింది. మేం అందుకు సిద్ధం. అయితే ముందుగా సరిహద్దుల్లోని వైమానిక స్థావరాల నుంచి యుద్ధ విమానాలను భారత్ ఇతర ప్రాంతాలకు తరలించాలి' అని నుస్రత్ పేర్కొన్నారు. గగనతలం తెరవడంపై ఓ పాక్ సీనియర్ అధికారి స్పందించడం ఇదే మొదటిసారి. పాక్ గగనతలం మూసివేతపై ఆంక్షలు జూలై 12 వరకు పొడిగించారు. ఏదిఏమైనా పాక్ గగనతల మూసివేతతో భారత విమాన యాన పరిశ్రమకు తీవ్ర నష్టాలు ఎదురయ్యాయి. పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి మాట్లాడుతూ.. పాక్ గగనతల మూసివేత కారణంగా దూరపు మార్గాల్లో విమానాలు ప్రయాణించడం ద్వారా ఎయిరిండియా రూ.430 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందని తెలిపారు.